



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం 19-9-2025 పేజీలు : 26

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


# ఎయిరిండియాకు తప్పిన ముప్పు..!

- విశాఖ నుండి హైదరాబాద్ వెళ్లే ఎయిర్ ఇండియా విమానం..
- నింగిలో విమానం రెక్కలో ఇరుక్కున్న పక్షి

- విమానంలో 103 మంది ప్రయాణికులు.. సురక్షితం
- చాకచక్యంగా వ్యవహరించిన పైలెట్
- విమానాన్ని వెనక్కి తీసుకొచ్చి ల్యాండ్ చేసిన పైలెట్
- ఊపిరి పీల్చుకున్న అధికారులు



మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో

విశాఖ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానానికి పెను ప్రమాదం తప్పింది. విశాఖ నుంచి మధ్యాహ్నం 2.20 గంటలకు హైదరాబాద్‌కు విమానం బల్దేరింది. కొంత దూరం వెళ్లాక విమానం రెక్కలో పక్షి ఇరుక్కుంది. దీంతో ఇంజిన్ ఫ్యాన్ రెక్కలు దెబ్బతిన్నాయి. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి విమానాన్ని వెనక్కి తీసుకొచ్చి ల్యాండ్ చేశారు. ఘటన సమయంలో విమానంలో మొత్తం 103 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరి కోసం ఎయిరిండియా యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది.

తరువాయి 7వ పేజీలో

# భీమిలిలో బ్లాక్ సాండ్ మాఫియా..!

- రెచ్చిపోతున్న మైనింగ్ రాక్షసులు..
- భీమిలీ బీచ్‌లో నల్ల ఇసుక అక్రమ రవాణా
- భీమిలి సముద్ర తీరం అడ్డాగా దందా
- అక్రమ రవాణా చేస్తున్న వాహనం పట్టివేత
- మైనింగ్ డిపార్ట్మెంట్ కు అప్పగింత
- నల్ల ఇసుకతో లక్షల్లో వ్యాపారం



•నల్ల ఇసుకను కొల్లగొడుతున్న బీచ్ సాండ్ మాఫియా

2వ పేజీలో

## పారిశుధ్యంపై కమిషనర్ కొరడా




7వ పేజీలో

## విశాఖ లో రెచ్చిపోయిన చైన్ స్నాచర్లు..!



- ఒకే రోజు 7 చైన్ స్నాచింగ్ దొంగతనాలు
- మహిళల నుంచి 30 తులాలకు పైగా బంగారం గొలుసులు లూటీ
- బైక్ లపై వచ్చి దర్జాగా స్నాచింగ్లు

2వ పేజీలో

## టౌన్ ప్లానింగ్‌లో కరప్షన్ కింగ్స్..!



- టౌన్ ప్లానింగ్ వ్యవస్థలో డబ్బుకు దాసోహం
- జోన్ 1 నుండి 8 వరకు అవినీతి మరకలు
- వీరి అవినీతి పై కళ్ళుమూసుకున్న ఏసీబీ

విశాఖ సిటి, సెప్టెంబర్ 12, మేజర్ న్యూస్: గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ టౌన్ ప్లానింగ్ వ్యవస్థలో డబ్బుకు దాసోహం అనడానికి అనేక ఉదాహరణలు చూపించవచ్చు. అందుకలదు ఇందులేదని సందేహావలద... ఎందెందు వెతికినా అందందే దొరుకును లంచాల చిట్టా... జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ లో ఏ జోన్ చూసినా అవినీతి మరకలు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం మెట్రోపాలిటన్ సిటీలో సగటు మధ్యతరగతి ప్రజల బయాలను, అవసరాలను టౌన్ ప్లానింగ్ అధికారులు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రధాన రహదారుల ప్రక్కనే అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. ప్రధాన కూడలిలోనే నిర్మాణదారులు నిభందనలు ఉల్లంగిస్తుతున్నా కొరడా ఝులిపించవలసిన పట్టణ ప్లానింగ్ అధికారులు లంచమనే మత్తులో నిద్రిస్తున్నారు. సందుల్లో... గొందుల్లో అయితే పట్టించుకునే నాథుడే లేరు. మద్దిలపాలెం,ఇసుకతోట, పెదవాల్తేర్ , చిన వాల్తేర్ ప్రాంతాల్లో ఉన్న పారిశ్రామిక ఏరియాలో జి-4,జి-5 అంతస్తులు దర్శనమిస్తాయి.ద్విచక్ర వాహనం కూడా వెళ్ళలేని సందుల్లో పేకమేడల్లా కట్టడాలు ఉన్నాయి.

తరువాయి 2వ పేజీలో

# విశాఖ లో రెచ్చిపోయిన చైన్ స్నాచర్లు..!

మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో



**•గంటల వ్యవధిలో వ్యవధిలో ఏడు స్నాచింగ్లు •క్రైం పోలీసులకు సవాల్ విసిరిన అంతర్జాతీయ దొంగలు..! •కేసు నమోదు,దర్యాప్తులకే పోలీసులు పరిమితం•పోలీసులు నో అలర్ట్ •అత్యధికంగా క్రైం మొత్తం మహిళ పోలీసులతో విధులు..? •అనుభవం లేకపోవడంతో రికవరీ నిల్..!!**

నగరంలో దొంగలకు అప్పుడే దసరా పండగ వచ్చేసింది.విశాఖ నగరం లో జనమంతా దసరా పండగ హడావుడిగా ఉండగా దొంగలు మాత్రం ఇదే అదునుగా చూసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతు న్నారు. పలుచోట్ల ఇళ్ళలను లూటీ చేశారు. మరోపక్క చైన్ స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడి మహిళల నుంచి విలువైన బంగారు ఆభరణాలు దోచుకుపోయారు.ఒకపక్క ప్రజలను దొంగలు హడల్ ఎత్తిస్తూన్నారు.నగరం లోనేరాలు అదుపు చేయవలసిన పోలీసులు మాత్రం అలర్ట్ గా ఉండకుండా నిర్లక్ష్యం మత్తులో జోగుతున్నారు.గతంలో విశాఖ నగరంలో అనేక చైన్ స్నాచింగ్ గ్యాంగ్లు దొంగతనాలకు పాల్పడాయి.వాటిపై సరైన దృష్టి క్రైం పోలీసులు పెట్టకపోవడం తో ఈ గ్యాంగులు మరోసారి రెచ్చిపోయాయి.

**గురువారం ఒకే రోజు 7 చైన్ స్నాచింగ్ దోపిడీలు...**

ప్రశాంతత కు నిలయమైన విశాఖ స్మార్ట్ సిటీ ప్రస్తుతం అశాంతిగా మారింది.ఇటీవల నెల రోజుల వ్యవది లో దొంగలు వరస దొంగతనాలు చేస్తూ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు.గురువారం తాజాగా విశాఖ నగరంలో చైన్ స్నాచర్ దొంగలు రెచ్చిపోయి మొత్తం 7 దొంగతనాలకు ఒకే రోజు ఫోర్త్ టౌన్,కంచరపాలెం,గాజువాక,టూ టౌన్ పరిధిలో స్నాచింగ్ లకు పాల్పడ్డారు.రోడ్డు మీద నడుచుకొని వెళ్తున్న మహిళ మెడలో విలువైన బంగారు ఆభరణాలు బలవంతంగా లాక్కొని దొంగలు పరారయ్యారు.పోలీసుల లెక్కల ప్రకారం సుమారు 30 తులాలకు పైగా బంగారు వస్తువులను చైన్ స్నాచింగ్ దొంగలు లూటీ చేశారు.గురువారం ఉదయం ఏడు చైన్ స్నాచింగ్ దొంగతనాలు జరిగాయి.ఈ దొంగతనాలు అన్ని పట్టపగలే జరిగాయి.వంటరిగా వెళ్తున్న మహిళలే లక్ష్యంగా చైన్ స్నాచర్లు దాడులు చేసి బంగారు ఆభరణాలు అడ్డంగా దోచుకొని పరారయ్యారు.ఏకకాలంలో పలు ప్రాంతల్లో చైన్ స్నాచర్లు దొంగలు రెచ్చిపోయి మహిళల మెడలో ఉన్న బంగారు వస్తువులను బలవంతంగా లాక్కుపోయారు.చైన్ స్నాచింగ్ దొంగలు పైన విచారించిన ప్రాంతాల్లో విచ్చలవిడిగా ఎటువంటి భయం లేకుండా చైన్ స్నాచింగ్లకు పాల్పడి అక్కడ నుండి దర్జాగా పారిపోయారు.ద్విచక్ర వాహనం పై ఇద్దరు చైన్ స్నాచింగ్ దొంగలు హెల్మెట్లు వేసుకుని వెనుక నుంచి వాహనం నుడుపుకుంటు వచ్చి మెడలోని బంగారు పూస్తుల తాడును లాక్కొని పరారయ్యానట్లు తెలుస్తోంది!!. దొంగలను వెంబడించే ప్రయత్నం చేసినప్పుడు కి దొంగలు మాత్రం స్పీడ్ పెంచి ద్విచక్ర వాహనం పై దొరకుండా పరారయ్యారు. బాధితరాలు ఫిర్యాదు మేరకు పలు క్రైం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు స్వీకరించి కేసులు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు.ఈ విషయాన్ని వెంటనే నగర క్రైం డీసీపీ పరిస్థితిని సమీక్షించారు.బాధితరాలు దగ్గర వివరాలు తెలుసుకొని ఆ మార్గంలోని సిసి ఫుటేజ్ల పరిశీలించి దొంగల జాడ కనిపెట్టి పట్టుకుం టామని తెలిపారు.పలు పరిసర ప్రాంతాల్లో మొత్తం ఏడు చోట్ల చైన్ స్నాచింగ్ దొంగలు మహిళల మెడలో ఉన్న బంగారు గోలుసులను లాక్కుపోవడం తీవ్ర సంచలనం సృష్టించింది.ఒకేసారి ఏడు దొంగతనాల సంఘటనలు జరగడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు లోనయ్యారు.పోలీసులు మాత్రం తీరిగ్గా కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు.స్థానిక క్రైం పోలీసులు వెంటనే స్పందించి ఆయా మార్గల్లో వెంటనే తనిఖీలు నిర్వహించి ఉంటే దొంగలు చిక్కే అవకాశం ఉండేదని ప్రజలు అన్నారు. **ద్విచక్ర వాహనంపై వచ్చి చైన్ స్నాచింగ్ చోరీలు...**

గురువారం నగరంలో వివిధ ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్ లకు పాల్పడిన దొంగలు ముఠా ద్విచక్ర వాహనాల పై వచ్చినట్లు బాధితులు పోలీసులకు సమాచారం అందించారు.వీరి ఫోటోలు వాహనాలకు సంబంధించి సిసి ఫుటేజ్లు ల్లో ఉండే దృశ్యాల ఫోటోలను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది.

**క్రైం పోలీసు స్టేషన్ లో అత్యధికంగా మహిళ ఉద్యోగులే విధులు..!**

విశాఖ స్మార్ట్ సిటీలో రోజురోజుకూ నేర సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది..ఇప్పటికే లా అండ్ కేసుల్లో పురోగతి కనిపించడం లేదు అంటే.. వరుస దొంగతనాలు జోరు తో క్రైం పోలీసుల పురోగతి పెద్దగా లేదనే చెప్పాలి.గతం లో ఏదైనా క్రైం జరిగితే గంటల వ్యవధిలో కేసును ఛేదించి బాధితులకు న్యాయం జరిగేది. ప్రతి క్రైం స్టేషన్ లో అనుభవజ్ఞులైన సిబ్బంది ఉండేవారు.నేడు ఆ వైభవం కరువైంది.ప్రతి క్రైం స్టేషన్లో మహిళ సిబ్బంది లకు పోస్టింగ్లు ఇచ్చిన కమిషనరేట్ అధికారి మరోసారి ఫెల్యూర్ వ్యూహం గా కనిపిస్తుంది. ఇప్పటికైనా నగర దొంగతనాలపై సీపీ దృష్టి సారించాలని అనుభవజ్ఞులై అధికారుల కు పోస్టింగ్ లు ఇచ్చిన విశాఖ ప్రతిష్టను కాపాడాలని బాధితులు కోరుతున్నారు.

# టౌన్ ప్లానింగ్ లో కరప్షన్ కింగ్స్..!

**మొదటిపేజీ తరువాయి**

పట్టణంలో అడ్డా కూలీలు, షాపుల్లో తక్కువ జీతాలతో జీవించేవారు, అనార్గనైజడ్ ఉద్యోగస్తులు చాలీ చాలని జీతాలతో జీవిస్తున్నారు. వీరు సంవత్సరాల తరబడి అద్దెలు కట్టుకోలేక, తక్కువ అద్దెకు ఇళ్లలు వెతికి నిరంతరం ఇళ్ళులు మారుతూ ఉంటారు. పగలంతా కష్టపడి రాత్రి తలదాచుకోడానికి నానా యాతనలు పడుతుంటారు. పట్టణంలో చారెడు గుడుకోసం ఎదురు చూస్తున్న వారికి స్లం ల్లో అపార్ట్ మెంట్ ఫ్లాట్ పేరుతో కొంతమంది బిల్డర్స్ ఆశల వల విసిరి యెటువంటి నియమ నిబంధనలు లేని ఫ్లాట్స్ కట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ఇటువంటి నిర్మాణాల్లో అధికంగా టౌన్ ప్లానింగ్ అధికార్లు చేతివాటానికి పాల్పడుతున్నారు. ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్న కట్టాడాలపై అరికట్టే నాయకులు, అధికారులు రాక పోతారా అని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. అవకాశం అవసరం లేని చోట బహుళ అంతస్థుల భవనాలతో ప్రజలు నలిగిపోతున్నారు. నడవడానికి దారిలేని చోట బహుళ అంతస్థులకు అనుమతులకు టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు ఇచ్చేస్తున్నారు.అందిన కాడికి దండుకుని అక్రమ కట్టడాలపై చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. లంచం రాజ్యమేలుతున్న టౌన్ ప్లానింగ్ పై విజిలెన్స్,ఏసీబీ అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

**పలు అవినీతి కేసుల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు:** ప్రస్తుతం జీవీఎంసీ జోన్ 2, జోన్ 3 అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా పని చేయుచున్న సెబాస్టియన్, మధు సుధాన్ లు గతంలో అవినీతి నిరోధక శాఖకు చిక్కి మళ్లీ అదే ఉద్యోగాలు వెలగబెట్టడం విశేషం. వీరి అవినీతికి అడ్డుకట్ట వేయడం యెవరి తరం కావడం లేదు. నిండా ములిగిన వాడికి చలేంటి అన్న చందంగా బరి తెగించి అక్రమ కట్టడాలను ప్రోత్సహించి సొమ్ము చేసుకుంటున్నారు. మరో మారు ఎ సి బి అధికారులు వీరి భరతం పడితే తప్పా వీరి ఆగడాలు అపలేమని చర్చ నడుస్తోంది. జోన్ 3లో ఒక అపార్ట్ మెంట్ పై ఫ్లాట్ ఓనర్స్ తో సంబంధం లేకుండా బిల్డర్ అక్రమ పెంట్ హౌస్ నిర్మాణం చేశాడు. దీనిపై ఫ్లాట్ ఓనర్స్ ఫిర్యాదు చేసి ఎ సి పి మధు సూదన్ ను చర్యలు కోరినా బిల్డర్ కు సహరించి అక్రమ కట్టడం పూర్తి చెయ్యించాడు. ఫ్లాట్ ఓనర్స్ ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేనంత బలమైన అవినీతి పునాది పడిందని యజమానులు వాపోతున్నారు. జోన్ 2 ఎ సి పి సెబాస్టియన్ కు అవినీతి పునాదులు చాలా బలంగా ఉన్నాయని జోన్ లో ఉన్నా రాజకీయ నాయకులు విశ్వవశిస్తున్నారు. పాలకులు మారినా అవినీతి రూపం ఒక్కటే అన్నట్లు... ఏ ప్రభుత్వం మారినా సెబాస్టియన్ కోరిన చోట కోరిన సీటు ఇవ్వవలసిందే. ఏ ప్రభుత్వం వచ్చినా తన క్రింద దాసోహం అంటుంది. సెబాస్టియన్ గతంలో మధురవాడ జోన్ లో టౌన్ ప్లానింగ్ ఎసిపి గా చేసి లెక్క లేనన్ని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించి సామాన్యుడి దగ్గర నుండి బడా బిల్డర్ వరకు బయ బ్రాంతులకు గురిచేసి వెళ్ళాడు. నోరున్న లోకల్ నాయకుడు గట్టిగా అడగడానికి ప్రయత్నిస్తే అప్పటి మంత్రి అదిమూలపు సురేష్ పేరు చెప్పి పబ్బం గడుపుకున్నాడు. అటువంటి అవినీతి అధికారికి ప్రస్తుత మారిన ప్రభుత్వంలో కూడా పాత స్థానానికి రావడంతో అండదండలు ఉండటం ప్రజలను అచ్చర్యానికి గురిచేస్తుంది. అవినీతి రాజ్యమేలుతున్న ప్రధాన జోన్లలో జోన్2 , జోన్ 3, జోన్ 5లు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలు ఇక్కడే అధికంగా జరుగుతున్నాయి. అక్రమ కట్టడాలను ఆసరా చేసుకుని టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతి దందా విచ్చల విడిగా కొనసాగుతుంది. అక్రమ కట్టడాలపైన టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతి పైనా జీవియమసి కమిషనర్ దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఎసిబి అధికారులు ఎంత లోతుగా విచారిస్తే అంత అవినీతి సొమ్ము వెలికి తీయడానికి అవకాశం ఉందని లోకం కోడై కూస్తోంది.

# భీమిలీ లో బ్లాక్ సాండ్ మాఫియా..!

**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో**

విశాఖలో మాపియా రాయుళ్లు రోజు రోజుకూ రెచ్చిపోతున్నారు. కొత్త కొత్త దారులు వెతుకుతున్నారు. ఇప్పటికే అక్రమార్కులు వాగులు, కాలువలు, నదులను కొల్లగొడుతున్నారు.ఇసుక, మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికే దీనిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చివరకు సముద్రాన్ని కూడా వదలడం లేదు. సముద్రం ఒడ్డున దొరికే.. నల్ల ఇసుకను అక్రమంగా తవ్వేస్తున్నారు. అది కూడా అందరూ చూసినప్పుడైతే కుదరదని.. రాత్రిపూట గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు. సముద్రపు ఇసుకతో ఏం లాభం అనుకుంటున్నారా..? సముద్రపు నల్ల ఇసుకకు చాలా డిమాండ్ ఉంటుంది. ఈ నల్ల ఇసుక బీచ్ లో ఆరు అంగుళాల ఎత్తులో సమృద్ధిగా ఉంటుంది. దీంతో ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తుల కన్ను ఇక్కడి ఇసుకపై పడింది. కొందరు స్థానికుల సాయంతో పగలంతా సముద్ర తీరంలో తిరుగుతున్నారు. రాత్రిపూట లారీలలో ఇసుకను నింపి తొలుత జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు.అలా సరిహద్దులు దాటించిన ఇసుక రాయుళ్లు పోలీసుల కళ్లు కప్పుతూ.. వాహనాలను మార్చి పొరుగు రాష్ట్రాలకు నల్ల ఇసుకను తరలించేస్తున్నారు.అలాగే ఇటీవల భీమిలి మండలం అన్నవరం సముద్ర తీరం నుంచి భోగాపురం మండలం బసవపాలెం మీదుగా నల్ల ఇసుకతో తరలిపోతున్న లారీని పట్టుకున్నారు.

**తాజాగా మరో వాహనం పట్టివేత..**

భీమిలి సముద్ర తీరంలో ఉన్న నల్ల ఇసుకను రాత్రి సమయంలో అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని స్థానిక పోలీసులు గుర్తించారు.పోలీసుల విచారణలో నల్ల ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలుసుకున్నారు.

భీమిలి ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో చేసిన ఈ దాడులలో ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకుని మైనింగ్ డిపార్ట్మెంట్ కు అప్పగించడం జరిగింది. విశాఖలోని ఋషికొండ నుంచి అన్నవరం తీరం వరకు వెంబడి సముద్రపు నల్ల ఇసుకను శాండ్ మాఫియా కొల్లగొడుతున్నట్లు సమాచారం. అయినప్పటికీ సంబంధించి మైనింగ్ డిపార్ట్మెంటు సరైన చర్యలు చేపట్టకపోవడంతో ఈ మాఫియా మరింతగా రెచ్చిపోతూ ఇసుకను దర్జాగా కొల్లగొడుతూ సులువుగా ఇతర జిల్లాల నుంచి ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ ఉంది. ప్రభుత్వం కూడా ఈ విషయంపై పెద్దగా దృష్టి పెట్టకపోవడం వల్ల ఈ మాఫియా చేసే అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.

**రూ.లక్షల్లో వ్యాపారం..**

ఈ ఇసుకలో ఇలిమినైట్, రుటైల్, జిర్కాన్, గార్నెట్, మోనలైజ్, సిలిమినైట్ ఖనిజాలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఇందులో కొన్ని రకాల రేణువులు అణు విద్యుత్తు ఉత్పత్తి, అణుబాంబుల తయారీలోనూ వినియోగిస్తారని నిపుణులు చెబుతున్నారు. లారీ ఇసుక ధర రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఉంటుందని సమాచారం. ఈ ధర కొన్ని నెలల నుంచి రెట్టింపు అయిందని అంటున్నారు. పైగా ఈ ఇసుక అన్ని ప్రాంతాల్లో దొరకదు. ఇక్కడ లభిస్తుండడంతో డిమాండు పెరిగిందని చెబుతున్నారు.సముద్రపు ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేకపోయినా కొన్ని ప్రాంతాలలోని సముద్రం తీరంలో ఉన్న నల్ల ఇసుకను రాత్రి సమయంలో పెద్ద ఎత్తున అక్రమ రవాణా చేస్తున్నారు.ఈ ఇసుక ద్వారా భారీగా ఆర్జిస్తున్నారు.మైనింగ్ డిపార్ట్మెంట్ పూర్తిస్థాయిలో నిఘా పెట్టకపోవడం, పోలీసు, రెవెన్యూ శాఖలు సరిగా పనిచేయకపోవడం వల్ల అక్రమార్కులు రెచ్చిపోతున్నారని పలువురు అంటున్నారు.

**గుట్టు చప్పుడుగా సాగుతున్న వ్యవహారం..**

భీమిలి తీర ప్రాంతంలో నల్ల ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఇందులో రూ. లక్షలు విలువ చేసే ఖనిజాలు ఉండడంతో దీన్ని తరలించే ముఠా రాత్రివేళల్లో తవ్వి రాష్ట్రాలను దాటించేస్తోంది. నల్లటి పొర ఉండే ఇసుక అక్రమార్కులకు కాసులు కురిపిస్తోంది. గత వైకాపా పాలనలో ప్రారంభమైన ఈ తంతు నేడు కూటమి ప్రభుత్వ పాలనలో కూడా కొనసాగుతుండటం విచారకరం. ఈ అక్రమ రవాణా నాయకుల అండదండలతో గుట్టుచప్పుడు కాకుండా సాగుతోంది.కొందరు స్థానిక నాయకులే సొంత వాహనాలు పెట్టి మరీ సరిహద్దులు దాటిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.బహిరంగంగా ఇంత జరుగుతున్న జిల్లా యంత్రాంగం పట్టనట్లు ఉంటుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**ఇది సహజమైన నల్ల ఇసుక కాదు..**

బీచ్‌లో కనిపించే నల్లని ఇసుకకు కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. ఇది ,సాంప్రదాయకంగా నొప్పులను తగ్గించే అయస్కాంత లక్షణాలను కలిగి ఉంటుంది, నగల తయారీలో ఉపయోగించబడుతుంది, చర్మాన్ని పోషించే ఖనిజాలతో నిండి ఉంటుంది, రక్షణ, గ్రౌండింగ్ వంటి ఆధ్యాత్మిక ఆచారాల లో ఉపయోగించబడుతుంది. విశాఖపట్నంలో కనిపించే నల్ల ఇసుక వ్యర్థాలు లేదా కాలుష్యం కారణంగా ఏర్పడుతుంది.

**ఇది సహజమైన నల్ల ఇసుక కాదు.**

ఎప్పుడూ బంగారంలా మెరిసిపోయే విశాఖ ఆర్‌కే బీచ్‌లోని ఇసుక గురువారంనాడు నల్లగా మారిపోయింది. ఈ మార్పును చూసి సందర్శకులు ఆందోళన చెందారు. ఇసుక అలా ఎందుకు మారిందోనని భయంతో అటు వైపు ఎవరూ అడుగు కూడా పెట్టలేదు. మాకు తెలిసినంత వరకు ఇలా ఎన్నడూ జరగలేదని స్థానికులు వివరించారు. దీనిపై ఆంధ్ర విశ్వవిద్యాలయం భూవిజ్ఞానశాస్త్ర ఆచార్యులు ధనుంజయరావును సంప్రదించగా.. సముద్రంలోని మురుగు అప్పుడప్పుడు ఒడ్డుకు కొట్టుకురావడం వల్ల ఇసుక ఇలా మారిపోతుంది. లేదా.. ఇనుప రజను ఎక్కువ శాతం సముద్రంలోంచి బయటికి వచ్చినప్పుడూ ఇలానే నల్లగా మారుతుంది. ఇసుకను పరిశోధిస్తేనే విషయం ఏంటో స్పష్టమవుతుంది అని వివరించారు.

**ఈ నల్ల ఇసుక ప్రయోజనం ఏంటంటే..?**

సముద్రపు నల్ల ఇసుక అద్దాలు, స్మార్ట్‌ఫోన్ తెరలు, ఫోన్లు, కంప్యూటర్ లోని సిలికాన్ చిప్‌లు, క్వార్ట్జ్, అత్యాధునిక పరికరాల తయారీకి ఉపయోగి స్తున్నట్లు సమాచారం. దీంతో ఈ ఇసుక అధిక ధర పలుకుతుండడంతో ఇసుక దొంగలు రెచ్చిపోతున్నారు. స్థానికుల నుంచి సమాచారం వచ్చినప్పుడు వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నారు తప్ప అధికారులుపూర్తిస్థాయిలో నిఘా పెట్టడం లేదు.మైనింగ్ డిపార్ట్మెంట్ అసలు అమ్మకు సంబంధించిన వ్యవహారం కాదని ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉండటంతో ఈ మైనింగ్ మాఫియా మరింత రెచ్చిపోతూ ఉంది.




## గ్యాస్ సబ్సిడీ నగదు జామకాని వారు బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ చెయ్యాలి

: జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** గ్యాస్ సబ్సిడీ నగదు బ్యాంకు ఖాతాలో జమకాని లబ్ధిదారులు నేరుగా బ్యాంకు వద్దకు వెళ్లి బ్యాంకు ఖతాకు ఆధార్ లింక్ చేసులోవాలని జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి లబ్ధిదారులకు సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దీపం -2 పథకం లొ బాగంగా 2 వ విడత గ్యాస్ సిలిండర్ల పంపిణి మరియు బ్యాంకు ఖాతా కు సబ్సిడీ నగదు జమ పై జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులు మరియు గ్యాస్ ఏజెన్సీ డీలర్ల తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 24 ఎల్ పి జి గ్యాస్ ఏజెన్సీ డీలర్ల కు దీపం -2 పథకం లొ బాగంగా 2 వ విడత గ్యాస్ సిలిండర్ల పంపిణి లొ 805 మందికి సబ్సిడీ నగదు బ్యాంకు ఖాతాలో జమ కనందున వాటికీ గల కారణాలు లబ్ధిదారులు తెలియజేయాలన్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్ కనందున గ్యాస్ సబ్సిడీ నగదు బ్యాంకు ఖాతాలో జమకాని లబ్ధిదారులు నేరుగా బ్యాంకు వద్దకు వెళ్లి బ్యాంకు ఖతాకు ఆధార్ లింక్ చేసులోవాలని అందుకు ఎల్ పి జి గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, అధికారులు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు, అదే విదంగా లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాకు ఆధార్ ఎన్ పి సి ఐ లింక్ అయిన తర్వాత మాత్రమే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు గ్యాస్ సబ్సిడీ నగదు జమ చెయ్యడం జరుగుతుంది జాయింట్ కలెక్టర్ తెలిపారు .ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కె వి ఎల్ ఎన్ మూర్తి, పౌరసరఫరాల ఉప తహసీల్దార్లు, ఎల్ పి జి గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను డ్రగ్స్, క్రైమ్ రహితంగా తీర్చిదిద్దాలి

**- జిల్లాను ఉత్తమంగా నిలపడానికి అధికారుల సహాయ సహకారాలు అందించాలి : కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** జిల్లాను ఉత్తమముగా నిలపడానికి అధికారులు తనకు పాలనలో సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు.గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విజయవాడలో ముఖ్యమంత్రి తో జరిగిన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో జిల్లాకు సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్రైమ్ రేటు తగ్గేలా చర్యలు తీసుకోవాలని, గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని సూచించారు. పాఠశాలలు, బస్ స్టాపుల వద్ద అసభ్య ప్రవర్తన జరగకుండా హాట్ స్పాట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామంలో ఆకతాయిల బెడద లేకుండా సీసీ కెమెరాలు అమర్చాలని పేర్కొన్నారు . గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని విభాగాలు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యమంత్రి సూచనల మేరకు సూక్ష్మ సేద్యం నిధులను పూర్తిగా వినియోగించు కోవాలని, పశుసంవర్ధక శాఖ ప్రతిపాదనలను మండలవారీగా షేర్ చేయాలని, జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. గ్రామాల్లో మునగ చెట్ల పెంపకం, మునగ ఆకుల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.దోబీ ఘాట్లకు ఆధునిక వసతులు, బ్యాంక్ లింకేజి కల్పించాలని, నైపుణ్యాభివృద్ధి శాఖ ద్వారా నిరుద్యోగులు పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని, అక్టోబర్ 1న ఆటో డ్రైవర్లకు రూ.15,000 సహాయం అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.గ్రామాల్లో శ్మశానవాటికలు నిర్మించేందుకు దరఖాస్తులు స్వీకరించాలని, మేకలు-గొర్రెల పెంపకానికి పీఎంఈజీపి క్రింద దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం స్థల పరిశీలన చేయాలని తెలిపారు .చిన్న నీటి పారుదల కింద గ్రామాల ట్యాంకులు, చెక్ డ్యామ్‌లు శుభ్రపరచాలని, రోడ్ల గుంతలను గుర్తించి తక్షణ అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ, డయేరియా నివారణకు క్లోరినైజేషన్ చేయాలని, పైపులైన్ లీకేజీలను వెంటనే సరిచేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డిఆర్వో వై. సత్యనారాయణ రావు,ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహిళా హత్య కేసులో నిందితుడు అరెస్ట్



**పరవాడ, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలో ముత్యాలమ్మపాలెంలో ప్రవచనం చేస్తున్న మహిళను హత్య చేసిన ముద్దాయిని అరెస్ట్ చేసామని సిఐ మల్లికార్జునరావు గురువారం తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ముత్యాలమ్మపాలెం గ్రామ వీఆర్వో చెవ్వేటి అప్పారావు ఇచ్చిన రిపోర్ట్ తో కేసు నమోదు చేసి జాలరిపేట గ్రామానికి చెందిన వోలిశెట్టి కోదండ (40 ఏళ్లు, జాలరి కులం) తన ఇంటిలో సహజీవనం చేస్తూ ఉన్న మహిళ లక్ష్మి (వయసు సుమారు 45 ఏళ్లు, అముదాలవలస ప్రాంతం, శ్రీకాకుళం జిల్లా , ఉదయం 9 గంటలకు గొడవలో దాడి చేసి హత్య చేసినట్లు తేలిందనీ తెలిపారు.కేసు దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో గురువారం మధ్యాహ్నం 12:30 గంటలకు వెన్నెలపాలెం సినిమా హాల్ జంక్షన్ వద్ద పరవాడ మల్లికార్జున రావు ముద్దాయి వోలిశెట్టి కోదండను అరెస్టు చేశారు. నిందితుడిని న్యాయపరమైన అన్ని ప్రక్రియల అనంతరం గౌరవ 11వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, అనకాపల్లి వారి వద్ద రిమాండ్ నిమిత్తం హాజరు పరచగా, 14 రోజుల రిమాండ్ ఇవ్వగా విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించడమైంది. తదుపరి కేసు దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు.

## స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపని



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలో అవసావరం పంచాయతీలో కూటమి నాయకులు చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కోలా మహేష్, మాజీ ఎంపిటిసి సిరసపల్లి రమణ, కోలా నాగేశ్వరరావు, కొల్లి దుర్గాప్రసాద్, శివమణి వీఆర్వో శ్రీనివాస్ సెక్రెటరీ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులపాటు దస్తావేజు లేఖరుల పెన్ డౌన్



**నర్సీపట్నం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్ :** ఈనెల 19, 20 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖరులు పెన్ డౌన్ కార్యక్రమం ద్వారా నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు నర్సీపట్నం డివిజన్ దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు సున్నం చిదంబర స్వామి వెల్లడించారు. లేఖర్లు లేఖర్లు సభ రిజిస్టర్ కమలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కొన్ని విధానాల వలన ముఖ్యంగా ఆధార్ ఓటిపి, స్థానిక సంస్థల డేటాబేస్ ఆధారంగా ఇంటి ఆస్తుల రిజిస్ట్రేషన్లు, రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన ప్రైమ్ 2.0 సాఫ్ట్ వేర్ లోని సాంకేతిక లోపాల వలన దస్తావేజు తయారీ అనేది తీవ్ర జాప్యానికి గురి అవుతుండడం వల్ల అటు కక్షిదారులు, దస్తావేజు లేఖరుల విలువైన సమయం వృధా అవుతున్నదన్నారు. ఈ సమస్యను రిజిస్ట్రేషన్ల శాఖకు ఎన్నిసార్లు తెలియజేసినా పరిష్కరించలేదన్నారు. మా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ఈ నెల 15 నుండి నెల్లూరు జిల్లా దస్తావేజు లేఖరుల సంఘం పెన్ డౌన్ చేసి నిరసన కార్యక్రమం చేపట్టారని వారికి మద్దతుగా ఈనెల 19 నుండి రెండు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖరులు పెన్ డౌన్ కార్యక్రమం ద్వారా నిరసన తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. నూతనంగా ప్రవేశపెట్టిన విధానాలలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం మా సమస్యను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. మా పెన్ డౌన్ వలన ప్రజలు కొన్ని తాత్కాలిక ఇబ్బందులు ఎదుర్కొంటారని, రెండు రోజులపాటు ఎటువంటి దస్తావేజులు తయారు చేయబడవని, ఎటువంటి సేవలు అందించబడవని, ప్రజలు అర్థం చేసుకొని మాకు సహకరించాలని ఆయన కోరారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన బూడి, అనురాధ



**దేవరాపల్లి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలో మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు, వైఎస్సార్సీపీ జోన్-1 మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లె అనురాధ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. వైఎస్సార్సీపీ జోన్-1 మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ నియమించడం పట్ల ఈర్లె అనురాధ మాజీ సీఎం జగన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ సీఎం జగన్ పార్టీలో ఏ బాధ్యత అప్పగించిన శిరస్సా వహిస్తూ, వైఎస్సార్సీపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తన వంతుగా అహర్నిశలు కృషి చేస్తానని అనురాధ స్పష్టం చేశారు. జిల్లా, నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను మాజీ సిఎం జగన్ ఆరా తీసినట్లు మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు.

**CHANGE OF SURNAME**

KOTTELA RAMALAKSHMI (New name) w/o K Gangayya, previously called KOTTEDA RAMALAKSHMI (Old name)R/o 1-1, Nellipudi,VTC Nakkapalli,P.O. Nakkapalli, Visakhapatnam (Dist)531081 , Andhra Pradesh mobile number - 8367478161, now change my surname from KOTTEDA RAMALAKSHMI (Old name) KOTTELA RAMALAKSHMI (New name) Hence forth I will be called as KOTTELA RAMALAKSHMI (New Name)for all purpose.

**CHANGE OF SURNAME**

KOTTELA RAMALAKSHMI (New name) w/o K Gangayya, previously called KOTTEDA RAMALAKSHMI (Old name)R/o 1-1, Nellipudi,VTC Nakkapalli,P.O. Nakkapalli, Visakhapatnam (Dist)531081 , Andhra Pradesh mobile number - 8367478161, now change my surname from KOTTEDA RAMALAKSHMI (Old name) KOTTELA RAMALAKSHMI (New name) Hence forth I will be called as KOTTELA RAMALAKSHMI (New Name)for all purpose.




## పోషకాహారంతోనే ఆరోగ్య సమాజం



**భోగాపురం, సెప్టెంబరు 18: మేజర్ న్యూస్ :** పోషకాహార విలువలు కలిగిన పదార్థాలనే తినాలని, దానివలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ స్రవంతి అన్నారు. మండలంలోని ముంజేరులో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన గర్భిణీలు బాలింతలు, చిన్నారులు, తల్లులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ మహిళలకు అధిక రక్తపోటు, డయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధుల స్క్రీనింగ్‌తో పాటు రక్తహీనత, క్షయ, సికిల్ సెల్ వ్యాధుల పరీక్షలు, గర్భిణీలకు ప్రసవ పూర్వ తనిఖీ, పిల్లలకు రోగ నిరోధక శక్తి తెలుసుకునేందుకు  పరీక్షలు నిర్వహించనున్నామని వివరించారు.

## రహదారికి మోక్షం

### - సూర్య కథనానికి స్పందన





**పూసపాటిరేగ, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి నుంచి కొవ్వాడ మీదగా గోవిందపురం వెళ్లే ఆర్ అండ్ బి రహదారికి మోక్షం లభించింది. ఈనెల 14న 'సూర్య'లో వెలువడిన కథనం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి వెళ్లడంతో ఆమె స్పందించి ఆర్ అండ్ బి అధికారులతో చర్చించారు. దీనితో ఆర్ అండ్ బి అధికారులు స్పందించి గుంతలు ఉన్నచోట పూడ్చే విధంగా మరమ్మత్తులను గురువారం నిర్వహించారు. గతంలో ఈ రహదారి భారీ గోతులతో పాటు ఈ మార్గం గుండా వెళ్లాలంటేనే ద్విచక్ర వాహనదారులతోపాటు పలు వాహనాలు వెళ్లేందుకు నాన్న అవస్థలు పడేవారు. ఇదే మార్గం గుండా వెళ్లే పాదచారులకు కూడా వర్షాలు కురిసే సమయంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భీతిల్లి పోయేవారు. ఈ రహదారికి సంబంధిత శాఖ వారు మరమ్మతులు నిర్వహించే చర్యలు చేపట్టడంతో పలువురు వాహనదారులతో పాటు పాదచారులు రహదారి కష్టాలు తీరాయి అంటూ ఊపిరి పీల్చుకున్నారు.

## పండగ శోభ ప్రతిబింబించాలి

### - అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేద్దాం - పండగ ఏర్పాట్ల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి



**విజయనగరం, సెప్టెంబర్ 18 (సూర్యప్రతినిధి) :** శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు  ప్రతి ఒక్కరి మదిలో పవిత్రంగా నిలిచిపోయేలా నిర్వహించాలని , పండగ శోభ ప్రతిబింబించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. ప్రతి దశ లోనూ అధికారుల మధ్య సమన్వయం చేసుకుంటూ  ఉత్సవాలను విజయవంతం చేయాలనీ తెలిపారు.  పండగ ఏర్పాట్లపై కలెక్టర్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ  అన్ని శాఖలు వారికీ కేటాయించిన విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని, సిరిమాను పవిత్రతను కాపాడుతూ భక్తుల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. వి.ఐ.పి దర్శనాల వలన సాధారణ భక్తుల దర్శనాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. సిరిమాను తిరిగే ప్రదేశంలో ఎక్కడా రోడ్డుపై గుంతలు లేకుండా చూడాలని, అలాగే పారిశుధ్యం, రక్షిత తాగు నీటి సరఫరా,  బయో టాయిలెట్స్ ఏర్పాటు , నగరమంతా సుందరీకరణ , విద్యుత్ అలంకరణ తదితర పనులను మున్సిపల్ శాఖ వారు నివహించాలని సూచించారు.  పండగ లో ప్లాస్టిక్ ను వినియోగించకుండా చూడాలని, క్యూ లైన్ల వద్ద ఏర్పాటు చేసిన తాగు నీరు పేపర్ గ్లాస్ ల ద్వారా అందించాలని, వాటిని జాగ్రత్తగా వెంటనే తొలగించాలని తెలిపారు.

ప్రసాదాలను ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ చేయాలని, అలాగే అన్ని ఆర్.ఓ ప్లాంట్ల ను ఆర్.డి.ఓ ఆధ్వర్యం లో తనిఖీ చేయాలనీ సూచించారు.  వైద్య ఆరోగ్య శాఖ ద్వారా మెడికల్  క్యాంపు ను ఏర్పాటు చేసి, అత్యవసర చికిత్స కు అవసరమగు మందులను ఏర్పాటు చేయాలనీ అన్నారు. ప్రధానంగా 6,7 తారీఖులలో తోలేల్లు, సిరిమాను ఉత్సవం సందర్భంగా ఎక్కువ మంది భక్తులు వస్తారని, శాంతి భద్రతలకు లోటు లేకుండా చూడాలని పోలీస్ శాఖ వారికీ సూచించారు. వాహనాల పార్కింగ్‌కు తగు ఏర్పాట్లను చేయాలనీ, పోలీస్, ఫైర్ శాఖల అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. బారికాడింగ్ ఎత్తు పెంచాలని, లేదంటే పై నుండి దూకి వస్తున్నారని పోలీస్ వారు చేసిన విజ్ఞప్తి మేరకు కలెక్టర్  4 అడుగుల నుండి 5 అడుగులకు పెంచాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.  తెప్పోత్సవం లో గజ ఈతగాళ్ళు ఉండాలని, మత్స్య వారికీ, తెప్పలను తనిఖీ చేసి  సర్టిఫికేట్ ఇవ్వాలని ఆర్అండ్‌బి వారికీ సూచించారు. సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ అక్టోబర్ 1 నుండి 7 వరకు నగరమంతా సుందరీకరణ చేయాలనీ ఎం.ఎస్.ఎం.ఈ మంత్రి సూచించారని, వారి ఆదేశాల మేరకు  సోషల్ మీడియా, సుందరీకరణ, ఎల్.ఈ.డి స్క్రీన్ల ఏర్పాటు చేయాలనీ సమాచార శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్.పి సౌమ్య లత, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఆర్.డి.ఓ కీర్తి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శిరీష, పూజారి బంటుపల్లి వెంకట రావు,  అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుండి దస్తావేజు లేఖరుల పెన్ డౌన్

### - భోగాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఆదాయం గండి



**భోగాపురం, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రకు రాజధాని లేకపోవడంతో ఇప్పటికే భూములకు రిజిస్ట్రేషన్ లేక వెలవెలబోతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు రెండు రోజులపాటు మరో ఎదురుదెబ్బ తగలనుంది. ఈనెల 19, 20 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా పెన్ డౌన్ కార్యక్రమ పిలుపులో భాగంగా భోగాపురంలో సుమారు 15 మంది లేఖరులు వారి విధులను ఈ రెండు రోజులు పాటు పక్కన పెట్టనున్నారు. దీంతో కార్యకలాపాలు అన్నీ కూడా స్తంభించిపోయే అవకాశం కనిపిస్తుంది.

డాక్యుమెంట్లు పూర్తిస్థాయిలో తయారు చేస్తేనే తప్ప అడుగు ముందుకేయని వ్యవస్థలో తీసుకొస్తున్న సాంకేతిక మార్పులు వల్లే ఈ పరిస్థితి చోటుచేసుకుంది. ఆధార్ ఓటిపి, స్థానిక సంస్థల డేటా బేస్ ఆధారంగా ఇంటి ఆస్తుల రిజిస్ట్రేషన్లు, ఆయా శాఖకు సంబంధించిన కార్డు ప్రైమ్ సాఫ్ట్వేర్‌లో సాంకేతిక లోపాల వలన దస్తావేజు తయారీ జటిలమవుతుందన్నారు. వీటివలన తీవ్ర జాప్యాన్ని గురవుతున్నామని అటు ప్రజలతో పాటు దస్తావేజు లేఖరుల సమయం వృధా చేసుకోవలసిన దుస్థితి ఎదురవుతుందన్నారు. ప్రభుత్వ విధానంలో మార్పు వస్తుందని ఆశతో ఈ కార్యక్రమం చేస్తున్నామని సీనియర్ డాక్యుమెంట్ రైటర్లు శేషగిరిరావు, మోహన్, కే. ఎం.ఆర్, వెంకన్న తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి సబ్ రిజిస్టర్ రామకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు.

## నిమ్మలపాలెం, కంటకాపల్లిలో స్వస్త్ నారీ ససేక్త పరివార్ అభియాన్ కార్యక్రమం

### - ఆరోగ్యవంతమైన మహిళలు శక్తి వంతమైన కుటుంబం



**కొత్తవలస. సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ :** మండలంలోని వియ్యంపేట..కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పరిధిలో గల నిమ్మలపాలెం కంటకాపల్లి సచివాలయం పరిధిలో ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో వైద్యాధికారుల సింహాద్రి నాయుడు. సీతా మహాలక్ష్మి పర్యవేక్షణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించిన స్వస్త్ నారీ ససేక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలుకి, యుక్త వయసు అమ్మాయిలకి, 60 సంవత్సరాల మహిళలుకి బీపీ, షుగర్, హెచ్.బి. క్యాన్సర్ స్క్రీనింగ్, రక్త హీనత పరీక్షలు, క్షయ పరీక్షలు, ఆయుష్మాన్ వయో వందన కార్డ్స్, ABHA ID రిజిస్ట్రేషన్ ప్రసూతి మరియు శిశు సంరక్షణ కార్డ్స్‌పై మహిళలుకి అవగాహన కల్పించినట్లు తెలిపారు. మహిళలు జీవన విధానం, ఆహార అలవాట్లు, జంక్ ఫుడ్స్ వినియోగం, పిల్లలుకి వ్యాధినిరోధక టీకాలు అవశ్యకత అంగన్వాడీ పిల్లలుకి పోషణ అభియాన్, ఎత్తులు, బరువులు చూడటం, ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేసిరి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద కొట్యడ శ్రీనివాసరావు,కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ గొంప పోతినాయుడు, తూరిబిల్లి ఆనందరావు , వైద్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్ సత్య రావు. ప్రసాద్ రావు  అంగన్వాడీ వర్కర్స్, ఆశ వర్కర్స్, మహిళలు పాల్గొన్నారు.

## శివాలయంలో తిష్ట వేసిన పాము



**చీపురుపల్లి, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ :** మండలంలోని కర్లం గ్రామం రమణ మహర్షి ఆశ్రమంలో ఉన్న అరుణాచలేశ్వరుని  ఆలయంలో గురువారం ఓ పాము వచ్చి చేరింది. దాదాపు గంట సమయం వరకు గర్భాలయంలో చక్కర్లు కొట్టింది. నిత్య పూజల్లో భాగంగా ఆలయ పూజారి నేతేటి బాలసుబ్రమణ్య శర్మ గర్భాలయ తలుపులు తెరవగా అరుణాచలేశ్వరుని విగ్రహం వద్ద ఉండడాన్ని గుర్తించారు. పూజలకు వచ్చిన భక్తులు పాము బయటకు వచ్చేవరకు వేచి చూసారు.  ఆ తరువాత పాము తానంతట తనే బయటకు రావడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## గనివాడలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరం



**లక్కవరపు కోట, సెప్టెంబర్18 (మేజర్ న్యూస్) :** మండలంలోని గనివాడ గ్రామంలో గురువారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా ప్రత్యేకప్రత్యేక వైద్య శిబిరం ఎల్.కోట పిహెచ్‌సి డాక్టర్ అనిల్ కుమార్ గానివాడ గ్రామ సర్పంచ్ నాయకులు పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో మహిళలు పిల్లలు వృద్ధులు బాలింతలు మొత్తంగా 172 మంది పాల్గొన్నారు. మహిళలకు క్యాన్సర్ లక్షణాలు పై అవగాహన కల్పించి ఎటువంటి టెస్ట్‌లు చేస్తారో తెలియజేసారు అలాగే 60 ఏళ్ళు నిండిన మహిళలకు కెన్సర్ స్క్రీనింగ్ టెస్టులు టీబి రక్త హీనతకి సంబందించిన రక్త పరీక్షలు  నిర్వహించిరోగ లక్షణాలు వున్నవారికి మందులు ఇచ్చి ఇంజక్షన్‌లు వేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్య సిబ్బంది అంగన్వాడీ ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

# పద్నాలుగు నెలల్లో ప్రజారంజక పాలన

**- జల జీవన్ మిషన్, ఎంపీ లాడ్స్, నేషనల్ హైవేస్ పై సమీక్ష నిర్వహించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు - ఎంపీ లాడ్స్ నిధుల వినియోగం పై సంతృప్తి - పదేళ్లలో ఎంపీ లాడ్స్ ద్వారా మారుమూల ప్రాంతాల్లో అనేక కార్యక్రమాలు - జాతీయ రహదారుల్లో బ్లాక్ స్పాట్స్ ను తగ్గిస్తాం - జల జీవన్ మిషన్‌ను వైసీపీ సర్కారు నిర్లక్ష్యం చేసింది**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఎంపీ లాడ్స్, నేషనల్ హైవేస్, జల జీవన్ మిషన్ పథకాలపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి క్షేత స్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు.. సమీక్షలో కీలక అంశాలను మీడియాకు వివరించారు. పార్లమెంట్ సభ్యుని లోకల్ ఏరియా డెవలప్మెంట్ నిధులకు ఒక ప్రత్యేకత తీసుకొచ్చిన ఘనత స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు ది అని గుర్తు చేసిన రామ్మోహన్ నాయుడు.. జిల్లా నలుమూలలకు ఎన్నో కార్యక్రమాల ద్వారా ఆయన చేరువ అయ్యారు అని స్పష్టం చేశారు. ఈ పదేళ్లలో అదే స్ఫూర్తితో అనేక కార్యక్రమాలను నిర్వహించామని, ప్రభుత్వం నిర్వహించలేని వాటిని ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా సాధ్యం చేసుకుంటున్నామని అన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బస్ కాంప్లెక్స్, ఎలక్ట్రికల్ లైన్లు, సోలార్ లైన్లు ఇతర ప్రాజెక్టులను స్థానిక ఎమ్మెల్యేల డైరక్షన్ లో ఎంపీ లాడ్స్ ద్వారా చేసుకుంటూ వచ్చామని తెలిపారు. ఏ సంవత్సరం ప్రారంభించిన కార్యక్రమం.. అదే సంవత్సరం ముగించాలి అనే విధానంలో ఎంపీ లాడ్స్ నిధులను ఖర్చు చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. జాతీయ రహదారుల వృద్ధి కి కూడా అప్పట్లో తండ్రి దివంగత ఎర్రన్నాయుడు గోల్డెన్ ప్రాజెక్ట్ గా రెండు లైన్ల రహదారి నాలుగు లైన్ల కు మార్చారు అని.. తాను ఆరు లైన్ల రహదారి సాధన కోసం ఇప్పటికే పలు దఫాలుగా కేంద్ర మంత్రిత్వ శాఖకు పరిస్థితులు వివరించామని అన్నారు. నరసన్నపేట నుండి పాతపట్నం వరకు జాతీయ రహదారిగా వృద్ధి చెయ్యడం కొద్దిగా ట్రాఫిక్ కూడా తగ్గింది అన్న రామ్మోహన్ నాయుడు..




## సాగునీటిపై గళమెత్తిన శంకరన్న..

**- నియోజకవర్గంలో సాగునీటి సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావన - గార మండలంలో టైలెండ్ ప్రాంత రైతుల సమస్యలను సభ దృష్టికి తెచ్చిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ - స్పందించిన రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు - నియోజకవర్గంలో 22 గ్రామాలకు త్వరలో పూర్తిస్థాయిలో సాగునీరందిస్తామన్న మంత్రి**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ సాక్షిగా శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ శ్రీకాకుళం నియోజకవర్గ రైతుల సాగునీటి సమస్యలపై గళం విప్పారు. వంశధార రైట్ కెనాల్ నుంచి గార మండలంలోని 37టీ టైల్యాండ్ పరిధిలో ఉన్న గ్రామాలకు సాగునీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తెచ్చారు. 37టీని 2006లో పనులు ప్రారంభించి 2009లో నిలుపుదల చేశారని దీంతో 2600 ఎకరాలకు సాగునీరు నిలిచిపోయిందని వివరించారు. ఈ పనులకు సంబంధించి రూ.10.10 కోట్లతో పనులు ప్రతిపాదనలు చేశామని కానీ పాత కాంట్రాక్టు నిలుపుదల చేయకపోవడం వలన పనులు ప్రారంభించలేదని ఎమ్మెల్యే తెలిపారు. నీటిపారుదల విభాగం దీనిని సుమాటోగా స్వీకరించి ఆ కాంట్రాక్టును మూసివేసి పనులు మరలా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందిస్తూ గార మండలంలో ఎండిపోయిన ఆయకట్టుకు నీటి సరాఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అలాగే గార మండలంలోని అంబళ్లవలస, కొత్తవలస ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి సిద్ధంగా ఉన్నట్టు వివరించారు. అంబళ్లవలస ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసి తిరిగి రూపొందిస్తామని స్పష్టం చేశారు. వంశధార రైట్ కెనాల్ పరిధిలోని పలు గ్రామాలకు సంబంధించి 37 టైలాండ్ కు సంబంధించి 4,600 ఎకరాలకు నీరు అందించాల్సి ఉందన్నారు. ఇక్కడ ప్రస్తుతం 2,537 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతోందని, త్వరలోనే మిగిలిన ప్రాంతానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని చెప్పారు. ఈ ప్రాజెక్టు పనులకు సంబంధించి ఏప్రిల్ 22న శ్రీకాకుళం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వమించిన రివ్యూ మీటింగ్‌లో ఎమ్మెల్యే ఈ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చామని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశామన్నారు. టైల్యాండ్ ప్రాంతానికి ఎమ్మెల్యే అడిగినట్టు మూడు కిలోమీటర్ల మేర లైనింగ్ నిర్మాణానికి రూ.10 కోట్లతో ప్రతిపాదనలు చేశామన్నారు. పాత కాంట్రాక్టును నిలుపుదల చేసి త్వరలో పనులు ప్రారంభించి టైలెండ్ పరిధిలోని 11 గ్రామాలకు సాగునీరు అందిస్తామని వివరించారు. అలాగే ఉత్తరాంధ్రలో నిలిచిపోయిన సాగునీటి ప్రాజెక్టులను రెండు దశలో పూర్తి చేస్తామన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గ రైతుల సమస్యలపై ఎంతో చిత్తశుద్ధి చూపుతున్న ఎమ్మెల్యే శంకర్ కు రైతులు అభినందనలు తెలుపుతున్నారు.

## "మేదర కులస్థుల చేతి వృత్తి కనుమరుగయ్యే స్థితి"



**సారవకోట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** "వెదురు"కు ఫారెస్ట్ వారు అనుమతులు తప్పనిసరి అవ్వడంతో వెదురు తెచ్చేవారు తక్కువై, దొరకక మేదర కులస్థులకు పనుల్లేక, వెదురు సంబంధిత వస్తువులు ప్రత్యేక పరిస్థితుల్లో (పెళ్ళిళ్ళు, సంబరాలలో) తప్ప కొనేవారు కరువవడం వల్ల, ప్లాస్టిక్ వినియోగం అధికమై, వారి చేతివృత్తిని వదలి మిగతా వృత్తి పనులలోకి పెద్దలు, పిల్లలు చాలా మంది వెళ్ళిపోతున్నారు, వెళ్ళిపోయారు. మేదర చేతి వృత్తి మున్ముందు కనుమరుగయ్యే స్థితికి వచ్చేస్తుంది. తక్షణమే ప్రభుత్వాలు పరిష్కారం చూపాలి.

## బైరాగి వీధి సిసి రోడ్డు పనులు ప్రారంభం



**నరసన్నపేట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ బైరాగివీధిలో సిసి రోడ్డు పనులను మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, వార్డు సభ్యులు బంకుపల్లి లోకనాథ శర్మ, రఘు పాత్రుని శ్రీధర్ (బుజ్జి), ఎంపీటీసీ సభ్యులు రాజేశ్వరరావు గురువారం ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఒక లక్ష 50 వేల రూపాయలు ఈ రోడ్డు నిర్మాణానికి కేటాయించినట్లు వీరు తెలియజేశారు.

## శ్రీముఖలింగ గ్రామ సమస్యలపై డిఆర్‌ఓకు వినతి పత్రం..



**జలుమూరు, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ గురువారం డిఆర్ఓ వెంకటేశ్వరరావుకి నాయుడు గారి రాజశేఖర్ వినతి పత్రం అందించారు. సుమారు 25 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన శ్రీముఖలింగం రైతు భరోసా కేంద్రాన్ని మూసివేసి ప్రక్క గ్రామమైన శివన్నారాయణపురం గ్రామానికి తరలించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, కనీసం గ్రామసభ తీర్మానం లేకుండా తరలించడం పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ తక్షణమే గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని రైతులకు ఉపయోగపడేలా తిరిగి పునః ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు . శ్రీముఖలింగం దేవాదాయ శాఖ భూములు రీ సర్వేకు రెవెన్యూ అధికారులను ఆదేశించాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

## మృతుని కుటుంబానికి బామిడి రాజు ఆర్థిక సాయం



**కొత్తూరు, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్:** కొత్తూరు మండలం గులివిందల పేట గ్రామానికి చెందిన మురపాక శ్రీను కుటుంబానికి సామాజిక వేత్త ఎంపిహెచ్ డవలపర్స్ అధినేత బామిడి రాజు కొంత నగదు,రెండు పేకట్లు బియ్యం వితరణ చేశారు. మురపాక శ్రీను ఇటీవల అనారోగ్యం పాలై శ్రీకాకుళం కిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందారు. హైదరాబాద్ లో ఉన్న రాజు, సమాచారం తెలుకొని మృతుడు శ్రీను అంత్యక్రియలు కోసం నగదు, బియ్యం తన స్నేహితులు ద్వారా గులివిందల పేట పంపించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## పలాస నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

**- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కోరిన మాజీ మంత్రి గౌతు శివాజి**

**పలాస, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన రైల్వే ఫ్లై ఓవర్ వంతెన పనులు వేగంగా జరిగి సకాలంలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా నిర్మాణాలు జరిపించాలని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను పలాస నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గౌతు శివాజి కోరారు. అలాగే వజ్రపుకొత్తూరు నుండి అక్కుపల్లి మీదుగా మున్సిపాలిటీకి అనుసంధానం చేస్తూ నిర్మాణం జరిగిన రోడ్డు మధ్యలోనే ఆగిపోయి మధ్యలో ఉన్న గ్రామాల వద్ద గ్రావెల్ బయటపడి వాహన చోదకులు,ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రాధాన్యత క్రమంలో రోడ్డును పూర్తి చేయాలని రామ్మోహన్ నాయుడు ను శివాజీ కోరారు. అంతవరకు పూర్తిగా పాడైన ప్రదేశంలో రోడ్డు మరమ్మతులు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ను గౌతు శివాజీ కోరారు. కేంద్ర మంత్రి పై విషయాలపై సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత గుత్తేదారులకు ఫోన్ చేసి పనులు వేగవంతం చేసి రిపేర్ అయిన రోడ్లను మరమ్మతులు చేపట్టాలని ఆదేశించడం జరిగిందని మాజీ మంత్రి శివాజీ తెలిపారు.

# మెరైన్ పార్క్ ప్రారంభం

## 100 అడుగుల హై మాస్ట్ జాతీయ పతాకానికి శంకుస్థాపన




**మేజర్ న్యూస్, సిటీబ్యూరో :** 100 అడుగుల ఎత్తైన హై మాస్ట్ జాతీయ పతాకానికి శంకుస్థాపన చేసి, రూ. 2.7 కోట్లు వ్యయంతో నిర్మించిన మెరైన్ పార్క్‌ను పోర్ట్ చైర్ పర్సన్ డా. ఎం. అంగముత్తు గురువారం కాన్వెంట్ జంక్షన్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా, విశాఖ పోర్ట్ తో పాటు నగరం యొక్క సుందరీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చైర్ పర్సన్ వెల్లడించారు. విశాఖ పోర్ట్,జిల్లా యంత్రాంగం సమన్వయంతో రహదారులు, నడక మార్గాలు, మధ్య విభజనల అభివృద్ధి, పచ్చదనాన్ని పెంపొందించడం, రాత్రివేళలలో పోర్టు ప్రాంతం అందంగా కనిపించేలా లైటింగ్ స్ట్రిప్స్ ఏర్పాటు వంటి పలు పనులను చేపడుతోంది.నూతనంగా ప్రారంభించిన మెరైన్ పార్క్‌లో యాంకర్, స్టార్ ఫిష్, డాల్ఫిన్స్, సముద్రపు గవ్వ వంటి సముద్ర సంబంధిత ప్రకాశించే శిల్పాలను , అందమైన మొక్కల మధ్య సుందరమైన మార్గం ఇరువైపులా ఏర్పాటు చేశారు. ఈ శిల్పాలు, పాదచార మార్గాలు వెలుగుల అలంకరణతో రాత్రివేళల్లో మెరిసిపోతూ నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.



కాన్వెంట్ జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎదురుగా 30 మీటర్ల (100 అడుగుల) ఎత్తైన హై మాస్ట్ జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేయడానికి శంకుస్థాపన చేశారు. మూడు నెలలలో ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించారు. విశాఖపట్నం దేశంలో అత్యంత అందమైన నగర మని ఈ సందర్భంగా చైర్ పర్సన్ ప్రశంసించారు. నగర పరిపాలన యంత్రాంగం అందిస్తున్న నిరంతర సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, నగర అభివృద్ధి లో భాగంగా పచ్చదనం పెంపు, పోర్ట్‌కు అనుసంధానమైన జంక్షన్ల సుందరీకరణ అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గేష్ కుమార్ దుబే డిప్యూటీ చైర్మన్, విభాగాధిపతులు, అధికారులు ,పోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు.



## అంగీకార్ - 2025 బ్రోచర్ ను ఆవిష్కరించిన

# జీవీఎంసీ కమిషనర్

**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 ప్రయోజనాలు పై లబ్ధిదారులు అవగాహన కలిగి ఉండాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం హాలు లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2. 0 ప్రచార అవగాహన బ్రోచర్లను జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, యు. సి. డి ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యవేణితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 పథకం ప్రారంభమై ఏడాది పూర్తి కావడంతో పీఎం ఈవై ఆవాస్ దివాస్ ను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ నెల నుండి అక్టోబర్31 వరకు అంగీకార్ 2025 కార్యక్రమం జరుగుతుం దని. పీఎంఏవై 2.0 పథకం వివరాలను లబ్ధి దారులకు తెలియజేయడం, పీఎంఏవై. 2.0 పథకంలో స్వంత స్థలం కలిగి ఉండి ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు కేంద్రం 1.50 లక్షలు, రూ. రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష కలిపి రూ.2.50 లక్షలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు పీఎం సూర్య ఘర్ ముస్తి మలియోగ ఉచిత విద్యుత్ పథకం, కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ఇతర పథకాలు లబ్ధిదారు లకు అందుతాయన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్ట డం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ కె. సూరిబాబు, టిడ్కో పర్యవేక్షక ఇంజనీరు డి. నరసింహమూర్తి, టిడ్కో కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్, హౌసింగ్ కార్పొరేషన్ కార్యనిర్వాహక ఇంజనీరు సుబ్రమణ్యం, జీవీఎంసీ యు సి డి సిబ్బంది, ఏ .హెచ్ .పి అండ్ బి .ఎల్ .సి , సి .ఎల్ .టి .సి లు తదితరులు పాల్గొన్నారు.

# చలో పాడేరు మెడికల్ కాలేజ్ కార్యక్రమంను విజయవంతం చేయండి



**అక్కయ్యపాలెం సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ :** వై.యస్.ఆర్.సి.పి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె రాజు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి వై.యస్.ఆర్.సి.పి ప్రభుత్వం హయాంలో నిర్మించిన " ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటికరణను నిరసిస్తూ". సెప్టెంబర్-19వ తేదీన పాడేరు మెడికల్ కాలేజీ దగ్గర విద్యార్థి,యువజన విభాగాల ఆధ్వర్యంలో జరిగే "చలో మెడికల్ కాలేజ్" కార్యక్రమం యొక్క పోస్టర్ ను వైసీపీ విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె రాజు విద్యార్థి, యువజన విభాగం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ పీపీపీ పద్ధతి ద్వారా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఒక పెద్ద స్కాం అని ఈ పద్ధతి ద్వారా బడా సంస్థలుకు మెడికల్ కాలేజీలు భూములను దోచిపెట్టడమేనని మండిపడ్డారు. చంద్రబాబు

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఒక పెద్ద స్కాం..

నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయంలో ఒక్క మెడికల్ కాలేజ్ కూడా తీసుకురాలేదని కానీ నేడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన మెడికల్ కాలేజిలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం అనేది ఒక దుర్మార్గమైన చర్యని అన్నారు. మారు మూల గిరిజన ప్రాంతాల్లో మెడికల్ కాలేజ్ తీసుకురావడం అనేది వై.యస్ జగన్మోహన్ రెడ్డి సంస్కరణకు ఒక గొప్ప నిదర్శనం అని అన్నారు. మెడికల్ కాలేజీలు అంటే ఒక మెడికల్ విద్య మాత్రమే కాదని అక్కడ వైద్యం కూడా అందుబాటులోకి వస్తుందని అన్నారు 2019 నుండి 2024 వరకుశ్రీ వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండు సంవత్సరాలు కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఈ రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజ్ తో పాటు జనరల్ హాస్పటల్ వైద్యం, విద్య అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన మంచిని ప్రజలకు వివరించాలనే సంకల్పంతో రేపు చలో పాడేరు మెడికల్ కాలేజ్ కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్ప రావు గారు,మాజీ చైర్మన్ అల్లం పల్లి రాజబాబు,అనుబంధ విభాగాల అధ్యక్షులు అంబటి శైలేష్,పెడాడ రమణి కుమారి,తదితరలు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా వ్యక్తి మృతి



**అనందపురం సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ :** ఆనందపురం మండలం లో ఆటో బోల్తా పడి మృతి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. చందక పంచాయతీ నిమ్మల వారి కల్లాలు కి చెందిన ఎర్ర గౌరీ నాయుడు 39 సంవత్సరాలు, కుసులవాడ నుండి వస్తున్న క్రమంలో తీగల వాని చెరువు వద్ద ఎదురుగా వస్తున్న కుక్కను తప్పించే క్రమంలో ఆటో బోల్తా పడి గౌరీ నాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు భార్య జయ, ఇద్దరు పిల్లలు ఉన్నారు అందిన సమాచారం మేరకు ఆనందపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాతుకు పోయిన దొర అవినీతి దొర

## దారపాలెం అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ సర్వే




విశాఖ సిటీ, సెప్టెంబరు 18, మేజర్ న్యూస్: సూర్య న్యూస్ లో మంగళ వారం వెలువడిన పాతుకు పోయిన దొర అవినీతి దొర కథనం కు గురువారం రూరల్ మండలం రెవెన్యూ అధికారులు స్పందించారు. తహసీల్దార్ పాల్ కిరణ్ అదేశాలతో మండల సర్వేయర్ ప్రసాద్, చైన్ మేన్ రమణ సర్వే నిర్వహించారు. దారపాలేం సర్వే నెంబర్ 18,19లో ఉన్న గెడ్డ ప్రాంతాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించి అక్రమంగా బహుళ అంతస్తు నిర్మాణం జరుగుతుంది. ఈ ఆక్రమణ పై సూర్య దినపత్రికలో వచ్చిన కథనంపై సర్వే జరిపారు. సర్వే నివేదికను తహశీల్దార్ కు అందించనున్నట్లు ప్రసాద్ తెలిపారు.

# కాస్మోటాలజీలో కొత్త ఒరవడి

విశాఖ సిటీ సెప్టెంబరు 18, మేజర్ న్యూస్: అత్యాధునిక హంగులతో విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రిలో డెర్మటాలజీ విభాగానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన యంత్రం సమకూర్చినట్లు ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.యస్.యమ్.సంధ్యాదేవి ప్రకటనలో తెలిపారు. విశాఖ కె జి.హెచ్ లో డెర్మాటాలజీ విభాగములో 45 లక్షల రూపాయల విలువ గల క్యూ స్విచెడ్ ఎన్ డి: వై జి లెజర్ యంత్రాన్ని కొనుగోలు చేయడానికి అవసరమైన నిధులను పోస్ట్ గ్రాడ్యూట్ సీట్ల ఎన్హాన్స్ మెంట్ ఇన్ డివిఎల్ డిపార్ట్ మెంట్ నిధులు ద్వారా ప్రభుత్వం సమకూర్చినదని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.సంధ్యాదేవి మరియు కింగ్ జార్జిఆసుపత్రి,సూపరింటెండెంట్ డా.ఐ. వాణి సంయుక్త ప్రకటనలో తెలిపారు. కె.జి.హెచ్, డెర్మటాలజి విభాగానికి ఈ యంత్రం మంజూరు చేసినందుకు డెర్మటాలజీ విభాగాధిపతి డా.టి.శాంతికి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ ఆధునిక లేజర్ ద్వారా అత్యంత సురక్షితంగా, సమర్థవంతంగా మంగు మచ్చలు, లిచెన్ ప్లానస్ వల్ల ఏర్పడు మచ్చలు, వివిధ కారణాల వల్ల చర్మం పై ఏర్పడే మచ్చలు శస్త్ర చికిత్స అవసరం లేకుండా తొలగించబడతాయన్నారు. వీటితో పాటు ఇంకా చాలా ఆధునిక యంత్రాలు డెర్మటాలజి విభాగానికి సి.యస్.ఆర్. ద్వారా వచ్చినవి. అందులో ఫ్రికాసన్ కార్బడైక్సైడ్ లేజర్ ద్వారా మొటిమల వల్ల వచ్చు మచ్చలను తగ్గించవచ్చును. స్ట్రెచ్ మార్కులను, కెలోయిడ్స్, ఇంటర్న్ పల్స్ లైట్ లేజర్ తగ్గించడానికి మొటిమలు, రొజేసియా, స్టిరాయిడ్స్ వాడకంతో



హెయిర్ రిమూవల్ 8, నారో బాండ్, ఫోటో తెరఫీ తో బొల్లి మచ్చలకు, సొరియాసిస్కు, కాంతి చికిత్స కూడా డిపార్టుమెంట్ లో అందుబాటులోకివచ్చిందన్నారు. ప్లేట్లెట్ రిచ్ ప్లాసమ (పిఆర్పి) తెరపీ అండ్‌లో లెవెల్. లైట్ తెరపి ఉచితముగా కింగ్ జార్జి ఆసుపత్రి నందు అందించబడుతున్నాయని కింగ్ జార్జి ఆసుపత్రి డెర్మటాలజి విభాగాధిపతి డా.టి.శాంతి తెలిపారు. ప్రజలందరూ అత్యాధునిక కాస్మటిక్ సేవలను ఉచితంగా అందించగలమని కింగ్ జార్జి ఆసుపత్రి, సూపరింటెండెంట్ తెలియజేసినారు.

# బాల్యం విద్యా పథకాన్ని మరింత ప్రతిష్ట పరచండి



**మేజర్ న్యూస్ సిటీ బ్యూరో:** బాల్యం కేంద్రాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపా టలతో కూడిన విద్యాబోధన అందించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ బాల్యం ప్రాజెక్ట్ ఆఫీసర్ ను ఆదేశించారు. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో సెప్టెంబర్ 7, 2025 తేదీన జాతీయ స్థాయిలో లైవ్ కాంపిటేషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జీవీఎంసీ బాల్యం విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బాల్యం విద్యార్థుల కు మంచి వాతావరణంలో ఆటపాటలతో కూడిన విద్యను అందించాలన్నారు. దేశంలో 20 రాష్ట్రాల కు సంబంధించి 150 జిల్లాల నుండి 250 మంది 3 నుండి 5 సంవత్సరాలలోపు విద్యార్థిని విద్యార్థులు ఈ జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్నారని కమిషనర్ తెలిపారు. సెప్టెంబర్ 7, 2025న జాతీయస్థాయిలో లైవ్ కాంపిటీషన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మల్కాపురం , చెంగాల రావు పేట బాల్యం కేంద్రాలలోని 4 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు కారే హరి లిశిక, దోమానా గ్రీష్మ లు ఆంగ్ల పద్యాల కేటగిరిలో విజేతలుగా నిలిచారని, ఆర్. పి. పేట, ప్రగతి నగర్ బాల్యం కేంద్రాలలోని 4 సంవత్సరాల వయసు గల చిటికెల హాన్విక, పిల్లి ప్రణతి లు ఫాన్సీ డ్రెస్ కేటగిరీలో విజేతలుగా నిలిచారని, వీరిని ఢిల్లీలోని "చైల్డ్ డ్రీమ్ బూస్టర్ హబ్"నిర్వాహకులు మెడల్స్, షీల్డ్, ప్రతిభ ధ్రువీకరణ పత్రాలు అందించారని కమిషనర్ విద్యార్థులకు ఆశీస్సులు అందిస్తూ ఆయా బాల్యం కేంద్రాల అధ్యాపకులను కమిషనర్ అభినందించారు. ఇదే స్పూర్తితో బాల్యం కేంద్రాల లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి ప్రతిభావంతులుగాను, భావి పౌరులుగా తీర్చిదిద్దాలని కమిషనర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, బాల్యం ప్రాజెక్టు ఆఫీసర్ హెచ్. శంకర్రావు, బాల్యం ప్రాజెక్ట్ కో- ఆర్డినేటర్ తోపాటు బాల్యం కేంద్రాల అధ్యాపకులు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై కమిషనర్ కొరడా



**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో:** వార్డులలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ సరిగా నిర్వహించడం లేదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శానిటేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్ 47వ వార్డులోని కప్పరాడ, తాటి చెట్ల పాలెం లో ఉన్న అన్న క్యాంటీన్ తదితర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ వార్డులలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ సరిగా జరగడం లేదని, వ్యర్థాలు రోడ్డు, కాలువలపై అస్తవ్యస్తంగా కనబడుతున్నాయని శానిటరీ ఇన్స్పెక్టర్ సత్యం ,ఆ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. 260, 270 వార్డు సచివాలయం శానిటరీ కార్యదర్శులు నందకిషోర్, ఝాన్సీల మొబైల్ ఫోన్ ద్వారా ముఖ గుర్తింపు హాజరును పరిశీలించి, పిన్ పాయింట్ వారీగా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేసి వ్యర్థాలు లేకుండా చూడాలని ఆదేశించారు. రోడ్డుపై ఉన్న వ్యర్థాలను క్లాప్ వాహనం ద్వారా తరలిస్తుండడం గమనించి వ్యర్థాలు రోడ్డుపై ఎందుకు పడుతున్నాయని ఆరా తీయగా కొండవాలు ప్రాంతం అయినందున పైన ఉన్న వ్యర్థాలను పుష్ కార్ట్ ద్వారా సేకరించి ఇక్కడ డంపింగ్ చేసి క్లాప్ వాహనం ద్వారా తరలిస్తున్నామని శానిటరీ ఇన్స్పెక్టర్ కమిషనర్ కు తెలిపారు. కాలువలు దాటి రోడ్డుపై దుకాణాలు ఉండడం గమనించి లోపల ఖాళీ స్థలం ఉన్నప్పటికీ కాలువలు దాటి రోడ్డుపై వ్యాపారాలు నిర్వహించడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే ఆ యా దుకాణాలను వెనక్కి తరలించాలని ఆదేశించారు. రోడ్లపై నిరుపయోగంగా ఉన్న వాహనాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించి వాహనాల కింద ఉన్న వ్యర్థాలను శుభ్రపరచాలని ఆదేశించారు. అనంతరం తాటిచెట్లపాలెంలో అన్నా క్యాంటీన్ ను సందర్శించి పేద మధ్యతరగతి ప్రజల కోసం ఐదు రూపాయలకే కడుపునిండా మంచి ఆహారాన్ని అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లు నెలకొల్పారని ,అన్న క్యాంటీన్లో ఆహార నాణ్యత ను , పరిసరాల పరిశుభ్రత పాటించాలని నిర్వాహకులకు ఆదేశించారు. అల్పాహారం తింటున్న వారిని నాణ్యత ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. రోజు ఎంతమంది ప్రజలు ఆహారాన్ని తీసుకుంటున్నారని నిర్వాహకులను ఆరా తీసి నిత్యం ఆహారం తినే ప్రదేశం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులను కమిషనర్ ఆదేశించారు. నిత్యం అన్న క్యాంటీన్ ను సందర్శించి ఆహార నాణ్యతలను పరిశుభ్రతలను పరిశీలించాలని జోనల్ కమిషనర్ రామును ఆదేశించారు.

# ఎయిరిండియాకు తప్పిన ముప్పు

### మొదటిపేజీ తరువాయి

**హడలిపోయిన ప్రయాణికులు..!**

ఇండియాలో ఒరిస్సా విమాన ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో విశాఖలో జరిగిన సంఘటన దరిమిల ఆ విమానంలో ఉన్న ప్రయాణికులు అందరూ ఒక్కసారిగా హడలెత్తిపోయారు. విశాఖ ఎయిర్ పోర్ట్ నుంచి విమానం గాల్లోకి ఎగిరిన కొన్ని నిమిషాలకే అనుకోని సమస్య ఎదురయింది.విమానం టేకాఫ్ అయి కొంచెం దూరం వెళ్ళిన తర్వాత విమానం ఇంజిన్ లో పక్షి ఇరుక్కుంది.దీంతో ఫ్యాన్ రెక్కలు తిరగడం మానేశాయి. దీంతో సమస్య మరింత జటిలమైంది.పక్షి ఇరుక్కోవడంతో విమానంలో సాంకేతికలువపాన్ని గుర్తించిన పైలట్ చాకచక్యంగా వ్యవహరించారు. తిరిగి విశాఖ విమానాశ్రయంలో ఆ విమానాన్ని ల్యాండ్ చేశారు. ఆ విమానంలో ఉన్న 103 మంది ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదకరణలో మృతి చెందడం జరిగింది. ప్రస్తుతం ఈ విమానంలో సాంకేతిక లోపం తెలెత్తడంతో విమానంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అందరూ ఆందోళనకు గురయ్యారు.విమానం సేఫ్గా పైలట్ కిందికి దించడంతో ప్రయాణికులందరూ ఊపిరి పీల్చుకున్నారు.




**ప్రయాణికులకు తప్పిన పెద్ద ముప్పు...!!**

నింగిలో ప్రమాదం జరగడంతో చాకచక్యంగా తప్పించినపైలెట్ వరుస విమాన ఘటన లతో హడల్ పోతున్న ప్రయాణికులు విశాఖపట్నం నుంచి హైదరాబాద్ కు వెళుతున్న ఎయిర్ ఇండియా విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ ఫ్లైట్ ప్రమాదం నుంచి బయటపడింది. మధ్యాహ్నం 2.20 గంటలకు విమానం విశాఖపట్నం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు బయలుదేరింది. అయితే టేకాఫ్ అయి కొంత దూరం వెళ్లిన తర్వాత విమానం ఇంజిన్ లో పక్షి ఇరుక్కుంది. దీంతో ఫ్యాన్ రెక్కలు తిరగడం మానేశాయి.

**పక్షి ఇరుక్కోవడంతో...**

దీంతో విమానంలో సాంకేతిక లోపం తలెత్తడాన్ని గుర్తించిన పైలట్ చాకచక్యంగా వ్యవహరించారు. తిరిగి విశాఖ విమానాశ్రయంలో సేఫ్ గా విమానాన్ని ల్యాండ్ చేశారు. దీంతో విమానంలో ఉన్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. విమానంలో 103 మంది ప్రయాణికులున్నారు. ప్రయాణికులు గమ్యస్థానానికి చేరుకునేందుకు ఎయిర్ ఇండియా ఎయిర్ లైన్స్ ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసింది.

## అనంత పద్మనాభస్వామి హుండీ లెక్కింపు



**పద్మనాభం,సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్:** పద్మనాభంలో కొలువై ఉన్న అనంతపద్మనాభ స్వామి ఆలయం హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం ఆలయ ఈవో నానాజీ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈవో మాట్లాడుతూ 2024 డిసెంబర్ 02వ నుండి, 2025 సెప్టెంబర్ 18వ తేదీ వరకు ఆలయం హుండీ ఆదాయం 2 లక్షల43 వేల998 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, కంటుబోతు ఎర్రినాయుడు,పైల శ్రీను, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి పలు ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం

**భీమిలి సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ :** విశాఖపట్నం జిల్లా సూపరింటెం డెంట్ ఇంజినీరు, ఆపరేషన్ సర్కిల్, విశాఖపట్నం , వారి సూచనల మేరకు శుక్రవారం నాడు ప్రతిపాదించబడిన లైన్ మైంటెనెన్స్ కార్యక్రమంను శని వారం నాడుకు మార్చడమైనది. శనివారం నాడు ఉదయం 09.00 నుండి మధ్యాహ్నం 14:00 గంటల వరకు 33/11 కేవీ భీమిలి సబ్ స్టేషన్ మైంట నెన్స్ పనులు, ట్రీ కటింగ్ నిమిత్తం కరెంట్ సప్లయ్ నిలుపుదల భీమిలి, నేరెళ్లవలస, జె.వి. అగ్రహారం, కొత్తవలస, నిదిగట్టు, కుమ్మరిపాలెం, స్మిత్ స్ట్రీట్, అప్పికొండ వీధి, బ్యాంక్ కాలనీ, ములకుదు, మామిడిపాలెం, రేఖవనిపాలెం, రాయపాలెం, మహాలక్ష్మీపురం, పాలిటెక్నిక్ కాలేజీ, జగనన్న కాలనీ, తదితర ప్రాంతాలకు విద్యుత్ నిలుపుదల చేయబడును.

## 11 బార్లకు డ్రా

విశాఖ సిటీ, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్: జీవీఎంసీ పరిధిలో రెండవ దశ బార్ నోటిఫికేషన్ కు జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్వర్యంలో గురువారం నగరంలో డ్రా ద్వారా కేటాయింపులు జరిగాయి. 2025 - 2028 సంవత్సరంనికి విశాఖపట్నం జిల్లాలో ప్రభుత్వం 121 బార్లకు ఓపెన్ క్యాటగిరిలో గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. వీటిలో గత నెల 30 న జరిగిన డ్రాలో 58 బార్లకు లైసెన్స్ జారీ చేయగా. మిగిలిన 63 బార్లకు రెండవ దశలో నోటిఫికేషన్ జారీ అయ్యింది. గురువారం జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ సమక్షంలో 11 బార్లకు డ్రా తీసి అర్హులను నిర్ణయించారు. డ్రా తీసిన 11 బార్లకు 44 అప్లికేషన్ వచ్చినట్లు తెలిపారు.. అభ్యర్థుల సమక్షంలో జెసి లాటరీ నిర్వహించి సెలెక్ట్ అయిన అభ్యర్థులను ప్రకటించారు. ప్రభుత్వ నిర్ణయించిన రిటైల్ ఎక్సైజ్ టాక్స్ కట్టిన తర్వాత బార్లు ప్రారంభించుకోవచ్చని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీ రామచంద్ర మూర్తి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్. ప్రసాద్ తెలిపారు

## దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్

**ఆనందపురం సెప్టెంబర్ 18మేజర్ న్యూస్ :** రాష్ట్ర దస్తావేజులేఖర్లు సంఘం పిలుపుమేరకు ఈనెల 19,20 తేదీలలో ఆనందపురం మండలం లో గల దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్ చేసి నిరసన తెలియజేయనున్నట్లు మండల దస్తావేజులేఖర్ల సంఘం గురువారం తెలియజేశారు. రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కొన్ని విధానాల వలన అనగా ఆధార్ ఓటిపి,స్థానిక సంస్థల డేటా బేస్ ఆధారంగా ఇంటి ఆస్తుల రిజిస్ట్రేషన్లు మరియు రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన కార్డు ప్రైమ్ సాఫ్ట్వేర్ లోని సాంకేతిక లోపాల వలన దస్తావేజు తయారీ అనేది జటిలమవుతూ తీవ్ర జాప్యానికి గురవుతున్నందున అటు ప్రజలు, ఇటు దస్తావేజు లేఖరులు చాలా విలువైన సమయాన్ని వృధా చేసుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతు న్నాయి అని వారి పేర్కొన్నారు. ఈ విధానాలలో మార్పు అవసరమని ప్రభుత్వానికి నివేదిస్తూ ఈనెల 19 20 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్ చేసి నిరసన తెలియజేయదలచినారని ఇందులో భాగంగానే ఆనందపురం మండలంలో కూడా రెండు రోజులు దస్తావేజులు మరియు రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఏలాంటి సేవలు అందించబడవని దీనికి ప్రజల సహకరించాలని మండల దస్తావేజు లేఖరుల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.




## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** చదువులో వెనకబడిన విద్యార్థులపై ఇప్పటినుంచే దృష్టి సారించాలని ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. గురువారం ఆయన పాలకొండ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అన్ని తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ఇటీవల జరిగిన పరీక్షల్లో 60 శాతానికి కన్నా తక్కువ మార్కులు వచ్చిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి అదనపు తరగతులను నిర్వహించాలని సూచించారు. అదే విధంగా పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి

### – ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్



**సీతంపేట సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ :** ఐటిడిఎ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన కొనసాగించాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు గురువారం ఆయన సీతంపేట బాలికల ఆశ్రమ పాఠశాల మరియు శంభాం బాలుర ఆశ్రమ పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని అన్ని తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ వారి అభ్యసనా సామర్థ్యాన్ని పరీక్షించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం పర్యాటక ప్రాంతమైన ఆదలి వ్యూ పాయింట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యూ పాయింట్ చాలా బాగుందని, వ్యూ పాయింట్ నుంచి ప్రకృతి అందాలు చాలా సుందరంగా కనిపిస్తున్నాయని అన్నారు. వ్యూ పాయింట్ ను మరింత అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు. వ్యూ పాయింట్ రోడ్డు మలుపుల వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ నాగభూషణ్, డిపివో సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## లారీ ఢీకొని రెండు ఎద్దులు మృతి.. ఒకరికి గాయాలు..



**సీతానగరం సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ :** మండలంలో కాసాపేట సమీపంలో లారీ ఢీకొని రెండు ఎద్దులు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై రాజ్యసమితి అందించిన వివరాలు ప్రకారం గురువారం కాశయ్యపేట పెట్రోల్ బంకు వద్ద తెల్లవారుజామున సుమారు 5 గంటల 30 నిమిషాల సమయంలో జగ్గు నాయుడు పేట గ్రామం నుంచి ఇసుక తీసుకొని వెళ్లడానికి సీతానగరం రెండు నాటు బండ్లు వస్తుండగా పార్వతీపురం వైపు నుంచి బొబ్బిలి వైపు వెళ్తున్న లారీ నీ డ్రైవరు నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా డ్రైవ్ చేసి సదురు రెండు నాటుబళ్లను గుద్దడం జరిగింది.దీనిలో తిరుపతిరావు నాటు బండి ఎద్దు . రెండవ నాటు బండి అయినా పెంట పోలీనాయుడు యొక్క మరో ఎద్దు కలిసి రెండు ఎద్దులు కూడా సంఘటనా స్థలంలోనే దెబ్బలతో చనిపోవడం జరిగిందండి.ఇదే ప్రమాదం లో రెడ్డి తిరుపతిరావుకి చిన్న చిన్న దెబ్బలు తగలడం తో అతని పార్వతీపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించడం జరిగింది. రెడ్డి తిరుపతిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## బీసీల అభ్యున్నతే లక్ష్యంగా ముందడుగు వేస్తాం

### జనాభా దామాషాన రిజర్వేషన్ల కోసం పోరాటం

### బీసీ వెల్ఫేర్ మన్యం జిల్లా అధ్యక్షులు ఆవాల రామకృష్ణ



**పార్వతీపురం సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** రాష్ట్ర జనాభాలో బీసీల సంఖ్య పరంగా అధికంగా ఉన్నప్పటికీ రిజర్వేషన్ల అమల్లో ఎప్పటికీ ప్రభుత్వాలు వెనక్కి నెట్టి ప్రయత్నం చేస్తున్నాయని వాటి పరిరక్షణ కోసం బీసీ సంఘం తరపున నిరంతర పోరాటం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం మన్యం జిల్లా నూతన అధ్యక్షులు ఆవాల రామకృష్ణ స్పష్టం చేశారు గురువారం సాయంత్రం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో సహ సంఘ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 60 శాతం జనాభా ఉన్న బీసీలకు ఇటు చట్టసభల్లో అటు ప్రభుత్వ పరంగా కేవలం 40 శాతం రిజర్వేషన్లు వర్తింపచేయడం అన్యాయమని పూర్తి సాధన కోసం పోరాటం చేస్తామని అన్నారు ఎంతో నమ్మకంతో గురుతర బాధ్యత అప్పగించిన రాష్ట్ర శాఖ అధ్యక్షులు కేసిన శంకర్రావు యువజన విభాగం అధ్యక్షులు క్రాంతి కుమార్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం పార్టీలు అతీతంగా చిత్తశుద్ధితో కృషి చేస్తూ ఆ క్రమంలో పెద్దల సహకారం తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు జగన్మోహన్రావు ప్రధాన కార్యదర్శి సిరాపు వెంకట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

### – భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం – పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు





**గరుగుబిల్లి, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం శ్రీఅనగాదేవి సహిత జై గురుదత్త హెూమములు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాత సేవ, కాకడహారతి, తది తర పూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాల యాల ప్రతిష్టాపకులు ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమములను నిర్వహించారు. అదేవిధంగా ఈహెూమములు చేయించుకోవడం వల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు. ఆలయ అర్చకులుచే శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమములను నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈహెూమంలో కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్ష వస్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు.అలాగే దాతలచే అన్నదానం కార్యక్రమంను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.పూజా కార్యక్రమాల్లో పాల కొండ, వీరఘట్టం, పార్వతీపురం, హిరమండలం తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

ఈ మేరకు పూజా కార్య క్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదములను అందజేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించారు.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా సర్టిఫికెట్లు జారీ చేయలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ప్రజలకు ఇబ్బందులు లేకుండా సర్టిఫికెట్లు జారీ చేయలని తహసీల్దార్ రాధాకృష్ణమూర్తి అన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా కుల ధ్రువపత్రాలు జారీ చేయాలని రాధాకృష్ణమూర్తి అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సుమోటా కుల ధ్రువ పత్రాలు మంజూరులో భాగంగా గురువారం నగర పంచాయతీ పరిధిలో సెగడివీధి గారమ్మ కాలనీ రామ కళామందిర్ సచివాలయం కోట దుర్గ సచివాలయాన్ని సందర్శించారు అక్కడ గ్రామ సభలు నిర్వహించి ప్రజలతో మాట్లాడారు దీనిపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ప్రజల నుంచి ఎటువంటి జిరాక్స్ కాపీలు తీసుకోకుండా రెవెన్యూ సిబ్బంది దగ్గరుండి మంజూరు చేశారు చర్యలు తీసుకోవాలన్నారు అప్పుడున్న గ్రామ పెద్దలకు ప్రజా ప్రతినిధులకు తో మాట్లాడి కుల ద్రవపత్రాలు మంజూరులో తీర్మానం తీసుకొని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని సిబ్బందికి ఆదేశించారు ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని దీనిలో జాప్యం చేయొద్దని అన్నారు.

# రికార్డు స్థాయిలో మెగా డీఎస్సీ పూర్తి

– విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషికి ప్రతిఫలం – విద్యా వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వ కట్టుబాటు

– కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు



**బాడంగి, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ :** కేవలం 150 రోజుల్లోనే మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేయడం కూటమి ప్రభుత్వ సంకల్పబలం, పారదర్శకతకు నిదర్శనమని మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు అన్నారు. గురువారం ఓ సందర్భంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన, "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. కేవలం 150 రోజుల్లోనే నియామక ప్రక్రియ పూర్తి చేసి ఉపాధ్యాయ అభ్యర్థుల కలలను నెరవేర్చారు" అని పేర్కొన్నారు.

టీడీపీ అంటేనే డీఎస్సీ అని మరోసారి నిరూపితమైందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ నియామకంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహ వాతావరణం నెలకొన్నదన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చిత్తశుద్ధితో, పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయడం ప్రశంసనీయం అని ఆయన అన్నారు. రాష్ట్ర విద్యా వ్యవస్థ బలోపేతం కోసం లోకేశ్ వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారని, విద్యార్థుల భవిష్యత్తు కోసం నూతన ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఈనెల 19న అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారని, ఇది ఉపాధ్యాయ నియామకాల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన అన్నారు. "ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయ ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న వేలాది కుటుంబాల్లో సంతోష వాతావరణం నెలకొంది. నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులు 'థాంక్యూ సీఎం సార్' అంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు" అని కొల్లి అప్పలనాయుడు పేర్కొన్నారు.

# కొత్త కలెక్టర్‌ను కలిసిన భోగాపురం తెదేపా నాయకులు



– కర్రోతు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు సత్కారం

**భోగాపురం, సెప్టెంబర్ 18: మేజర్ న్యూస్ :** జిల్లాకు విచ్చేసిన కొత్త కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డిని భోగాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. పూసపాటిరేగ మాజీ ఏఎంసీ చైర్మన్, భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని రంగాలలో జిల్లాను ముందంజలో తీసుకెళ్లేందుకు మీ సహాయ సహకారాలు ఎంతో అవసరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి పిడుగు తోటరావు , పార్లమెంట్ రెడ్డిక సాధికార సమితి కన్వీనర్ నీలాపు అప్పల రామిరెడ్డి, పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు, ఎస్సీ సెల్ కార్యదర్శి ఓదురి నర సింహులు, నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్షులు రౌతు రామకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు కోలా రామ సూరి, రీసు రమణ, పతివాడ పెద్ద శంకర్, యూనిట్ ఇన్చార్జ్ బాలు మండల పృధ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి పురపాలక సంఘం–అభివృద్ధి కార్యక్రమంలో

# పాల్గొన్న చైర్ పర్సన్ శరత్ బాబు



**బొబ్బిలి, సెప్టెంబర్ 18: మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు శ్రీ బేబినాయన ఆదేశాలతో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ రాంబార్కి శరత్ బాబు బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇటీవల విడుదలైన 15వ ఫైనాన్స్ నిధులతో పనులు ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. 5వ వార్డు– సిరిగిడి వీధి యందు సి సి డ్రైన్ నిర్మాణం చేయుటకు 5:00 లక్షలు మంజూరు, 8వ వార్డు– రత్నాలు నగర్ యందు సి.సి డ్రైన్ అండ్ కల్వర్ట్ చేయుటకు నిర్మాణం నకు 6:00 లక్షలు తో శంఖుస్థాపన చేయుట జరిగినది. బొబ్బిలి పట్టణ అభివృద్ధిక శంఖుస్థాపన చేసిన పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు మరియు సంబంధిత కాంట్రాక్టరు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎల్.రామలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వి.వి.ఎస్.ఎన్.గుప్తా, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్ చార్జ్లు, ఇతర వార్డు పెద్దలు మరియు టి.డి.పి నాయకులు హాజరయ్యారు.

# రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖరుల పెన్ డౌన్

**తెర్లాం సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ :** ఈనెల 19 20 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా పెన్డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయ ఉద్యోగులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కొన్ని విధానాల వలన చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారి పేర్కొన్నారు ఉదాహరణకు ఆధార ఓటిపి స్థానిక సంస్థల డేటా బేస్ ఆధారంగా ఇంటి ఆస్తుల రిజిస్ట్రేషన్లు మరియు రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన కార్డు ప్రింట్ సాఫ్ట్వేర్ లో సాంకేతిక లోపాల వలన దస్తావేజు తయారీ జటిలమవుతుందన్నారు.

అలాగే తీవ్ర జాప్యాన్ని గురవుతున్నామని అటు ప్రజలు దస్తావేజు లేఖరులు చాలా విలువైన సమయాను వృధా చేసుకోవలసిన దుస్థితి ఎదురవుతుందన్న వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# "ఆరోగ్యవంతమైన మహిళ-బలమైన కుటుంబానికి మూలస్తంభం"



**బాడంగి, సెప్టెంబర్ 18 (మేజర్ న్యూస్) :** మహిళల ఆరోగ్యం సమాజ అభివృద్ధికి పునాది అని ఐసిడిఎస్ సిడిపిఓ వరహాలమ్మ అన్నారు. గురువారం ఆమె ఆధ్వర్యంలో పోషణ అభియాన్ లో భాగంగా 8వ జాతీయ పోషణ మాసం సందర్భంగా గొల్లాది అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. "మీ ఆరోగ్యం కోసం ముందుకు సాగండి –అభియాన్‌లో చేరండి" అనే నినాదంతో కార్యక్రమం కొనసాగింది. అధికారులు మహిళలకు పౌష్టికాహారమే సంపూర్ణ ఆరోగ్యానికి మూలం అని సూచించారు. గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయ సీమంతాలు కూడా నిర్వహించి వారిని ప్రోత్సహించారు. అదేవిధంగా రామచంద్రపురం సెక్టార్ పరిధిలో సూపర్వైజర్ వై.వి. నాగమణి ఆధ్వర్యంలో కోటిపల్లి గ్రామంలో కూడా ఇదే విధంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ ఎస్.కె.గౌరమ్మ, మెడికల్ శాఖ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# పాల్తేరు గ్రామంలో ఆయిల్ పామ్ పంటపై అవగాహన సదస్సు



**బాడంగి, సెప్టెంబర్ 18 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలం పాల్తేరు గ్రామంలో ఉద్యాన శాఖ మరియు లక్ష్మీ బాలాజీ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఆయిల్ పామ్ పంటపై రైతుల అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో 30 మంది రైతులు పాల్గొన్నారు. ఉద్యాన అధికారి పి.మోహన్ కృష్ణ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్కలు 100% సబ్సిడీతో రైతులకు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఒక హెక్టారుకు గరిష్టంగా రూ.29 వేల సబ్సిడీతో పాటు, మొదటి నాలుగేళ్లపాటు పంట నిర్వహణకు ప్రతి సంవత్సరం రూ.11,500 సబ్సిడీ లభిస్తుందని వివరించారు. మొదటి నాలుగేళ్లలో మొక్కల మధ్య అంతర పంటలుగా మొక్కజొన్న, పత్తి, కూరగాయలు, అరటి, బొప్పాయి వంటి పంటలు వేసుకుని అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ఆపై కోకో పంట వేసుకుంటే అధిక లాభం పొందవచ్చని పేర్కొన్నారు. లక్ష్మీ బాలాజీ కంపెనీ మేనేజర్ మాట్లాడుతూ పాల్తేరు ప్రాంతంలో గెలల సేకరణ కేంద్రం ఏర్పాటు చేసినందున రాబోయే రోజుల్లో ఇక్కడ సాగు విస్తరించే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం గెలల ధర టన్నుకు రూ.19,095 ఉండగా, రైతులకు 10 రోజుల్లోనే చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ముగ్గురు రైతులు 13 ఎకరాల్లో కొత్తగా ఆయిల్ పామ్ సాగు చేయడానికి నమోదు చేసుకున్నారు.

# భక్తి పారవశ్యంలో విశ్వకర్మ జయంతోత్సవాలు

– రెండో రోజున లోక కళ్యాణార్థం కుంకుమ పూజలు, దీపాలంకరణ



**పూసపాటిరేగ, సెప్టెంబరు 18, మేజర్ న్యూస్ :** విశ్వకర్ముల ఆరాధ్యుడు, విశ్వ మానవాళి భవిష్యవాణిని ప్రపంచానికి చాటి చెప్పిన విశ్వకర్ముడి జయంతోత్సవాలు రెండో రోజైన గురువారం కూడా పూసపాటిరేగలో ఘనంగా జరిగాయి. విశ్వకర్ముడు శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి వారికి ఉదయం నుంచే ప్రత్యేక అలంకరణ కార్యక్రమంతో పాటు స్వామివారికి పంచామృతాలతో కూడిన అభిషేకాలను శాస్త్రోత్తంగా శైవాంగ పండితులు బ్రహ్మశ్రీ పెరుమాళ్ళ మణికంఠ శాస్త్రిచే నిర్వహించారు. అనంతరం లోక కళ్యాణార్థం ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ సామూహిక గాయత్రీ దేవి కుంకుమ పూజలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక హోమ కార్యక్రమాన్ని నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయం సంధ్య వేళ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక దీపాలంకరణ కార్యక్రమం ఆకట్టుకుంది. అదేవిధంగా విశ్వ బ్రాహ్మణుల సేవా సంఘం ఆధ్వర్యంలో భోజన కార్యక్రమం కూడా నిర్వహించారు.

చివరి రోజు అయిన శుక్రవారం కూడా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు స్వామి వారి జీవిత చరిత్రపై సంగీత విభావరి, అన్న సమారాధన కార్య క్రమం, భాజా భజంత్రీలు, కోలాటాల నడుమ స్వామివారిని పురవీధుల్లో ఊరేగించి చివరి అంకంగా విశ్వకర్ముడిని గంగమ్మ ఒడిలోకి చేర్చి నిమజ్జనంతో ముగించనున్నట్లు విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు. నాళ్ళ బంద రవికుమార్, గౌరవ అధ్యక్షులు కందికుప్ప చినబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సబ్బవరపు కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కలిగట్ల కూర్మారావు, కోశాధికారి గురజాపు శ్రీను, ఉపాధ్యక్షుడు దంతినాడ ఈశ్వరరావు, సహాయ కార్యదర్శి వీర్ని శ్రీను పాల్గొన్నారు.



# బిజెపి, వైసీపీ ఫ్లెక్సీల వార్‌లో ఇరికించారా? ఇరుక్కున్నారా?

## - నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య పై నిందలు





**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 18: మేజర్ న్యూస్ :** నగరంలో బిజెపి, వైసీపీ నాయకుల ఫ్లెక్సీల వివాదంలో నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్యను ఇరికించారా? ఇరుక్కున్నారా? అనే చర్చ జరుగుతోంది. ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా నగరంలోని అనేక చోట్ల బిజెపి నాయకులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అయితే డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణికి వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకుని వైసీపీ నాయకులు కూడా నగరంలో అనేక ప్రాంతాల్లో విరివిగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అయితే ప్రధాని మోడీ ఫ్లెక్సీలను ఎవరు తొలగించారో తెలియదు కాని కమిషనర్ నల్లనయ్య తొలగించారంటూ బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్ వర్మ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కమిషనర్ పై నిందలు వేశారు. తాను ఫ్లెక్సీలను తొలగించాలని ఎవరినీ ఆదేశించ లేదని, ఫ్లెక్సీల తొలగింపులో నగర పాలక సంస్థ ప్రమేయం లేదని కమిషనర్ చెప్పినా బిజెపి నాయకులు వినలేదు. నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.దీనిపై స్పందించిన వైసీపీ నాయకులు ఫ్లెక్సీల తొలగింపు అంశాన్ని అడ్డుపెట్టుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపై చర్యలు తీసుకోవాలని వైసీపీ సీనియర్ కార్పొరేటర్ ఎస్ వివి రాజేశ్వరరావు (రాజేశ్) ఆధ్వర్యంలో పలువురు పాలకవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అసిస్టెంట్ కమిషనర్ కె.అప్పలరాజుకు ఒక వినతి పత్రం అందజేశారు.తాము ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలపై ప్రధాని మోడీ ఫ్లెక్సీలను



ఏర్పాటు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే ఈ వివాదం చిలికి చిలికి గాలి వానిగా మారి నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్యపై పడింది. ఫ్లెక్సీల తొలగింపులో తన ప్రమేయం లేదని చెప్పినా బిజెపి నాయకులు ధర్నాకు దిగారు. బుధవారం సాయంత్రం నుంచి గురువారం ఉదయం వరకు ధర్నా చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ జోక్యం చేసుకోవడంతో ధర్నా విరమించారు.

# ప్రభుత్వ స్థలం 50 సంవత్సరాలు లీజుకి ఇస్తామంటే అంగీకరించం : సిపిఎం

**బొబ్బిలి, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ :** 2010 సంవత్సరంలో హస్తకళల కోసం బొబ్బిలి ఐటిఐ పక్కనున్నటువంటి సుమారు రెండు ఎకరాల స్థలమును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక శాఖకు కేటాయించింది. అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.శంకర్రావు మండల కార్యదర్శి సింగిరెడ్డి గోపాలు అన్నారు. ఆ రెండు ఎకరాల ఖాళీ స్థలమును పర్యాటక శాఖ బిజెపి నాయకులకు 50 సంవత్సరాలు రిసార్ట్ వ్యాపారం నిమిత్తం కేటాయించినట్లు తెలుస్తుంది. ఈ లీజులు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రం విడిపోయాక జిల్లాలు విడిపోయాక బొబ్బిలి డివిజన్ కేంద్రంగా మారింది డివిజన్ కేంద్రంలో అనేక ప్రభుత్వ, ప్రజల అవసరాలకు ఈ స్థలం వాడుకోవలసి ఉన్నది. బొబ్బిలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలు లేవు కార్మిక వర్గానికి ఈఎస్ఐ హాస్పిటల్ లేదు. బీసీ హాస్టల్ కోమటిపల్లి లో అద్దె భవనంలో ఉంటున్నారు. ఆర్డిఓ ఆఫీసు ఏపీఐఐసీ భవనంలో ఉంటున్నారు. డివిజన్ అయ్యాక మనకి ఒక ఆర్టీవో ఆఫీస్ రావాలి, ఇంకా అనేక అవసరాలకు ఈ స్థలాన్ని వాడుకోవచ్చు అది చేయకుండా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. కూటమిలో ఉన్న బిజెపి పార్టీకి ఆ నాయకులకు ఈ స్థలాన్ని కేటాయించడం అత్యంత దారుణం అని అన్నారు నిజంగా ప్రజలకి మేలు చేయడానికి వచ్చారా! అధికారం అడ్డం



పెట్టుకొని ప్రభుత్వ స్థలాలు కబ్జా చేయడానికి వచ్చారా అని ప్రశ్నించారు. పర్యాటక శాఖ జిల్లా అధికారులు ఎన్ని లక్షలకు అవినీతికి పాల్పడి ఈ దారుణానికి వడిగడుతున్నారో చెప్పాలని అన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకొని లీజ్ ఒప్పందాలు రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలను కలుపుకొని ఆందోళన చేస్తామని అన్నారు.

# స్వచ్ఛతే ఆరోగ్యం..
# ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం కావాలి



**రామభద్రపురం, సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ :** స్వచ్ఛతే ఆరోగ్యం అని ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా మనమంతా కృషి చేయాలని నాయుడువలస పాఠశాల యాజమాన్య కమిటీ వైస్ చైర్మన్ జె.పైడి తల్లి పిలుపునిచ్చారు. రామభద్రపురం మేజర్ న్యూస్.గురువారం పాఠశాలలో హెచ్.ఎమ్.వేణు ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వడా కార్యక్రమంలో భాగంగా తల్లితండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆంగ్ల భాష పాఠశాల సహాయకులు జె సి రాజు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రత,ఆరోగ్యంపై ప్రతివారు అవగాహన కలిగి ఉండాలన్నారు..వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను, మురుగు కాల్వలను ఎప్పటి కప్పుడు శుభ్రత పాటించాలన్నారు.దోమలు వృద్ధి చెందకుండా నియంత్రణ చేయాలన్నారు. దోమ కాటునుండి రక్షణ కొరకు దోమతెరలను వాడాలన్నారు. పర్యావరణానికి హాని కలగకుండా మొక్కలను విరివిగా నాటాలన్నారు తల్లితండ్రులు విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్ధులు, తల్లితండ్రులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రంజంలో ఉపాధ్యాయులు రాజమ్మ, రాజేశ్వరి,కృష్ణం నాయుడు, తల్లితండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# 21న ప్రతిభా పరీక్షలు



**విజయనగరం టౌన్ సెప్టెంబర్ 14 మేజర్ న్యూస్ :** ఈనెల 21వ తేదీన అయ్య కోనేరు ఉత్తర గట్టున గల విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు సుపథ ప్రతిభ పరీక్షలు నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు యువిఎఎన్ రాజు పేర్కొన్నారు. విజయనగరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లోప్రధాన ఉపాధ్యాయిని పి.రమణమ్మ, ఏపీయూఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈ.రాము నాయుడు, ఎస్‌టియు నాయకులు ఎం.వి.లక్ష్మీనరసయ్యలతో కలిసి ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ మానవతా విలువలు, మాతృభాషా విలువలు, సంస్కృతీ సంప్రదాయ విలువల పరిరక్షణ దిశగా ఒక ప్రణాళికా బద్ధంగా గత 22 సంవత్సరాలుగా సుపథ సంస్థ కృషి చేస్తుందని వెల్లడించారు. పద్య పఠనం, శ్లోక పఠనం, దేశభక్తి గేయాలు, వ్యాసరచన, ప్రహేళిక (క్విజ్) మొదలగు అంశాలపై ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయివిద్యార్థులకు నిర్వహించే పోటీలలో 42 పాఠశాలల నుండి సుమారు 650 మంది విద్యార్థులు పాల్గొంటారన్నార. విజేతలకు 21వ తేదీ సాయంత్రం బహుమతి ప్రదానం జరుగుతుందని పేర్కొన్నారు.

# లక్షా పదివేల పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

## - పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ దామోదరరావు వెల్లడి



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 18: మేజర్ న్యూస్ :** జిల్లాలో లక్షా పదివేల 600 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించామని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ దామోదరరావు వెల్లడించారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో 702 గ్రామ పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు 460 పశువైద్య సిబ్బందితో 71 బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈనెల 15 న ప్రారంభమైన ఈ కార్యక్రమం వచ్చే నెల 15 వతేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఒకప్పుడు గాలికుంటు వ్యాధి సోకిన పశువుల నోట్లో, కాళ్లలో, డెక్కల మధ్య పుండ్లు ఏర్పడి రైతులకు అపారమైన నష్టం జరిగేదని చెప్పారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో రైతాంగానికి ముంగిట్లోకి తీసుకుని వెళ్లిన తర్వాత ఒకప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవని డాక్టర్ దామోదరరావు తెలిపారు. జిల్లాలో రైతులు పశువైద్య సిబ్బందికి సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# విస్తృతంగా గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు



**రామభద్రపురం, సెప్టెంబరు 18 (మేజర్ న్యూస్) :** మండలంలో ఈ నెల 15 నుంచి గాలి కుంటు వ్యాధి నివారణా టీకాలు పశువులకు వేస్తున్నామని మండల పశు వైద్యాధికారి ఎ.అప్పల నాయుడు తెలిపారు. బూసాయవలస గ్రామంలో గురువారం ఈ టీకాలు వేశారు. పశువుల్లో నోటి ద్వారా వచ్చే జబ్బులు నివారించడానికి ఈ టీకాలు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. ముఖ్యంగా ఈ వర్షాకాలంలో గాలి ద్వారా వైరస్ వ్యాప్తిచెంది ఈ వ్యాధి ఎక్కువగా వస్తుందని తెలిపారు. ఈ వ్యాధి రావడంతో పశువులు మేతలు తినవని, చూడి పశువులకు ఎక్కువ వ్యాధులు వస్తాయని, పాలు తగ్గిపోయి దూడలు కూడా మృతిచెందుతాయని ఆయన తెలిపారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో 11 వేల 121 ఆవులు, గేదెలు, దూడలు ఉన్నాయని, వీటి కోసం 10వేల 50 టీకాలు వేస్తున్నామని తెలిపారు. ఈ అవకావాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకొని పశుసంపదకు కృషి చేయాలని కోరారు.

# విజయవంతంగా స్వస్తు నారి స్వశక్తి పరివార్ అభియాన్








**తెర్లాం, సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ :** మండలంలోని సుందరాడ తెర్లాం వన్ గ్రామ సచివాలయ పరిధిలోగల ఆయుష్మాన్ భారత్ హెల్త్ క్లినిక్ ఆవరణలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం విజయ వంతంగా జరిగింది. గురువారం ఆయా గ్రామాల్లో వైద్య శిబిరాలతో పాటు స్త్రీ శిశు సంక్షేమం కార్యాలయ అధికారులు పెరుమాలి తెర్లాం ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమణమ్మ అపర్ణ వారి ఆధ్వర్యంలో పోషణ మహా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా స్త్రీలు ఆరోగ్యంగా శక్తివంతంగా ఉండడం కోసం పోషక విలువలు కలిగిన పదార్థాలను భుజించాలని తద్వారా రక్తహీనత నుంచి మెరుగైన ఆరోగ్యం కోసం తగు జాగ్రత్తల కోసం పోషకాహారాన్ని సేవించాలని వారు పిలుపునిచ్చారు. ఈ ఈ సందర్భంగా ఆయావేదికల దగ్గర ఐసిడిఎస్ అంగన్వాడి కార్యకర్తలు వివిధ రకాల ఆకుకూరలు పండ్లు పోషక విలువలు కలిగిన వస్తువులు ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరమ్మ అపర్ణ లు మాట్లాడుతూ కుటుంబానికి ముఖ్య మూల స్తంభం ఆ ఇంటి ఇల్లాలని ఆ ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ ఇంటిల్లా పాది ఆరోగ్యంతో ఉంటారని సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని వారు తెలియజేశారు .అందుకు మహిళలు విధిగా శక్తి కోసం పోషక పదార్థాలు ద్వారా రక్తం ఏర్పడుతుందని అందుకు ఆయా పదార్థాలు విధిగా తీసుకోవాలని మరొకసారి సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు వైద్యాధికారులు వైద్య సిబ్బంది అంగనవాడి కార్యకర్తలు ఆయాలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# గరిజన గ్రామాల్లో చెక్ డ్యాంల నిర్మాణాలు విరివిగా చేపట్టాలి

## – పల్లె నిద్ర కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి



**రామభద్రపురం, సెప్టెంబరు 18 (మేజర్ న్యూస్) :** గిరిజన ప్రాంతాల్లో చెక్ డ్యాంల నిర్మాణాలు ఎక్కువగా చేపట్టి భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. వల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా రావివలస పంచాయతీ ఎనుబరువు గిరిజన గ్రామంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పోడు భూములు సాగుపై దృష్టిసారించాలని అన్నారు. మిల్లెట్స్ సాగుపై గిరిజనులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే ఈ సీజన్లో జ్వరాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలని, మలేరియా, డెంగ్యూ వ్యాధులపై కూడా గిరిజనులకు పూర్తి సమాచారం ఇవ్వాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అయితే గిరిజన గ్రామాల్లో ఆశావర్కర్లు తప్ప వైద్య సిబ్బంది రావడంలేదని అక్కడి గిరిజనులు ఎంపి దృష్టికి తెచ్చారు. అలాగే గిరిజన పల్లెల్లో జననాలపై ఎక్కువగా దృష్టిసారించాలని, గతంలో ఒకరిద్దరు కాకుండా ముగ్గురు, లేదా నలుగురు సంతానం ఉండాలని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే ఎం తో ప్రచారం చేస్తున్నారని అన్నారు. మూడవ బిడ్డకు జన్మనిచ్చిన వారికి రూ.50వేలు అదనంగా ప్రభుత్వం ఇస్తుందని, ఈ విషయన్ని విస్తృతంగ ఆప్రచారం చేయాలన్నారు. జనాభా పెరుగ ఎదలపై దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే పంచాయతీ పరిదిలోని ఆర్.చింతలవలసలో తాగునీటి సమస్య చాలా ఎక్కువగా ఉందని, ఎనుబరువు గ్రామంలో మం చినీటి బ్యాంకు శిధిలమై సంవత్సరాలు గడుస్తున్నా ఆర్టిడబ్ల్యుఎస్ అధికారులు పట్టించుకోలేదని గిరిజనులు ఎంపీకి ఫిర్యాదు చేశారు. అధికారులు మాత్రంఇంటింటికి తాగునీరు అంది సు న్నామని ప్రచారం చేస్తున్నారని, ఇంటింటికి కాదుకదా వీధికి కూడా అందడంలేదన్నారు. ఆరికతోట పీహెచ్సీకి డయేరియా షెడ్ మంజూరు చేయాలని వైద్య సిబ్బంది ఎంపి దృష్టికి తెచ్చారు. అలాగే గిరిజన పల్లెల్లో శిశు మరణాలు తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీల ద్వారా ఇస్తున్న పౌష్టికాహారం తదితర వాటిపై కూడా గిరిజనులతో చర్చించారు. అలాగే రావివలస పంచాయతీలో హౌసింగ్పై





కూడా ఆరా తీశారు. ఎంతమందికైనా ఇళ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్ తెలిపారు. అలాగే వివిధ శాఖల పనితీరుపై కూడా ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నం, డిప్యూటీ తహసీల్దార్ గిరిధర్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతినాయుడు, టీడీపీ మండల క్లస్టర్ ఇన్చార్జ్ గంట సాయి, టీడీపీ నాయకులు భవిరెడ్డి చంద్ర, వసంతుల తిరుపతిరావు, చౌక్కావు రామారావు, కోట వెంకటనాయుడు, గొర్రె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ప్రతి ఆస్తిని పన్ను పరిధిలోకి తీసుకురావాలి

## – ఇంటింటి సర్వేకు ప్రత్యేక బృందాలు – కమిషనర్ నల్లనయ్య వెల్లడి





**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ :** ప్రతి ఆస్తిని, పన్ను పరిధిలోకి తీసుకురావాలన్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం నగర వ్యప్తంగా ఇంటింటి సర్వే చేపట్టారు. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య సూచనలతో సచివాలయ కార్యదర్శులు, నగరపాలక సంస్థ సిబ్బంది, బృందాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి ఆస్తి వివరాలను, కొలతలను సేకరిస్తున్నారు. సచివాలయ అడ్మిన్, ఎమినిటీస్, ప్లానింగ్, ఉమెన్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ కార్యదర్శుల తో పాటు కార్యాలయ సిబ్బంది ఒకరు మొత్తంగా ఒక టీం గా ఏర్పడి సర్వేలో పాల్గొంటు న్నారు. ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య మాట్లా డుతూ ప్రతి ఆస్తిని, పన్ను పరిధిలోకి తీసుకురావాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇంటింటి సర్వే చేపట్టామన్నారు. అక్టోబర్ 10వ తేదీ లోపుగా సర్వే పూర్తి చేసి నివేదికలు సమర్పించనున్నట్లు చెప్పారు. ఇందుకోసం తమ ఇళ్ల వద్దకు వచ్చే టీం సభ్యులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ ఇంటింటి సర్వే ఆధారంగా ప్రతి ఆస్తి పన్ను పరిధిలో ఉందా? లేదా? అన్న విషయం తెలుస్తుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# స్వస్తినారి స్వశక్తి పరివార్‌ను వినియోగించుకోవాలి



**చీపురుపల్లి, సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్తి నారి స్వసక్తి పరివార్ కార్యక్రమాన్ని అందరూ వినియో గించుకోవాలని జడ్పిటిసి వలిరెడ్డి శిరీష, సర్పంచ్ మంగళగిరి సుధారాణి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని కొత్త అగ్రహారం ఆర్య సమాజం ఆవరణలో కర్లాం ప్రైమరీ హెల్త్ సెంటర్, ఐసిడిఎస్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్తి నారి స్వసక్తి పరివార్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గోడ పత్రికను విడుదల చేశారు. అనంతరం కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన స్టాల్స్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్తి నారి స్వసక్తి పరివార్ కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది అందరూ దీన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. అలాగే కర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి కృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు తనిఖీలు, అలాగే బీపీ, షుగర్ పరీక్షలు నిర్వ హించారు. క్యాన్సర్ స్క్రీనింగ్లు చేసి వారికి మందులు ఉచితం గా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్, సిబ్బంది, కర్లాం పి.హెచ్.సి వైద్య బృందం, సిబ్బంది, ఆశా వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురం గ్రామానికి సోలార్ లైట్లు మంజూరు చేయాలి

**రామభద్రపురం మేజర్. న్యూస్ :** మండల పరిధిలోని నర్సాపురం గ్రామానికి సూలారైట్లు మంజూరు చేయాలని నర్సాపురం సర్పంచ్ కోటవెంకటనాయుడు ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు దృష్టికి తెచ్చారు. ఈ మేరకు గురువారం బూసాయవలస గ్రామం వద్ద వినతిపత్రం అందించారు. ఆరికతోట నుంచి నర్సాపురం వెళ్లడానికి మహిళలు, విద్యార్థులు రాత్రివేళ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ దీపాల ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.

# 20న ఎస్.కోటలో జాబ్ మేళా



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 18: మేజర్ న్యూస్ :** ఈనెల 20 వతేదీ ఎస్ కోట పుణ్యగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జి. ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఆటో మొబైల్ తదితర రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలకు చెందిన 12 కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. పదవ తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళా కు రావాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులకు 10 నుంచి 25 వేల రూపాయల వరకు జీతం ఇస్తారని ప్రశాంత్ కుమార్ తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ఫోషన్ మహా ప్రోగ్రాం



**బొబ్బిలి, సెప్టెంబర్ 18: మేజర్ న్యూస్ :** బొబ్బిలి ప్రాజెక్ట్ పరిధిలో పోషన్ మహా ప్రోగ్రామ్స్ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి జాగాన విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఉబకాయం వలన కలుగు అనార్ధాలు గురించి తెలిపారు. పిల్లలు తినకూడని ఆహారం గురుంచి చెప్పటం జరిగింది. పిల్లలు బరువులు, ఎత్తు తీసి తల్లులకు బిడ్డ యొక్క పోషణ స్థితి బిడ్డకు పెట్టవలసిన పోశాకాహరము గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలు హెల్త్. ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ కలసి పాల్గొన్నారు. గ్రామ పెద్దలు. తల్లులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఎంపిక



సీతానగరం సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ : అనకాపల్లి జిల్లా పాడేరులో రాష్ట్రస్థాయి ఆర్చర్ మార్షల్ హాట్ రాష్ట్రస్థాయి పోటీలకు సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిల్లా ప్రసన్నలక్ష్మి తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అండర్ 14 అండర్ 15 పోటీలకు జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్ర స్థాయి ఎంపికైన విద్యార్థులు ఆకుల సామత్ పలగర రంజిత్ బొంగు భాను ప్రసాద్ సింగరాయ గౌరీశంకర్ విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు ఎంపిక అవ్వడం విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులు బోన చిట్టి బాబుకు ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## పేదవానికిసొంత ఇల్లు -ప్రభుత్వ లక్ష్యం

– పాలకొండ హౌసింగ్ ఈఈ జి.రవి



పాలకొండ, మేజర్ న్యూస్ : డివిజన్‌లో పేదలు, బలహీనవర్గాలు మరియు మధ్య తరగతి కుటుంబాల ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమని హౌసింగ్ ఈఈ జి.రవి అన్నారు. గురువారం స్థానిక ఇందిరానగర్ కాలనీలో ఆయన అంగీకార్ 2025 కరపత్రికలు గోడ పత్రికలు విడుదల చేస్తూ మాట్లాడారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పట్టణ ప్రజల విభిన్న గృహ అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన కార్యక్రమం అని ఇది నాలుగు పద్ధతుల ద్వారా ఈ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు మున్సిపల్ కమిషనర్ జె.వి.ఎస్.రత్న రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం అంగీకార్ అమలుపై అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. ఈ విధానంపై ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని పేర్కొన్నారు. గృహ నిర్మాణం అనే లక్ష్యంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకం ప్రారంభించడం జరిగిందన్నారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం అమలులో భాగంగా అంగీకార విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గృహ నిర్మాణ సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్ యు.సుధారాణి, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్కు అభివృద్ధికి చర్యలు

– ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్



సీతంపేట సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ : సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కు అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. బుధవారం ఆయన ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కు ను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులోని అన్ని ఈవెంట్లను పరిశీలించారు. అదే విధంగా మరిన్ని కొత్త ఈవెంట్లు పెట్టడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. మెట్టుగూడ జలపాతాన్ని సందర్శించారు. మెట్టుగూడ జలపాతం వద్ద ప్లాస్టిక్ నిషేధించాలని సూచించారు. అదే విధంగా పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డీపివో సతీష్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దూరు, గొట్టివలస గ్రామాల్లో పోషణ అభియాన్ కార్యక్రమం

### – ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి – అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పంపిణీ
### – రక్తహీనత నివారణ దిశగా చర్యలు...ఐసిడిఎస్ రౌతు లక్ష్మి





గరుగుబిల్లి, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెద్దూ రు,గొట్టివలస గ్రామాల్లోని అంగ న్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం పోషణ మహాకార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ మహా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పౌష్టికాహార ప్రదర్శనలో ఆకుకూరలు, కాయ గూరలు, గుడ్లు, శనగ ఉండలు తదితర వాటిని ప్రదర్శించారు.

అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారంను విధిగా తీసుకోవాలని కోరారు. సంపూర్ణ పోషణ అభియాన్ కార్యక్రమంలో పౌష్టికాహార నిర్వహణపై మహిళా,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గర్భిణీలు పౌష్టికాహారం కలిగిన ఆహార పదార్థాలు తీసు కోవాలని కోరారు.రక్తహీనత వంటి సమస్యలపై సూచనలు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి వర్కర్లు పెద్దింటి మీనాక్షి, చింతల పద్మావతి,సూర్య కుమారి ,భవాని, స్రవంతి, శారద, బొత్స గౌరమ్మ, అరసాడ సుహాసిని, ఇప్పిలి గుణవతి, ఏ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభి యాన్ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

– తనిఖీలు నిర్వహించిన వైద్యాధికారి డాక్టర్ తిరుమల ప్రసాద్ – వైద్య శిబిరంను పరిశీలించిన ఎంపీటీసీ పైడితల్లి.ఉప సర్పంచ్ ఎల్లమునాయుడు

– ఉచిత వైద్య శిబిరంలో తనిఖీలతో పాటు మందులు అందజేత



గరుగుబిల్లి, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు కానుకగా అమల్లోకి కొత్తగా తీసుకువచ్చిన స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్ర మంలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు.మండల పరిధి లోని పెద్దూరు గ్రామంలో గరుగుబిల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరమును గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లనాయుడుతో కలిసి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్ వైద్య శిబిరంలో తనిఖీలు నిర్వహించారు. మండల పరిధిలోని చినగుడబ గ్రామంలో స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ తనిఖీలు నిర్వహించారు.అదే విధంగా ఉచిత వైద్య శిబిరంలో తనిఖీలు నిర్వహించిన అనంతరం మందులను అందజేశారు మందులను అందజేశారు.ఈకార్య క్రమంలో భాగంగా రక్తహీనతపై అవ గాహన కల్పించేందుకు పౌష్టికాహార ప్రదర్శనను ఏర్పాటు చేశారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ ఉచిత వైద్య సేవలను మహిళల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు.మహిళలు సమాజానికి పునాదులని వారి ఆరోగ్యం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. వైద్య శిబిరంలో తనిఖీలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులను అందజేయడం జరుగుతుందన్నారు.స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వచ్చే నెల రెండవ తేదీ వరకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వ హించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లనాయుడు, మండల ఈఓపిఆర్డి ఎల్.గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది చింతాడ ఉదయ కుమారి, బురిడి ఫకీరునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలపర్చడమే లక్ష్యం : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాలకొండ, మేజర్ న్యూస్ : పాలకొండ నియోజక వర్గంలోని పాలకొండ మండల కేంద్రంలో నియోజకవర్గ ఇంచార్జ్ పడాల భూదేవి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల కమిటీ సమావేశంలో మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలపర్చడంలో శ్రమించిన, కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే భవిష్యత్తులో ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ పటిష్టత కోసం ప్రతి స్థాయిలోనూ కార్యకర్తలు నిబద్ధతతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారా నికి కృషి చేస్తేనే పార్టీపై విశ్వాసం పెరుగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, గిరిజన సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ బలపడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకు అందరూ ఐక్యంగా ముందుకు రావాలని సూచించారు. అలాగే మండల కమిటీలు గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పార్టీకి పంపించాల్సిందిగా కోరారు. సమావేశంలో నియోజక వర్గ పరిశీలకులు శ్రీకాకుళం జిల్లా డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ నియోజకవర్గ నాయకులు వారాడ సుమంత్ నాయుడు, కర్నెన అప్పలనాయుడు,జాడ శ్రీధర్, మండల అధ్యక్షులు గండి రామినాయుడు, టౌన్ అధ్యక్షుడు సంతోష్ కుమార్ ఇతర కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉమెన్ సేఫ్టీ శక్తి అప్, డ్రగ్స్‌పై అవగాహన సదస్సు



పాలకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలో జడ్పీహెచ్ స్కూల్ హడ్కో కాలనీ పాలకొండ టౌన్‌లో అవేర్నెస్ ప్రోగ్రాం ఆన్ డ్రగ్స్&ఉమెన్ సేఫ్టీ పార్వతీపురం మన్యం జిల్లాలో, స్టూడెంట్స్‌కి ఉమెన్ సేఫ్టీ శక్తి అప్, డ్రగ్స్‌పై అవగాహన సదస్సు, స్కూల్స్ లోను, ఈవిటీజింగ్, సైబర్ క్రైమ్1930, ఫోక్సోయాక్ట్ మొదలైన వాటి గురించి పబ్లిక్కుల్లో ఏవేర్నెస్ కల్పిస్తూ దాంతోపాటుగా ప్రతి విద్యార్థికి శక్తి యాప్ డౌన్లోడ్ మరియు రిజిస్ట్రేషన్ దాని యొక్క ఉపయోగం అందులో ఉండే 11 ఫ్యూచర్స్ గురించి వివరిస్తూ వారికి అవగాహన కల్పిస్తూ ప్రతి చోటా ధైర్యంగా తమకి ఏ సమస్య వచ్చినా ఈ శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 112 మరియు వాట్సాప్ అప్ నెంబర్ 91548 74336 కి కాల్ చేయాలని తెలియజేయడమైనది. శక్తి టీం పాలకొండ మహిళా ఏఎస్ఐ జి ఝాన్సీ భాయ్ మహిళ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ తాంబ ప్రకృతి తాంబ, కానిస్టేబుల్ ఎ.రాము తదితరులు పాల్గొన్నారు.

# నవధాన్యాలు వల్ల పంటలకు సమృద్ధిగా పోషకాలు అందుతాయి

## సహజ సస్యరక్షణ పద్ధతులతో రైతులు పంటలు పండించాలి – ట్రస్ట్ జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ :** నవ ధాన్య విధానాలు వల్ల పంటలకు సమృద్ధిగా పోషకాలు అందుతాయని జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు అన్నారు.మండల పరిధిలోని తోట పల్లి గ్రామంలోని జట్టు ట్రస్ట్ కార్యా లయంలో బయో ఉత్పత్తులపై మూడు జిల్లాల కార్యకర్తల శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో డాక్టర్ డొల్లు పారినాయుడు మాట్లాడారు.50 ఏళ్ల క్రితం పెంట గత్తము, వేపపిండి, పచ్చి రొట్ట ఎరువులతో ఆరోగ్యవంతమైన పంటలు పండించి సంతోషంగా రైతు లు జీవించారన్నారు.అదే విధంగా అప్పట్లో యూరియా, డీ.ఏ.పీ. ఎరు వులు ఇస్తామని వ్యవసాయ అధికా రులు వెంట పడితే ఒద్దని తిరస్కరిం చిన రైతులు...ఇప్పుడు యూరియా లేకపోతే పంట లేలా పండించాలని రోడ్డున పడుతున్నారన్నారు.అంటే రైతులు తమ స్వాధికారాన్ని వదలి కంపెనీల మీద ఆధార పడుతున్నా రని ఈఆలోచనా విధానం రైతులను ఆర్థికంగా,ఆరోగ్య పరంగా ఇబ్బందు లు ఎదురవుతున్నాయని జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డి పారి నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. రసాయనిక వ్యవ సాయ విధానం వల్ల కొంతకాలం దిగుబడులు పెరిగి నా దీర్ఘకాలంలో దిగుబడులు తగ్గడ మే కాకుండా దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకూడదు అన్న ఆశయం తో సుస్థిర వ్యవసాయ విధానాలను రైతులకు తెలియజేయడా నికి రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో బయో రిసోర్స్ సెంటర్స్ ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులో సహజ ఎరువులను, కషాయాలను ఉంచే ప్రయత్నం చేస్తుందని ఈసందర్భం గా డాక్టర్ పారినాయుడు గుర్తు చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు కేంద్ర ప్రభుత్వం ఒక బస్తా యూరియా కోసం ఇచ్చే సబ్సి డీ 800 రూపాయలను రైతులకు నేరుగా అందిస్తామని చెప్పడం వల్ల రానున్న రోజుల్లో రైతులు ఈసబ్సిడీ రాయితీతో సహజ ఎరువుల విని యోగం వైపు మొగ్గు చూపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈకార్య క్రమంలో ప్రముఖ రచయిత రౌతు వాసుదేవరావు, సినీ గేయ రచయిత తుంబలి శివాజీ, రైతు సాధికార సంస్థ అధికారులు, డి.మన్మోహన్ , ప్రవీణ్, గొల్లు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన

## – కొత్తూరు హైస్కూల్లో మాదక ద్రవ్యాల నివారణ తదితర అంశాలపై అవగాహన



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పార్వతీపురం శక్తి టీం ఆధ్వర్యంలో గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా శక్తి టీం ఏఎస్ఐ లెంక శ్రీనువాస రావు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం శక్తి యాప్ ను అందుబాటులోకి తేవడం జరిగిందని శక్తి టీం ఏఎస్ఐ లెంక శ్రీనువాసరావు పేర్కొన్నారు.పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పి ఎస్వి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నివారణ సైబర్ నేరాలు బారిన పడకుండా చేపట్ట వలసిన చర్యలు, ఫోక్సో చట్టము తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930కి కాల్ చేయాలని, మత్తు పదా ర్థాలకు సంబంధించి ఏదైనా సమాచా రం తెలిస్తే 1972 సమాచారం, మహి ళల రక్షణ కొరకు శక్తి యాప్ లేదా 112 కు సమాచారం అందించాలని కోరారు.విద్యార్థులు, యువత, డ్రగ్స్ బారిన పడకుండా మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన ముఖ్యమనే భావనతో అవగాహన కల్పిం చేందుకు గాను అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ ఉద్దవోలు గురుమూర్తి, మహిళా కానిస్టేబుల్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : డిసిహెచ్ఎస్ డాక్టర్ నాగభూషణం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పనులు ఒత్తిడితో సతమతమౌతున్న ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అలాంటి ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ నాగభూషణం పిలుపునిచ్చారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరానికి డాక్టర్ నాగభూషణం ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విభాగాల వారీగా వైద్యులు అవగాహన కల్పిస్తూ వైద్య సేవలందించారు. 590 మందికి వైద్య పరీక్షలు చేపట్టి, ముందులు అందించి పలు సూచనలు అందించారు. జనరల్ సర్జన్....15, చిన్నపిల్లల.... ఓపీ 48, చర్మ సంబంధిత ఓపీ0, దంత సంబంధిత ఓపీ0, గర్భిణీ స్త్రీలకు సంబంధిత ఓపీ16, కంటి సంబంధిత ఓపీ57, చెవి ముక్కు సంబంధిత ఓపీ20, స్కానింగ్ ఓ పీ.....6, రక్త హీనత సంబంధిత.98, రోగనిరోధక సంబంధిత.17 పరీక్షలు జరిపి, ఉచితంగా ముందులు అందించారు. ఈ కార్యక్రమంలో సూపరెండెంట్ డాక్టర్ చిరంజీవి, ఆర్‌యంఓ డా. రవికుమార్, మిగత వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పరిపాలనా విభాగం అధికారులు డా సాకేత్ , ఆఫీసు సూపరింటెండెంట్ ఆర్ శ్రీనివాస్, సీనియర్ సహాయకులు ధనుంజయ్ పాడి జూనియర్ సహాయకులు శివ ప్రసాద్ శివకుమార్ ఉన్నారు.



# అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**పార్వతీపురం, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ :** ఏపీ అసెంబ్లీ సమావేశాలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు. పార్వతీపురం నియోజక వర్గంకు సంబంధించి పలు అంశాలపై సభలో చర్చించే అవకాశం ఉంది. ముఖ్యంగా జంఝావతి సాగునీటి ప్రాజెక్టు తో పాటు నియోజకవర్గంలోని పలు కీలక అంశాలను సభ దృష్టికి తీసుకురావడానికి ఎమ్మెల్యే సమాయత్తమవుతున్నారు.

# రేపు పట్టణంలో విద్యుత్ అంతరాయం

**పాలకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని డిఇఇ విష్ణుమూర్తి ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వతేదీ శనివారం ,33/11కేవీ పాలకొండ సబ్ స్టేషన్ పరిధిలో, 11kv పాలకొండ టౌన్ ఫీడర్‌కు అనుకోని వున్న చెట్లు మరియు చెట్టు కొమ్మలు తొలగించుట మరియు నిర్వహణ పనుల దృష్ట్యా,ఉదయం 8 గం నుండి మధ్యాహ్నం 2గం వరకు, గాయత్రి నగర్ యాలాం సెంటర్ సీతంపేట రోడ్డు ఆర్టీసీ కాంప్లెక్స్ నీలమ్మ కాలనీ గవర్నమెంట్ హాస్పిటల్ ఎంఎం నగర్ వేముకోట వారి వీధి ముదునూరు వారి వీధి ఆంజనేయ నగర్ వుండే ప్రాంతాల్లోలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది అని పాలకొండ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.విష్ణు మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# సీతంపేట ఏరియా ఆసుపత్రిలో 22న మెగా క్యాంపు

## – సూపరెండెంట్ శ్రీనివాస్ రావు

**సీతంపేట, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా ప్రారంభించనున్న "స్వస్థ నారి శక్తి పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ ఆసుపత్రి సీతంపేటలో సోమవారం తే: 22.09. 2025న మెగా మెడికల్ క్యాంపు నిర్వహించబడునని ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ శ్రీనివాస్ రావు గురువారం. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళల కోసంఎన్సీడీల స్క్రీనింగ్–రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, స్తన క్యాన్సర్&గర్భాశయ ముఖ క్యాన్సర్, క్షయవ్యాధి స్క్రీనింగ్, రక్తహీనత స్క్రీనింగ్, యువతులు, మహిళల కోసం కౌన్సెలింగ్ సేవలు, సికిల్ సెల్ స్క్రీనింగ్, కౌన్సెలింగ్ సేవలు, మహిళలకు గర్భిణీ స్త్రీల కోసం గర్భధారణ సంరక్షణ తనిఖీలు–హిమోగ్లోబిన్ స్థాయి పరీక్షలు సహా, గర్భధారణ సమయంలో ఆహారం, సంరక్షణపై కౌన్సెలింగ్, మరియు తల్లి–శిశు సంరక్షణ కార్డుల పంపిణీ, ప్రతిరక్షణ సేవలు (ఇమ్యూనిజషన్ సర్వీసెస్), పిల్లలకు అందించబడును. ఆరోగ్య అవగాహన సదస్సులు – మానసిక ఆరోగ్యం&పోషణపై, యువతులు మరియు మహిళల కోసం ప్రత్యకం. పోషణ కౌన్సెలింగ్, వెల్‌నెస్ సెషన్లు, మెగా రక్తదానం శిబిరం, ఆయుష్మాన్ భారత్ నమోదు , నిక్షయ మిత్ర వాలంటీర్ల నమోదు, ఆయుష్ క్లినిక్ , కౌమారబాలికల లో వచ్చే ఋతు సమస్యల పై ప్రత్యేకమైన అవగాహన సదస్సు నిర్వహించబడును కావున ఈ యొక్క సదావకాశాన్ని అందరూ వినియోగించుకోవలసిందిగాశ్రీనివాస రావు కోరారు.

## చేసే పనిలో నిర్భయత్వం ఉంటే

# మన కాలుపై మనం నిలబడగలం

## – విద్యార్థుల అవగాహనలో జట్టు ట్రస్ట్ ఆశ్రమ నిర్వాహకులు పద్మజ






**గుమ్మలక్ష్మీ పురం, సెప్టెంబర్ 18 (మేజర్ న్యూస్) :** మనం చేసే పనిలో నిర్భయత్వం, ఆలోచనలో సానుకూలత, మన కాళ్లపై మనం నిలబడగల మనే ఆత్మవిశ్వాసం ఉంటే అభివృద్ధి సాధించినట్లే అని జట్టు ఆశ్రమ నిర్వాహకురాలు పద్మజ విద్యార్థులకు హితబోధ చేసారు. గురువారం ఆమె స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల విద్యార్థులు పార్వతీ పురంలో ఉన్న జట్టు ఆశ్రమాన్ని సందర్శించారు. ఎన్ఎస్ఎస్ పిఓలు రామయ్య, శ్రీవాణిలు విద్యార్థులను జట్టు ఆశ్రమానికి తీసుకువచ్చి ఆశ్రమములో కొనసాగుతున్న ప్రాజెక్టలను విద్యార్థులు అవగతం చేసికు న్నారు. జట్టు ఆశ్రమ సి ఇ ఓ లు వేస్ట్ మానేజ్మెంట్ రిసైక్కెలింగ్ ఎలా చేయిస్తారో వివరించారు. బయోగ్యాస్ ఉత్పదన మొదలైన ప్రజాహిత కార్యక్రమాల నిర్వహణను విద్యార్థులు తెలిసుకున్నారు. అనంతరం విద్యార్థులు ఆశ్రమం లోని పిచ్చిమొక్కలను తొలగించి జట్టు ఆశ్రమాన్ని వాతావరణం శుభ్రం చేసారు.

# పంచాయతీలలో గ్రామ సభలు సక్రమంగా జరిపించాలి



## డీపీవోకి ఓటరు ఎడ్యుకేషన్ వేదిక సభ్యుల వినతి

**విజయనగరం/ఎల్ కోట, సెప్టెంబర్18 (మేజర్ న్యూస్) :** వచ్చే నెల గాంధీ జయంతి అనంతరం 3 వ తేది నుంచి గ్రామాలలో నిర్వహించ తలపెట్టిన గ్రామ సభలు రాజ్యాంగ బద్ధంగా సక్రమంగా నిర్వహించేలా పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ జిల్లా పంచాయతీ అధికారి మల్లి కార్జున కి ఓటరు అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకులు దొడ్డి సూర్యారావు వేదిక ప్రతినిధులు ఆర్ సూర్యదేముడు ఐ నీలకంఠం మాస్టరు విజనగరి గోవిందలతో కలిసి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేసారు విజయనగరం జిల్లాలో ఉన్న 777 పంచాయతీలలో సక్రమంగా సభలు నిర్వహించేలా అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయమని అలాగే గతంలో జరిగిన గ్రామసభలలో లోపాలను మరలా జరగకుండా చూడాలని కోరుతూ విప్రజెంటేషన్ లో పేర్కొన్నట్లు సూర్యా రావు తెలిపారు.

ఈ సందర్భంగా డిపిఓ స్పందిస్తూ మీరు లేవనెత్తిన లోపాలు ఏవైతే ఉన్నాయో అవి మరలా రిపీట్ కాకుండా అధికారులకు తగు దేశాలు ఇస్తానని నేను కూడా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారని సూర్య రావు తెలిపారు మన రాష్ట్రంలో 2013 నుంచి స్టాట్యూటరీ గ్రామసభలు అమల్లోకి వచ్చి పుష్కరకాలం గడుస్తున్న గ్రామసభల నిర్వహణలో పంచాయతీరాజ్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని అనడానికి ఈ గ్రామసభల రికార్డులను మొక్కుబడిగారాస్తూ తూతు మంత్రంగా అధికారులు ప్రజా ప్రతినిధులు ఒక్కటై సభలు నడిపిస్తున్నారని గ్రామసభల తీర్మానం లేని దే కేంద్ర రాష్ట్ర జిల్లా మండల పరిషత్ తో పాటు గ్రామపంచాయతీ సేకరించిన నిధులు తో జరిగే గ్రామపంచాయతీలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి వీల్లేదని రాజ్యాంగం చెబుతున్న అధికారులు నియమాలను తుంగలో తొక్కుతున్నారని రాజ్యాంగం ఓటర్లకు ఒక ఎంపీ ఒక ఎమ్మెల్యే లాగా గ్రామపంచాయతీలో సభ్యునిగా అవకాశం కల్పించి తన గ్రామం కోసం గ్రామ సభలో చర్చించే అవకాశం కల్పించిందని అధికారులు నాయకులు ఒక్కటై గ్రామసభలను విస్మరించినట్లయితే గ్రామసభ సభ్యు లే పూనుకొని తమ గ్రామసభ సక్రమ నిర్వహణకు తద్వారా పారదర్శకత జవాబుదారితనం పెంచి అవినీతిని దూరం చేసి తమ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లను కోరారు.

# నేడు విద్యుత్ కోత

**సీతానగరం సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** శుక్రవారం 11కేవీ ఫీడర్ నందు చెట్లు కొమ్మలు తొలగించు కారణం చేత ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ కోత ఉంటుందని ఎలక్ట్రికల్ ఏఈ పి శశి భూషణరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సీతనగరం సబ్ స్టేషన్ పరిధిలో సీతానగరం, పెదబోగిల, బుడ్డిపేట, బల్లకృష్ణాపురం, బగ్గందొరా వలస, గెడ్డలుప్పి, కొత్తవలస, బూర్జ సబ్ స్టేషన్ పరిధిలో బూర్జ, కృష్ణారాయ పురం, పెదంకాలం, చిన అంకలాం, సుమిత్రపురం, కామందొరవలస, గ్రామాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయము కలదని వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతూ పత్రిక ప్రకటన విడుదల చేశారు.

# మండల కేంద్రానికే వీఆర్వో ఉండరా!!?

## ఇన్‌ఛార్జిలతోనే తంతురొప్పుతున్న రెవెన్యూ శాఖ

## ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 18 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రానికే విఆర్ఓ లేరంటే అతిశయోక్తి కాదు. గుమ్మలక్ష్మీపురం మండలంలో 27 పంచాయతీలు ఉన్నాయి. అందులో 24 సచివాలయాలు మాత్రమే ఉన్నాయి. అయితే 24 గ్రామ సచివాలయాల్లో 21 మంది గ్రామ రెవెన్యూ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. మండలంలో జర్న, దుడ్డు కల్ను, గొయ్యి పాక గ్రామ సచివాలయాలకు గ్రామ రెవెన్యూ అధికారులు లేరు. ఈ మేరకు ఆయా గ్రామ సచివాలయాల్లో ప్రజలు రెవెన్యూ సేవలు అందుబాటులో ఉండటం లేదని ఆయా గ్రామ సచివాలయ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గుమ్మడికాయ పురం మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్వో కె. భాస్కరరావు తన ఆరోగ్య రీత్యా విధులు నిర్వహించలేనని ఉన్నతాధికారులకు విఆర్ఎస్ దరఖాస్తును ఇచ్చి ఉన్నారు. ఈయన గత రెండు నెలల క్రితం విఆర్ఎస్ దరఖాస్తు చేసినప్పటికీ పున్నతాకారులు చర్యలు తీసుకోలేదని ఈ మేరకు గుమ్మలక్ష్మీపురం పంచాయతీ ప్రజలకు రెవెన్యూ సేవలు సక్రమంగా అందడం లేదని వాపోతు న్నారు. మరి మండల కేంద్రానికి రెవెన్యూ సేవలు సక్రమంగా అందకపోతే ఎలా అని పంచాయతీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుమ్మలక్ష్మీపురం పంచాయతీకి శాశ్వత ప్రాతిపదికన వీఆర్వోను నియమించి ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# విశాఖ ఎంపీ భరత్‌ని కలిసిన టీడీపీ నాయకులు



**లక్కవరపు కోట, సెప్టెంబర్18 (మేజర్ న్యూస్) :** ఎస్ కోట నియోజకవర్గం లోని వివిధ మండలాల నాయకులు కొత్తగా నామినేటెడ్ పదవులు పొందిన వారు గురువారం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పల రాంప్రసాద్ ఆధ్వర్యంలో విశాఖ ఎంపి మెతుకుమిల్లి శ్రీ భరత్ ని విశాఖపట్నంలో మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా నియోజకవర్గం అభివృద్ధి కి తొడ్పాటు అందించడం తో పాటు నామినేట్ పదవుల విషయం లో చొరవ చూపి నియోజకవర్గం లో ఎక్కువ మందికి పదవులు రావడానికి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఈ కార్యక్రమం లో దాసరి సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ గా పొట్నూరు వెంకట రత్నాజీ పి ఏ సి ఎస్ ఛైర్మన్ కోళ్ల శ్రీను లు ఎన్నుకోవడం సందర్భంగా కొత్త వలస లో నిర్వహించే ఆత్మీయ సమావేశంకి విచ్చేయ వలసింది గా ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఛైర్మన్‌లు రత్నాజీ కోళ్ల శ్రీను ఇతర నాయకులు పాల్గొన్నారు

# సీఎం, డిప్యూటీ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు

## వీడియో వైరల్ చేసిన బూపాలరాజపురం సర్పంచ్

## పెదమానాపురం స్టేషన్లో ఫిర్యాదు



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండలంలో బూపాల రాజపురం సర్పంచ్ నేరడబిల్లి గురునాయుడుపై గురువారం జనసేన నాయకులు పెదమానాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వ్యక్తిత్వ హేళన చేస్తూ, పంచాయతీరాజ్ శాఖకు చెందిన నిధులు అక్రమార్గంకు గురయ్యాయని, సాక్ష్యాధారాలులేని నిందలు వేస్తూ, పైశాచిక ఆనందం పొందుతూ, కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు సైతం హేళన చేస్తూ, ఆంధ్ర రాష్ట్ర ప్రజలను ఆందోళన గురయ్యేటట్లు ఒక సెల్ఫీ వీడియో ని వైరల్ చేయడం జరిగిందని, కావున సదరు సర్పంచ్ పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పదాల అరుణ, జిల్లా కార్యనిర్వాహ కమిటీ సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు మునకాల జగన్, నీటి వినియోగదారుల సంఘం ప్రాజెక్ట్ కమిటీ డైరెక్టర్, జనసేన పార్టీ నాయకులు తాళ్లపూడి త్రివేది, గేదెల చంద్రశేఖర్ ఫిర్యాదు పత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు



**చీపురుపల్లి సెప్టెంబర్ 18 సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలోని ఆంజనేయపురం హడ్కో కాలనీలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పాల్గొన్నారు. విశ్వ కర్మ జయంతి నిర్వాహకులు విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వకర్మ జయంతి ఉత్సవ నిర్వాహకులు చక్రధర్, భాస్కరరావు, రామకృష్ణ, పట్టణ వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, హడ్కో కాలనీ గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామస్వామి వారికి భక్తిశ్రద్ధలతో పట్టుపవిత్రాలు సమర్పణ



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో పవిత్రోత్సవాలు గురువారం కొనసాగాయి. మూడోరోజు ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి సన్నిధిలో విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, అష్టకళశ స్నపన మహోత్సవం తదితర కార్యక్రమాలు వైభవంగా జరిపించారు. పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీరంగం నుంచి తీసుకొచ్చిన పట్టుపవిత్రాలతో స్వామి వారి ఆలయం చుట్టూ అర్చక స్వాములు ఘనంగా ప్రదక్షిణ గావించారు. అనంతరం శ్రీ సీతారామలక్ష్మణుల వారికి భక్తిశ్రద్ధలతో పట్టుపవిత్రాలను అలంకరించారు. పవిత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం యాగశాలలో పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిస్తామని అర్చక స్వాములు తెలిపారు. అనంతరం శాంతికల్యాణం, శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం జరిపిస్తామని పేర్కొన్నారు. దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అర్చక స్వాములు సాయిరామాచార్యులు, నరసింహాచార్యులు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురంలో విశ్వకర్మ జయంతి వేడుకలు



**భోగాపురం, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** భోగాపురం మండల కేంద్రంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మార్కెట్ కూడలి వద్ద మెకానిక్ గ్యారేజ్ లో నిర్వహించిన ఈ పూజలు కామాక్షి విశ్వబ్రాహ్మణ సహకార సంఘం అధ్యక్షులు పోలవరపు ప్రకాష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ప్రపంచానికి సృష్టికర్త, శిల్పకళా నిపుణుడు, వాస్తు శాస్త్ర పితామహుడిగా గౌరవింపబడే విశ్వకర్మ మహర్షి స్ఫూర్తి మనందరికీ మార్గదర్శమని ప్రకాష్ అన్నారు. స్ చిత్రపటానికి పుష్పమాలలు వేసి మండపారాధన నిర్వహించారు. ప్రతి ఒక్క కుటుంబంలో సుఖ సంతోషాలతో, ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాపాక. సత్తిబాబు, కార్యదర్శి కదంబ శ్రీరామ్ మూర్తి, కోశాధికారి కుప్పిలి. శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి అమలాపురం బాబురావు, కుప్పిలి.రమణ కొచ్చర్ల. అప్పారావు, పెనుమెచ్చి.రాంబ్రహ్మం, కాకినాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కూటమి సర్కార్ వెనక్కి తీసుకోకపోతే క్షేత్రస్థాయిలో ఉద్యమిస్తాం



**శిల్లా కరుణాకర్ రెడ్డి**

తగరపువలస సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ : జీవీఎంసీ 2వ వార్డు వైసీపీ ఇంచార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం, యువత భవిష్యత్తు కోసం మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మించడానికి అన్ని విధాల సన్నాహాలు చేయడం జరిగిందని, అందులో ఐదు కాలేజీలు పనులు పూర్తి చేసుకుని క్లాసులు మొదల వడం కూడా జరిగిందని ఈ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వారికి కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులో తీసుకురావాలని, ప్రవేట్ హాస్పిటల్స్ దోపిడీకి బలి కాకూడదని మంచి ఉద్దేశంతో, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండాలన్న ఆలోచనతో గతంలో ఎన్నడూ లేనివిధంగా వైద్యం పట్ల ఒక విప్లవాత్మకమైన మార్పు కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరితపించిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే ఆరోగ్యశ్రీ సుమారు 2500 కోట్ల రూపాయల బిల్లులు చెల్లించక. ఆరోగ్యశ్రీ పూర్తిగా నిలిపివేశారని. గత ప్రభుత్వం ప్రజల కోసం ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నిర్మిస్తే, ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెడికల్ విద్యార్థులను మోసంచేసి, మెడికల్ కాలేజీలను ప్రవేట్ పరం చేస్తే రాష్ట్ర చరిత్రలో చంద్రబాబు నాయుడు చరిత్రహీనుడిగా మిగిలిపోతారని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం ప్రవేట్ పరం అనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాలోను, అన్ని నియోజకవర్గాల్లోను నిరసనలు, బందులు, మానవహారాలు, రాస్తారోకోలు వంటి అన్ని రకాల నిరసనలు చేసి మన రాష్ట్రంలో ఉండే మెడికల్ విద్యార్థులకు అండగా ఉంటూ, రాష్ట్ర వనరులైన మెడికల్ కాలేజీ లను కూడా కాపాడుకుంటామని స్పష్టం చేశారు.

# అదానీ గంగవరం పోర్ట్‌లో ఘనంగా విశ్వకర్మ పూజ



విశాఖపట్నం: సెప్టెంబర్ 18 : భారతదేశంలోని అత్యంత లోతైన మరియు ఆధునిక ఓడరేవులలో ఒకటైన అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ ఈరోజు భక్తి మరియు ఉత్సాహంతో విశ్వకర్మ పూజను జరుపుకుంది, దైవిక ఇంజనీర్ మరియు హస్తకళాకారుడిగా గౌరవించబడే విశ్వకర్మకు నివాళు లర్పించింది. ఈ కార్యక్రమం ఉద్యోగులు మరియు కార్యాచరణ బృందాలను ఒకచోట చేర్చింది, సాంప్రదాయ విలువల పట్ల ఐక్యత మరియు గౌరవాన్ని బలోపేతం చేసింది. ఈ శుభ సందర్భంగా, AGPL 24 గంటల్లోనే అత్యధికంగా 48,271 MT RINLను పంపడం ద్వారా ఒక ముఖ్యమైన కార్యాచరణ మైలురాయిని సాధించింది, ఇది రోడ్, రేక్ మరియు కన్వేయర్ అనే అన్ని మోడ్‌లను ఉపయోగించుకుంది. ఈ విజయం %ూ+ూ% యొక్క సామర్థ్యం, శ్రేష్ఠత మరియు కస్టమర్ సేవ పట్ల అచంచలమైన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ యాజమాన్యం మాట్లాడుతూ, "సంప్రదాయాన్ని మరియు పురోగతిని సమన్వయం చేయడంలో, ఆధునిక పద్ధతులను స్వీకరించేటప్పుడు జట్టుకృషి మరియు కృతజ్ఞత యొక్క ప్రధాన విలువలను కొనసాగించడంలో AGPL నమ్మకాన్ని ఈ వేడుక ప్రదర్శిస్తుంది. ఈ పోర్ట్ "ది మారిటైమ్ గేట్‌వే ఆఫ్ ది ఈస్ట్"గా దాని సాంస్కృతిక వారసత్వంలో లోతుగా పాతుకుపోయిన వినూత్నమైన, స్థిరమైన భవిష్యత్తును నిర్మిస్తూనే ఉంది" అని అన్నారు.

# పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

**ఆనందపురం సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ :** స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పోస్టల్ డిపార్ట్మెంట్ నార్త్ సబ్ డివిజన్ అధికారి జి జగదీశ్వరరావు ఆధ్వర్యంలో గొట్టిపల్లి బ్రాంచ్ ఆఫీస్ సౌజన్యంతో పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ ని నిర్వహించారు. ఈ సందర్భంగా నుక్కడ్ నాటక్ అను కార్యక్రమం జరిపి గ్రామ ప్రజలు, జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, రెడ్డిపల్లి సబ్ ఆఫీస్ పరిధిలోగల పోస్టల్ సిబ్బందితో గ్రామాల్లో అన్ని వీధుల్లో పరిశుభ్రత పై నినాదాలు అందించి అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ అధికారి జగదీశ్వరరావు గ్రామస్తులకు, విద్యార్థులకు పోస్టల్ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి పి ఎం నూర్జహాన్, ఏ బి పి యం డబ్బీరు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కోరాడ వెంకట




నరసింహనాయుడు ( వెంకట్రావు), ఇంచార్జ్ హెచ్ఎం వి శ్రీనివాసరావు, విలేజ్ పోలీస్ రామలక్ష్మి, శ్రీ సత్య సాయి ఆదర్శ గ్రామం కోఆర్డినేటర్ డబ్బీరు విజయకుమార్, కో- కన్వీనర్ డి పి రాజు, రెడ్డిపల్లి సబ్ ఆఫీస్ పరిధిలో గల బీపీఎం లు, ఏ బి పి ఎం లు పాల్గొన్నారు.

# నేడు 3, 5, 8 జోన్ల పరిధిలో తాగునీటికి అంతరాయం

విశాఖపట్నం, సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ రైవాడ మంచినీటి సరఫరా పదకం ద్వారా నరవ నుండి టి.ఎస్.ఆర్.కు వచ్చు మంచి నీటి సరఫరా జరుగు ప్రధాన పీ డబుల్యూ పంపు హౌస్ నందు ఏడీబీ పదకం నిరంతర నీటి సరఫరా విభాగంలో భాగంగా మోటార్ సెక్షన్ల అనుసంధానం చేయి నిమిత్తం నేడు అనగా శుక్రవారం సెప్టెంబర్ 19న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 06 గంటల వరకు తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వహక ఇంజనీరు మురళీకృష్ణ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జోన్-8 లో గల శ్రీరామనగర్, శ్రీనుబాబునగర్, అజంత పార్క్, టైలర్స్ కాలనీ, ఉడా కాలనీ, పవర్ ఆఫీస్ ఎదురుగా, ఆర్.ఆర్.వి.పురం రజక కాలనీ తదితర ప్రాంతాలు, జోన్-5 లో గల మర్రిపాలెం, జ్యోతినగర్, మహారాణి వీధి, బాపూజీ నగర్, మాధవధార వుడాలేఅవుట్. మాధవధార, కళింగ నగర్, ఎన్.జి.జి.ఓస్ కాలనీ, పట్టాబి రెడ్డి తోట, సూర్య నగర్, సిద్ధార్థ నగర్, తుమ్మడిపాలెం, సుభాస్ నగర్, భవాని గార్డెన్, కరాస, మర్రిపాలెం వుడా లేఅవుట్, శాంతి నగర్, సంజీవయ్య నగర్, సాయి నగర్, హుస్సేన్ నగర్, మురళి నగర్, గాంధీ నగర్, మహత్ కాలనీ, రాజీవ నగర్, కళింగ నగర్, సింగరాయి మెట్ట, బర్మా కాలనీ, ఆర్.పి పేట, గవర కంచరపాలెం, దయానంద నగర్, కస్తూరి నగర్-1, శాంతి నగర్-1,2, సంజీవయ్య నగర్ హిల్ ఏరియా బాపూజీ నగర్-1.2. అంబేద్కర్ ఎస్టేట్, సురేష్ రామ్ నగర్, పెద్దకొత్తూరుహిల్ ఏరియా, డౌన్ ఏరియా, రాంజీఎస్టేట్ డౌన్ ఏరియా, తిక్కవానిపాలెం, కాలనీ, జయప్రకాష్ నగర్, కప్పరాడ-1,2 ఇందిరానగర్-4,5, మహాత్మాగాంధీ నగర్, జవహర్లాల్ నగర్, ఎ.యస్.ఆర్. నగర్, శ్రీనివాస నగర్, పోలీస్ క్వాటర్స్, పలనాటి కాలనీ, గోకుల్ నగర్, గొల్ల కంచరపాలెం, దుర్గ నగర్, అబిద్ నగర్, పోస్ట్ ఆఫీస్ ఏరియా, గోలీలా పాలెం, శ్రీనివాస నగర్, నందగిరి నగర్, చెక్కుడు రాయ బిల్డింగ్ ఏరియా, దాడి రామ్మూర్తి కళ్యాణ మండపం, రామచంద్రా నగర్, పెద్దూరు, ఏంటీసీ పాలెం తదితర ప్రాంతాలు, జోన్-3 లో గల డాక్టర్స్ కాలనీ, ఎ.పి.ఎస్.ఇ.బి. కాలనీ, ఎం.ఎం.టి.సి. కాలనీ, అంబేద్కర్. నగర్, ఇందిరాగాంధీ బొమ్మ లైన్, చైతన్య నగర్, కనకమ్మ టెంపుల్ ఏరియా, కెప్టెన్లైన్స్ గాంధీ నగర్ ఏరియా, శారదా స్కూల్ లైన్, ఓల్డ్ కోపరేటివ్ బ్యాంకు లైన్ క్రాంతి నగర్, ఎన్.హెచ్-16 రోడ్డు ఏరియా, రామకృష్ణ నగర్, 80 ఫీట్ రోడ్ ఏరియా, ఎన్.జి.జి.ఓఎస్ కాలనీ, చిన్నూరు, మంగళ వీది, లలిత నగర్ తదితర ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. కావున ప్రజలకు తాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ మంచినీటి సరఫరా విభాగము, జివిఎంసి వారికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమీషనరు తరపున కోరుచున్నాము.



# దుర్గాదేవి నవరాత్రి ఉత్సవ రాట

పెద గంట్యాడ: జీవీఎంసీ 76 వార్డు శ్రీ గణేష్ దుర్గా యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు 10వ వార్షికోత్సవ వేడుకల లో భాగంగా ఉత్సవరాట కార్య క్రమాన్ని బీజేఆర్ కాలనీ పాత స్టీల్ ప్లాంట్ హాస్పిటల్ వద్ద నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక బీజేపీ నాయకులు కరణంరెడ్డి నర్సింగరావు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గత 9 ఏళ్లుగా ఈ ప్రాంతంలో యువకులు, మహిళలు అందరూ ముందుకు వచ్చి శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. 22 వ తేదీ నుండి 4 వ తేదీ వరకు 11 రోజుకు ఈ ఉత్సవాలు జరుగుతాయని ఉత్సవం కమిటీ సభ్యులు తెలిపారు. కార్య క్రమంలో కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు తది తరులు పాల్గొన్నారు.

# ఉక్కు ఉద్యోగే అక్రమ నిర్మాణదారుడు

**ఉక్కు ఉద్యోగి పై ఫిర్యాదులు**



సదరు ఉక్కు ఉద్యోగి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనం

అగనంపూడి, గాజువాక, సెప్టెంబర్ 18. అగనంపూడి అర్ హెచ్ కొలనీ కొండయ్యవలస గ్రామస్తుడు, ఉక్కు ఉద్యోగి అయిన ఆయన పేరు మారు మ్రోగుతుంది. అసలు విషయం ఏమంటే, ఎక్కడి సంపాదనో ఎవరికి తెలియదు. ఇతని డబ్బు పంపకాలు చూసే వారికే కాదు పుచ్చుకున్న వారికి కూడా అంతు చిక్కడం లేదు. ఈయన 85 వ వార్డులో జగదాంబ కూడలిలో నిర్మిస్తున్న భవంతి ఆకాశహర్యంగా విరాజిల్లు తుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేట్ దిశగా అడుగులు వేయడం తో ఉక్కు ఉద్యోగులు, కార్మికులు పలు ఇబ్బందులకు లోనవుతున్నారు. కాని ఎన్నో ఏళ్ళు సర్వీసు చేసిన ఉక్కు ఉద్యోగులు చేయలేని ఖర్చులు ఆ వ్యక్తి చేయడం పట్ల స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వినాయక చవితి పండుగ సందర్భంగా ఎన్ని వినాయక పందిల్లు ఉంటే అన్నింటికీ పదివేల రూపాయలు పంపిణీ చేయడం అతనికే చెల్లింది. గ్రామ అమ్మవారి పండగలో ఇతగాని గ్యాంగ్ మందు పార్టీకి లక్ష ఇచ్చాడని మందు పుచ్చుకున్న వారే ప్రచారం చేశారు. దాంతో పండుగ లో డప్పుల మోత కంటే ఇతగాడి బాకా ఎక్కువైంది. ఒక సాధారణ ఉద్యోగి మూడు అంతస్తులు నిర్మించుకుంటే నిలిపివేసిన జి వి యం సి అధికారులు ఈ అపర కోటీశ్వరుడు అర్ధ రాత్రి అయిదో అంతస్తు స్లాబ్ వేస్తుంటే ఏం చేస్తున్నారని అగనంపూడి, పరిసర ప్రాంతాలలో చర్చ జరుగుతున్నది. ఉక్కులో ఉద్యోగం వల్ల అయితే ఇంత దర్పం చూపించే అవకాశం లేనే లేదు. దాంతో అందరూ ఒక్కటే గుస గుసలు. ఇతని వ్యవహారాలపై ఉక్కు విజిలెన్స్ ,ఆదాయ పన్ను శాఖ, అవినీతి నిరోధక శాఖ లకు పలువురు ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

## పేదల బడ్డీలను తొలగించిన అధికారులకు
# మద్యం దుకాణాల బోర్డులు కనపడలేదా?

**ఎటువంటి సమాచారం ఇవ్వకుండా బడ్డీలను తొలగించారు అంటూ నిరసన తెలిపిన చిరు వ్యాపారులు**






**మధురవాడ,సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ :** మిదిలాపురి ఉడాకాలనీ రహదారిలో తోపుడుబండ్ల వర్తకులు రోడ్డుపై బెటాయింపు వాహనాలు పోకుండా అడ్డంగా బైటయించారు. రోడ్డుకి అడ్డంగా కూర్చుని నిరసన చేస్తున్నారు. మధురవాడ సీపీఎం కార్యదర్శి రాజకుమార్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. తోపుడుబండ్ల వర్తకులు రోడ్డుపై ధర్నా, శాంతియుతంగా వాహనాలను అడ్డుకున్నారు. ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయి, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యాపారులు తమ జీవనాధారం కాపాడాలని కోరుతూ అధికారులకు వినతి చేస్తున్నారు. రోడ్ మూసివేత కారణంగా అత్యవసర సేవలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. పోలీసులు అక్కడికక్కడు వర్తకులను మాటువేసి ట్రాఫిక్ క్లియర్ చేయడానికి చర్యలు తీసుకున్నారు. కొందరు ప్రజలు ధర్నాకు వ్యాపారుల జీవితాల్లో ఉపాధి సంక్షోభంపై ఆందోళనమద్దతు ప్రకటించి, ప్రభుత్వం స్పందించాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో వ్యాపారులు విధుల్లోకి దిగారు. ట్రాఫిక్ అవరోధం కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు.అధికారులు, పోలీస్ బలగాలు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించేందుకు ప్రయత్నం చేసారు. వ్యాపారుల జీవితాల్లో ఉపాధి సంక్షోభంపై ఆందోళన వ్యక్తం చేసారు. పేదల కడుపు కొట్టి రోడ్లు పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. బడ్డీ తీసేందుకు వచ్చిన జేసీబీ పైకి ఎక్కి అడ్డం పడ్డారు. అయినా కనికరం లేకుండా బడ్డీలు పూర్తిగా నేల మట్టం చేశారని కన్నీరు మున్నీరు అయ్యారు. ఆ దారిలో రహదారికి అడ్డంగా ఉన్న మద్యం దుకాణం బోర్డ్ ను తొలగించకుండా ఉంచటం పై జీవీఎంసీ అధికారులు భారీగా ముడుపులు తీసుకోవటం వల్లే బోర్డు ను తొలగించలేక పోయారణి తీవ్ర విమర్శలు చేసారు. ముడుపులు ఇచ్చేవారికి ఒక న్యాయం పేదలపై జులుం చూపించి అధికారులు పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కన్నీరు పెట్టుకున్నారు. అధికారులు పేదల ఆకలి కేకలు గుర్తించి బడ్డీలు వెనక్కు పెట్టుకునే అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

## భీమిలి బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న సెడార్ విద్యార్థులు



భీమిలి, సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ : భీమునిపట్నం దగ్గర గొల్లలపాలెంలో ఉన్న సెడార్ పాఠశాల ఐసీఎస్సీ విద్యార్థులు సామాజిక సేవలో భాగంగా భీమిలి బీచ్ పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి భీమిలి జోనల్ కమిషనర్ వి. అయ్యప్ప నాయుడు హాజరై ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అని, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల తరహాలో భవిష్యత్తులో ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు.కార్యక్రమం మొదట విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ప్లకార్డులతో భీమిలి వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. తర్వాత బీచ్‌లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి సంచుల్లో నింపి చెత్త బుట్టల్లో వేసారు.పాఠశాల ప్రిన్సిపాల్ సి. స్వర్ణకుమారి మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే సామాజిక సేవా దృక్పథం అలవర్చుకోవడం చాలా ముఖ్యమని, దీని వల్ల బాధ్యత గల పౌరులుగా ఎదగగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన సదస్సు

**ముఖ్య అతిథిగా**
**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఏవో బషీర్**



**తగరపువలస సెప్టెంబర్ ,18 మేజర్ న్యూస్ :**భీమునిపట్నం మండలం అమనాం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ భీమునిపట్నం బ్రాంచ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలపై ప్రజలకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ ఏఓ బషీర్ హాజరయ్యారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమాలుప్రధానమంత్రి సురక్ష భీమా యోజన,జీవనజ్యోతి భీమా యోజన,అటల్ పెన్షన్ యోజన,ఈకేవైసీ,నామిని, సైబర్ క్రైమ్ లపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.జన్ ధన్ ఖాతాల నవీకరణ దిశగా చర్యలు గ్రామీణ ప్రాంతాలలో క్షేత్రస్థాయికి ఎపిజిబి సేవలు ఉంటాయని ప్రాంతీయ మేనేజర్ చిరంజీవి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ఖాతాదారులు పాటు లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్,ఏపీజీబీ భీమిలి బ్రాంచ్ మేనేజర్ ఇందిర,వెలుగు పథకం ఎపిఎమ్ నాగభూషణం,సీసీ అప్పలనారాయణ,ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది గ్రామస్తులు కంబపు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విషపూరితమౌతున్న చిల్లపేట చెరువు




తగరపువలస సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ : చిల్లపేట చెరువు దుర్వసన కు గురి కావడం కొత్తదేమి కాదు. ప్రభుత్వాలు మారిన ప్రతి సారి ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు చెరువు ను సందర్శించటం జరుగుతూనే ఉంటుంది కానీ దానికి పరిస్కారం మాత్రం జరగటం లేదు. ప్రజలు అధికారులను అడిగినప్పుడు వారు తాత్కాలిక పరిష్కారం చేస్తున్నారు. ఇదే చెల్లపేట చెరువును హైదరాబాద్ ట్యాంక్ బండ్ మాదిరిగా చేస్తామని గతంలో ప్రభుత్వాలు హామీ ఇవ్వడం జరిగింది.సుందరీకరణ నిమిత్తం గతంలో 6 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు.కానీ ఆ చెరువు యొక్క పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ చెరువుకు మాత్రం ఎటువంటి మహర్దశ పట్టలేదు. చెరువు లోనికి వచ్చే వ్యర్థాలు వల్ల చెరువు పూర్తిగా దుర్వాసన రావడం చెందుతుంది. చెరువు పక్కాగా వెళ్లే రోడ్డు ప్రయాణికులు చాలా ఇబ్బంది కి గురికావస్తున్నారు. చెరువు లో ఉన్న మత్స్య సంపద పూర్తి గా నాశనం అవ్వుతుంది. చెరువు కు చుట్టూ పక్కల ఉన్న చాలామంది ప్రజలు నివసిస్తున్నారు. దీని వలన ప్రజలకు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. దీనిని గమనించిన జీవీఎంసీ శానిటేషన్ అధికారి సూరిబాబు ఆయిల్ బాల్స్ వేయించారు. ఇది తాత్కాలిక పరిష్కారమే అని ప్రజలు పూర్తి పరిష్కారం చెయ్యాలని కోరుతున్నారు. ఈ కూటమి ప్రభుత్వంలోనైనా చిల్లపేట చెరువుకు అవసరమైన నిధులు విడుదల చేసి చెరువును సుంద్రీకరణగా మారుస్తారని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా దుర్గా నవరాత్రుల
# పందిరి రాట

**ఇంచార్జ్ బుడుమూరి గోవింద్**



ఆరిలోవ, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 9వ వార్డు సింహగిరి కాలనీలో దేవీ నవరాత్రుల సందర్భంగా పందిరాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా 9 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బుడుమూరి గోవింద్ పాల్గొని ఆయన చేతులు మీదుగా అమ్మవారి పందిరిరాట ను వేశారు. అనంతరం ప్రసాదాన్ని అందరికీ పంచిపెట్టారు. అనుగుపల్లి శంకర్ సంపంగి సురేష్. రాయి అప్పలరాజు కిషోర్ హరి సాయి శివ. రాజు చిన్నబాబు. పాపారావు, అప్పారావు, నరేష్ మూర్తి, ప్రసాద్, విగ్నేశ్వర యూత్ పాల్గొన్నారు.

## జీవీఎంసీలో 21 మందికి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి

**విశాఖపట్నం సెప్టెంబర్ 18మేజర్ న్యూస్ :** సీనియర్ అసిస్టెంట్లు గా పదోన్నతి పొందిన ఉద్యోగులు తమ బాధ్యతలను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొ న్నారు. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాల యంలోని ఆయన ఛాంబర్ లో జీవీఎంసీలో జూనియర్ అసిస్టెంట్లు గా విధులు నిర్వహి స్తున్న 21 మందికి సీనియర్ అసిస్టెం ట్లుగా పదోన్నతి ఉత్తరువులను అందిం చారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లా డుతూ సీనియర్ అసిస్టెంట్లు గా పదోన్నతి పొందిన వారు తమ బాధ్యతలను మరింత సమర్ధవంతంగా విధుల పట్ల అంకిత భావంతో పని చేయాలని, బాధ్యతను విస్మ రించకుండా తెలియని విషయాలను అధి కారుల నుండి సూచనలు సలహాలు తీసు కొని విధులు నిర్వహిస్తూ జీవీఎంసీకి మరిం త పేరు ప్రతిష్టలు తేవాలని ఆదేశించారు. తదుపరి పదోన్నతి పొందిన ఉద్యోగులు సీని యర్ అసిస్టెంట్లుగా పదోన్నతి ఉత్తర్వులను అందించినందుకు నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు, కమిషనర్ కేతన్ గార్గ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి. రమణ మూర్తి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అప్పలనా యుడు, జీవీఎంసీ పర్యవేక్షకులు సన్యాసిరా వు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తగరపువలస మెయిన్ రోడ్డు ఆక్రమణలు తొలిగించిన జె డ్ సి ఒ



**తగరపువలస సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ :** తగర పువలస మెయిన్ రోడ్డు కు ఇరువైపులా చిరు వ్యాపారం చేసుకునే అందుకు చాలా వరకు రోడ్డు ను ఆక్రమిం చారు. దాని వలన ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. కాబ్బటి ఆ ఆక్రమణలు తొలగింపు నకు జెడ్ సి ఒ మ్మి అయ్యప్ప నాయుడు, పట్టణ ప్రణాళిక విభాగం ఎ సి పి రామకృష్ణ అధ్వర్యంలో ఆక్రమణలు తొలగించారు.

# ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధం చేయండి

**ఇంటర్మీడియట్ విద్య డివిఇఓ సురేష్ కుమార్ ఆదేశం**




**కొత్తూరు, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు పోటీ పరీక్షలు వెళ్లేందుకు సిద్ధం చేయాలని డివిఇఓ ఆర్ సురేష్ కుమార్ స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులను ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపిఇఎపి సెట్, జె ఇ ఇ, నీట్,వంటి ప్రత్యేక పరీక్షలకు తగిన శిక్షణ ఇచ్చి విద్యార్థులను సన్నద్ధం చేసే దిశగా పనిచేలన్నారు. కళాశాల పరిసరాలు, నిర్వహణ,అధ్యాపకుల బోధనా సామర్థ్యంను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ముఖ్యంగా విద్యార్థులు క్రమశిక్షణ నిసితంగా పరిశీలించారు. కళాశాల నిర్వహణ బోధన సామర్థ్యం పై అధ్యాపకులకు తగిన సూచనలు సలహాలు చేశారు.విద్యార్థులు అభిరుచి ని బట్టి బోధన సామర్థ్యం పెంపోందించాలని అయనన్నారు. కళాశాల ప్రిన్సిపాలి ధనుంజయరావు అధ్యాపకులు సిబ్బంది ఉన్నారు. కళాశాల నిర్వహణ పై ప్రిన్సిపాల్ , సిబ్బందిని అభినందించారు.

# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:** రాగోలు 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలో గల 11కేవీ రాగోలు, కొత్త రోడ్డు, తోటాడ గ్రామ పరిధిలో చెట్టుకొమ్మలు తొలగించుట, విద్యుత్ లైన్స్ నిర్వహణ వలన శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పనుల వలన శ్రీకాకుళం మండల పరిధిలో గల రాగోలు, ఆమదాలవలస మండలంలో కొత్త రోడ్డు, అక్కివరం, తోటాడ దూసి తదితర గ్రామాలకు శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# పలాస మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

**- మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను కోరిన ఎమ్మెల్యే శిరీష**

**- మౌలిక వసతులు,బీటీ రోడ్ల కనెక్టివిటీకి రూ. 10 కోట్లకు ప్రతిపాదనలు.**

**- తాగునీటి సమస్య పరిష్కారానికి వాటర్ ట్యాంకుల నిర్మాణానికి రూ. 1.5 కోట్లు.**

**పలాస, సెప్టెంబరు 18, మేజర్న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు అసెంబ్లీ సమావేశం విరామ సమయంలో ఆయన ఛాంబర్ లో ఎమ్మెల్యే శిరీష గురువారం భేటీ అయ్యారు.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పించేందుకు,నెహ్రూ పార్క్ బ్యూటిఫికేషన్, సీసీ రోడ్లు,మురుగు కాలువల నిర్మాణం,బీటీ రోడ్లకు కనెక్టివిటీ తదితర అంశాలను ప్రస్తావించారు.ఇందుకుగాను రూ. 10 కోట్ల నిధులు మంజూరు చేయాలని విన్నవిస్తూ ప్రతిపాదనలను ఆయనకు అందజేశారు. అలాగే జంట పట్టణాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ఉద్దానం రక్షిత మంచినీటి పథకం నుంచి 5 ఎమ్మెల్టీ వాటర్ ను మున్సిపల్ ప్రజలకు కేటాయించారని,అయితే ప్రస్తుతమున్న పైప్ లైన్ల సాయంతో 1.5 ఎమ్మెల్టీ వాటర్ మాత్రమే తీసుకోగలుగుతున్నామని,ఈ నేపథ్యంలో పలు ప్రాంతాలకు తాగునీటి సరఫరా పూర్తిస్థాయిలో జరగడంలేదని ఇక్కడి ప్రజల కష్టాలను ఆయనకు వివరించారు. ఇందుకుగాను సూది కొండ తదితర ప్రాంతాల్లో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను, పైపు లైన్లను అమృత్ 2.0 నిధులు ద్వారా నిర్మించాల్సి ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.మున్సిపల్ శాఖ అధికారులు రూ. 1.5 కోట్లతో అంచనాలు తయారు చేశారని,ఆ ప్రతిపాదనను మంత్రి నారాయణకు అందజేశారు.ఈ సమస్యలను పరిష్కరించాలని మంత్రిని అభ్యర్థించారు. అయితే ఈ అంశంపై మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారు.



# నేటితో ముగియనున్న విశ్వకర్మ పూజలు

**విశ్వబ్రాహ్మణులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**



**కొత్తూరు, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:** మండల కేంద్రమైన కొత్తూరు, స్థానిక వెంకటేశ్వర కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్న విశ్వకర్మ జయంతి ఉత్సవాలు నేటితో ముగియ నున్నాయి. కంచి కామాక్షి స్వర్ణకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న మూడు రోజులు విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు , హెూమాలు నిర్వహించారు. రెండవ రోజు తూరుబాటి వర ప్రసాదరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.విశ్వమానవాలి, భవిష్యత్తు వానిని ముందే ప్రపంచానికి చాటి చెప్పిన విశ్వకర్ముడు వీర బ్రమ్మేంద్ర స్వామి జయంతి ఉత్సవాలు గత కొన్ని సంవత్సరాలు నిర్వహిస్తున్న సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ ఏడాది కూడ నిర్వహించడం ఆనవాయితీగ వచ్చింది. బుధవారం వీరబ్రమ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించి నిత్య పూజలు, కుంకుమ పూజలు చేశారు. స్వామివారిని వివిధ వర్గాల ప్రజా నీకం స్వామివారిని దర్శించుకొన్నారు.

# మెట్టూరులో ఆయిల్ పామ్ సాగు పై అవగాహన



**కొత్తూరు, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్:** పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సూచనలు మేరకు కొత్తూరు మండలం మెట్టూరు లో దేశం నేత గెడ్డవలస కమలాకరరావు ఆధ్వర్యంలో పామ్ ఆయిల్ సాగు పై వ్యవసాయ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.హార్టికల్చర్ ఆఫీసర్ మంగమ్మ ఆయిల్ పామ్ సాగువలన రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆమె వివరించారు. వాణిజ్య పంట అయిన ఆయిల్ పామ్ కు మార్కెట్ లో మంచి గిరాకీ ఉందని , రైతులు ఆయిల్ పామ్ వేసి అధిక ఆదాయం పొందవచ్చునని అన్నారు.ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలు తెలిపారు.సాగు కొరకు ఇచ్చే సబ్సడీలు ,పంట వలన ఇచ్చే ప్రయోజనాలు మరియు డ్రిప్ సబ్సిడీలు గూర్చి సమావేశం లో వివరించారు.కంపెనీ మేనేజర్ జి వీరబాబు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేస్తామని ముందుకు వచ్చే రైతాంగానికి 100 శాతం సబ్సిడీ పై పామ్ మొక్కలు సరఫరా చేస్తామని తెలిపారు.ఇవి కాకుండా కంపెనీ నుండి ఇచ్చే సర్వీస్ లు గూర్చి తెలిపారు. సమావేశం లో ఆర్ యస్ కె సిబ్బంది దివాకర్

# స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అవగాహన ర్యాలీ..

**నరసన్నపేట, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్:** నరసన్నపేట మండలం తామరపల్లి, మడపాం గ్రామాలలో స్వస్త్ నారీ సుశక్త్ పరివార్ అభియాన్ అవగాహన ర్యాలీ, వైద్య శిబిరాలు నిర్వహించారు. మాకి వలస పిహెచ్సి వైద్యులు ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్తహీనత వల ఏర్పడే నష్టాలు దీనికి అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మహిళా ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలో భాగంగా ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మాకివలస పిహెచ్సి వైద్యశాల వైద్యులు శిరీష, విజయ్ కుమార్, ఆయుష్ వైద్యురాలు సీతామహాలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.





# విద్యుత్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు



**పలాస, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్:** విద్యుత్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జి.పి.ఎఫ్,సి.పి.ఎఫ్ సాధన సమితి ఉద్యోగులు పలాస లో గల విద్యుత్ కార్యాలయం వద్ద గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. 1999 నుంచి 2004లో ఉద్యోగంలో చేరిన ఉద్యోగులు అందరికి జిపిఎఫ్, ఇపిఎఫ్ తో పాటు పాతపెన్షన్ విదానం అన్ని శాఖల ఉద్యోగులకు అమలు చేస్తున్నప్పటికి విద్యుత్ శాఖ ఉద్యోగులను విస్మరించి ఈ విధానం నుంచి దూరం చేయడం సరికాదని,అందరి ఉద్యోగులు మాదిరిగా ప్రభుత్వం విద్యుత్ ఉ ద్యోగులకు కూడా పాత పెన్షన్ విధానం అమలు చేస్తు, జిపిఎఫ్, ఇపిఎఫ్ అందించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో జెఎఓ ఎన్.అప్పికొండ, సీనియర్ అసిస్టెంట్లు శేఖర్, వి.ధనరాజు,సిహెచ్.శ్రీధర్, కె.తేజేశ్వర రావు,ఎన్.భాస్కరరావు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలో చోడపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ వారి ఆదేశాలమేరకు అర్హులందరికీ పౌహారసరఫరాల సరుకులు పంపిణీ చేయాలి అనే ఆలోచనతో నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులు ను లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ గండి బోయిన భాను వెంకట్ టీడీపీ గ్రామ అధ్యక్షులు కర్రి వెంకటరమణ , జనసేన గ్రామ అధ్యక్షులు వడిశల సన్యాసినాయుడు,చేతులమీదుగా పంపిణీ చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కాకి నూకరాజు అల్లు దేవుడువడిశిల సురేష్, ఈశ్వరరావు,నాగేష్ బత్తిన రమణ , అనుసూరి రమణ కర్రి బుజ్జి, పట్నాల రాజు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పటల్లో చికిత్స పొందుతున్న కార్మికనే పరామర్శ



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** కనకదుర్గ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు ) అనుబంధం అచ్చుతాపురం టు తంతడి స్టాండు కార్మికుడు గొర్ల గోవింద్ యూనిఫార్ట్స్ కంపెనీ కార్మికులు తీసుకురావడానికి అచ్చుతాపురం జంక్షన్ నుంచి అయితే ట్రాఫిక్ ఎక్కువగా ఉన్నదని మడుతూరు నుంచి కొత్తగా వేసిన రోడ్డు దగ్గరగా ఉంటుందని వెళ్తున్న మార్గ మధ్యలో స్పీడ్ బ్రేకర్ దాటుతున్న తరుణంలో ఆటో బోల్తా కొట్టడంతో ప్రమాదం జరిగింది ఉషాప్రియం హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఆటో కార్మికుడు జి గోవింద్ ని పరామర్శిస్తున్న సిఐటియు మండల కన్వీనర్ కే సోమునాయుడు మండల కాపు సంఘం అధ్యక్షులు జి రామకృష్ణ ప్రభుత్వం మరిగ్రైన వైద్యం అందించాలని కోరారు.

## జాతీయ యోగా పోటీలలో రజత పతకం సాధించిన శ్రీ ప్రకాష్ విద్యార్థి దేవాన్ష్ నాయుడు



**పాయకరావుపేట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు 9 వ తరగతి చదువుతున్న బండారు దేవాన్ష్ నాయుడు జాతీయ స్థాయి అండర్ -17 వ్యక్తిగత యోగా పోటీలలో ద్వితీయ స్థానం లో నిలిచి రజత పతకం సాధించాడని శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు.ఈ నెల 13 నుండి 16 వరకు హర్యానా రాష్ట్రం కర్నాల్ పట్టణం లో జరిగిన జాతీయ స్థాయి యోగా పోటీలలో తమ విద్యార్థి రజత పతకం సాధించడం గర్వకారణమని ఆయన తెలిపారు.జాతీయ స్థాయిలో యోగా లో ప్రతిభ కనబరిచిన దేవాన్ష్ నాయుడును విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె నరసింహారావు,వైస్ ప్రిన్సిపల్ ఎమ్. అపర్ణ,యోగా గురువు సురేష్ తదితరులు అభినందించారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం



**పాయకరావుపేట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండల కాంప్లెక్స్ ఆవరణంలో మండల తహసిల్దార్ మహేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్,టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్మ,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు,తోట నగేష్,పెదిరెడ్డి చిట్టిబాబు,పెదిరెడ్డి శ్రీను,గొర్రెల రాజబాబు,ముజ్జురి నారాయణరావు,పల్లా విలియం కేరి,మల్లపురెడ్డి రమాకుమారి, దేవవరపు రాజబాబు,గూటురు శ్రీను,గొల్లపల్లి నాగు, నారపురెడ్డి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాలోనే దళితులకు న్యాయం జరిగింది

### కోటబొమ్మాళి ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాళ్ల గణపతి రావు

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** దళిత సామాజిక వర్గాలకు మాజీ ముఖ్యమంత్రివైఎస్.జగన్మోహన్‌రెడ్డి హయాంలోనే న్యాయం జరిగిందని వైఎస్సార్‌సీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాళ్ల గణపతి రావు అన్నారు. గురువారం శ్రీకాకుళంలో నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం విస్తృతస్థాయి సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు పి. జె. సుధాకర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ సామాజిక వర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. టిడిపి



పాలనలో ఈ సామాజిక వర్గంలో ఎటువంటి మార్పులు రావడం లేదని, కావాలనే అనగారుస్తున్నారని, ఇక సంఘాల పోరాటాలతోనే ఈ సామాజిక వర్గానికి న్యాయం జరగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎస్సీ కల్చరల్ విభాగ అధ్యక్షుడు పొన్నాడ మురళీమోహన్, కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, కురుడు సర్పంచ్ కోత చెన్నారావు, ఎం.పి.టీ.సీ చుక్క లోకేష్, పంకు రాము, బోనెల ఎల్లయ్య, దండాసి సింహాచలం, మహేష్ తదితరులు ఉన్నారు. అంతకుముందు సుధాకర్ బాబును, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముంజేటి కృష్ణమూర్తిని ఘనస్వాగతం పలికి, దృశ్యాలు కప్పి ఘనంగా సత్కరించారు.

# పోలీస్ స్టేషన్ వద్ద వైఎస్ఆర్ పార్టీ నాయకులు నిరాశన



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్య మంత్రివర్యులు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు శ్రీ పెట్ల ఉమా గణేష్ శాంతియుతంగా అబీద్ సెంటర్ వద్ద నిరాహారదీక్ష చేస్తుంటే పోలీసులు అన్యాయంగా అరెస్ట్ చేసి అచ్చుతాపురం పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చే ప్రయత్నాలు చేయ్యగా ఇక్కడ ఉన్న మండల నాయకులు భారీగా ముందుగా అచ్చుతాపురం పోలీస్ స్టేషన్ కు మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు ఆధ్వర్యంలో నాయకులు ఎంపీపీ కోన సంధ్య లచ్చన్న నాయుడు,జడ్పీటీసీ కో ఆప్షన్ నెంబర్ నిర్మాల కుమార్, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, ఫోక్స్ నెంబరు ఉమ్మడి జగన్, ఎర్రవరం సర్పంచ్ గంగిరెడ్డి రాము, మోసయ్యపేట సర్పంచ్ పైదిరాజు, మల్లవరం వైసీపీ నాయకులు రవీంద్ర, దుప్పితూరు గ్రామ వైస్ సర్పంచ్ దేశంశెట్టి ఈశ్వరరావు,మహిళలు, పాల్గొన్నారు,మాకు ఇన్ఫర్మేషన్ తెలిసిన వెంటనే మా పార్టీ వైఎస్ఆర్ కార్యకర్తలు తక్షణమే విడుదల చేయాలని మేము అందరం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మరియు 17 మెడికల్ కాలేజీలు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో కొన్ని మెడికల్ కాలేజీలు రూపుదిద్దుకున్నాయి మరికొన్ని మెడికల్ కాలేజీలు అభివృద్ధికి దగ్గరలో ఉన్నాయి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసే ఆలోచనతో జీవో తేవడంతో రద్దు చేయమని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కుట్రపూరితంగా ప్రైవేటీకరణ దిశగా ముందుకు వెళ్ళడం హాస్య స్పందనంగా ఉంది అని తీవ్రంగా ఖండిస్తూ మళ్ళీ ఈ జీవోను రద్దు చేసి ప్రభుత్వ వెనక్కి తీసుకొని గవర్నమెంట్ కాలేజీలుగా నడిపంచాలి లేకుంటే ఈ ఉద్యమాన్ని తీవ్రంగా చేస్తూ ప్రభుత్వము ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని బెదిరింపులుకు భయపడకుండా ఉద్యమాలు చేపడతామని అన్నారు.

# ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ 2025 సందర్భంగా మోటరోలా (Motorola) స్మార్ట్‌ఫోన్‌ల ఆఫర్లు




**విశాఖపట్నం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** మొబైల్ టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామి, భారతదేశంలోని ప్రముఖ %ూ×% స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన మోటరోలా, ఈరోజు ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ 2025 కోసం ఇంతకు ముందు ఎన్నడూ లే ని ధరలకు ప్రీమియం మరియు మిడ్-రేంజ్ స్మార్ట్‌ఫోన్ల అతిపెద్ద పండుగ శ్రేణిని ప్రకటించింది. ప్రపంచంలోనే అ త్యంత లీనమయ్యే AI-ఆధారిత motorola పంస్తవ 60 PRO మరియు motorola edge 60 FUSION మొదలుకొని బెస్ట్ సెల్లింగ్ మోటో %గ్ర% సిరీస్ స్మార్ట్‌ఫోన్లు, ఐకానిక్ %ఎశీశీతీశ్రీఖ టీఖఓతీ 60 ఐవతీఅఐ% వరకు, మోటరోలా ఈ సీజన్‌లో పం డుగ షాపింగ్‌ను పునర్నిర్వచించనుంది. ఈ సేల్ సెప్టెంబర్ 23, 00:00 గంటలకు ఎర్లీ యాక్సెస్ కస్టమర్లకు మ రియు ప్రత్యేకంగా ఫ్లిప్‌కార్ట్‌లో సెప్టెంబర్ 22 నుండి అందరు వినియోగదారులకు లైవ్ లోకి వస్తుంది. అన్ని ఉప కరణాలు సేల్ వ్యవధి అంతటా ఆకర్షణీయమైన బిగ్ బిలియన్ డేస్ ధరలకు అందుబాటులో ఉంటాయి.

motorola edge 60 PRO – ఈ బిగ్ బిలియన్ డేస్‌లో అల్టిమేట్ ప్రీమియం స్మార్ట్‌ఫోన్ డీల్‌తో ప్రారంభించి, motorola edge 60 PRO 8+ 256GB వేరియంట్, అసలు ధర ?29,999, ఇప్పుడు కేవలం ?24,999తి నికర వర్తించే ధరకు అందుబాటులో ఉంది. motorola edge 60 FUSION 20%K లోపు ఉన్న అత్యుత్తమ బిగ్ బిలియన్ డేస్ ఆల్-రౌండర్ స్మార్ట్‌ఫోన్. పండుగ ప్రత్యేక ధర 8ం256కి 19,999 మరియు 12ం256%+దీ%కి ?21,999తితో ఇది అధునాతనత, ఎండ్యూరన్స్, తదుపరి తరం పనితీరు పరిపూర్ణ కలయికగా నిలిచింది.

moto g96 5G - 15K లోపు అత్యుత్తమ అన్‌డిస్ప్యుటెడ్ ఆల్-రౌండర్ స్మార్ట్‌ఫోన్ అయిన moto g96 5G, 144Hz% 6.67μμ pOLED కర్వ్ డిస్‌ప్లేతో తన సెగ్మెంట్ ఏకైక ఫోన్‌గా సిరీస్‌కు సెగ్మెంట్-ఫస్ట్ ఫీచర్లను తీసుకువస్తుంది. 8ం128% 14,999తిమరియు 8+256 GB - 16,999* ధరలకు పండుగ ప్రత్యేక పరిమిత కాలంలో అందుబాటులో ఉన్న %ఎశీశీ ర్త96 5+% బిగ్ బిలియన్ డేస్ సేల్ కోసం పనితీరు, మన్నిక, డిజైన్‌ను సంపూర్ణంగా సమతుల్యం చేస్తుంది.

# హోరాహోరాగా డివిజన్ స్థాయి క్రీడా ఎంపికలు

**టెక్కలి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని గురువారం క్రీడా సామాఖ్య,(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలికలు డివిజన్ స్థాయి ఎంపికలు మూడు కేంద్రాలలో నిర్వహించారు. ఈ డివిజన్ స్థాయి ఎంపికలలో 69 పాఠశాలల నుండి సుమారుగా 580 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అయితే అండర్ 14 అండర్ 17 విభాగాలలో బాల బాలికలకు రెండు పాఠశాలలలో వివిధ క్రీడా ఎంపికలు చేసినట్లు తెలిపారు. బాలికలు వాలీబాల్,చెస్ ఎంజెపి స్కూల్లో, బాలురు వాలీబాల్, చెస్ గిరిజన ఆశ్రమ జిటిడబ్ల్యూఏహెచ్ఎస్ పాఠశాలలో,బ్యాట్మెంటన్ ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రంలో మూడు కేంద్రాలలో క్రీడాకారులకు ఈ ఎంపికలను నిర్వహించారు.రెండు కేంద్రాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధారాణి,నందేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సాహంగా క్రీడాకారులు హోరాహోరేగా పోటీ పడి డివిజన్ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ఎంపిక అవ్వాలని కోరారు. డివిజన్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మన డివిజన్ కు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి డివిజన్ స్థాయిలో ఉత్సాహంగా పాల్గొని డివిజన్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుల రాష్ట్ర బాధితులు వై శేఖర్ బాబు,



డివిజనల్ ఇన్చార్జ్ బాడాన నారాయణరావు,జోన్ అధ్యక్షులు ఎస్ కృష్ణారావు,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు ఎన్ జనార్ధన రావు,పాతపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ కృష్ణ, జిటిడబ్ల్యూఏహెచ్ఎస్ పిఈటి డివి రమణయ్య,ఎంజెపి పిఈటి జి. హేమలత రెడ్డి, ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలి

**సారవకోట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** చిన్న కిట్టాలపాడు పంచాయతీ బొంతు గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధులు నిరోధక టీకాలు వెటర్నరీ అసిస్టెంట్ వెంకటేష్ వేశారు వర్షాకాలంలో పశువులకు వైరల్ ఇన్ఫెక్షన్ సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు సురవరపు తిరుపతిరావు పాల్గొని ఈయన సేవలపట్ల అభినందించారు.



## ఆరోగ్య వంతంగా ఉండేందుకు వైద్య శిబిరాలు




**సారవకోట ,సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం ప్రభుత్వ వైద్య సిబ్బంది బొంతు ప్రాథమిక కేంద్రం వైద్యులు సుస్మిత ఆధ్వర్యంలో కుమ్మరి గుంట గ్రామ ఆరోగ్య ఉపకేంద్రం వద్ద స్వస్థ నారి సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు ముఖ్యంగా స్త్రీలు ఆరోగ్యం పట్ల రక్తహీనత పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు అందరూ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబా లుగా ఉండేందుకు ఈ మెడికల్ క్యాంపు ముఖ్య ఉద్దేశం వీటిపై గ్రామంలో ర్యాలీ మరియు అవగాహన కల్పించారు ఈ శిబిరాలు ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు కొనసాగుతాయని వైద్యులు సుస్మిత తెలిపారు ఈ శిబిరాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఆరోగ్యం కోసం తగు విషయాలు తెలుసుకొనుటకు పాల్గొనాలని కోరారు.

## గర్భిణీలు బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**సారవకోట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** 8వ జాతీయ పోషణ మాసోత్సవాలు పురస్కరించుకొని ఈమాసోత్సవాలలో భాగంగా అంగూరు గ్రామంలో సారవకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎల్ సౌమ్య ఈ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని తగు సూచనలు సలహాలు ఇచ్చారు అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు ఏ విధమైన ఆహారపు అలవాట్లు చేసుకోవాలి తదితర విషయాలపై వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ కుమార్ సర్పంచ్ జీడి వెంకటరమణ పార్టీ నాయకులు అంగన్వాడీ సిబ్బంది ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది ఈ మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన జనసేన నాయకులు పృధ్వి

**సారవకోట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** సారవకోట మండల అభివృద్ధి లో భాగంగా మోడల్ స్కూల్, గౌడన్ కావాలని అలాగే ఎటువంటి అవకాశం ఉన్న ఎటువంటి కొత్త ప్రభుత్వ సంస్థలు వచ్చిన సారవకోట మండలం కి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నరసన్నపేట నియోజవర్గ శాసనసభ్యులు శ్రీ బగ్గు రమణమూర్తి గారికి జనసేన పార్టీ తరపున జనసేన పార్టీ మండల నాయకులు బచ్చల పృథ్వి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లోపింటి రాము గారు పాల్గొనడం జరిగింది.



## మాక్స్‌క్లీన్ 2 ఇన్ 1 ఫ్లోర్ క్లీనర్‌ను పరిచయం చేసిన విప్రో కన్స్యూమర్ కేర్




**విశాఖపట్నం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ హౌస్‌కు చెందిన ప్రముఖ బ్రాండ్ మాక్స్‌క్లీన్ ఫ్లోర్ క్లీనర్, తన తాజా ఆవిష్కరణగా మాక్స్‌క్లీన్ 2 ఇన్ 1 ఫ్లోర్ క్లీనర్‌ను విడుదల చేసింది. ఇది శాస్త్రీయంగా రూపొందించబడిన క్రిమిసంహారకం. ఇది సాధారణ ఫ్లోర్ క్లీనర్‌లా గచ్చును క్రిమిరహితం చేసి కఠినమైన ధూళి, దుమ్మును తొలగించడమే కాకుండా కీటకాలను కూడా అడ్డుకుంటుంది. ఆకర్షణీయమైన టీవీసీ క్యాంపెయిన్ ద్వారా విడుదలను ప్రకటించిన ఈ ఉత్పత్తి భారతీయుల నివాసాల కోసమే ప్రత్యేకంగా తయారైంది. శుభ్రత, పరిశుభ్రతను ఒకే అనుకూలమైన దశలో కలపడం ద్వారా రోజువారీ గృహ సంరక్షణకు తెలివైన, మరింత సమగ్రమైన విధానాన్ని అందిస్తుంది. గృహ పరిశుభ్రత ప్రమాణాలను పునర్నిర్వచించడంలో, ముఖ్యంగా బహిరంగ భారతీయుల నివాసాల్లో పరిశుభ్రతను కాపాడుకోవడం, క్రిములు, కీటకాల బారిన పడకుండా నిరోధించడం రోజువారీ సవాళ్లుగా ఉన్నాయి. ఆ సవాళ్లను పరిష్కరించేందుకు ఈ ఆవిష్కరణ ఒక కీలకమైన ముందడుగు. మాక్స్‌క్లీన్ 2 ఇన్1 ఫ్లోర్ క్లీనర్‌ను పరిచయం చేయడం ద్వారా, మార్కెట్లో క్రమం తప్పకుండా క్రిమిసంహారక, కీటకాల వికర్షక లక్షణాలను అందించే కొన్ని బ్రాండెడ్ ఫ్లోర్ క్లీనర్‌లలో ఒకటిగా బ్రాండ్ నిలుస్తోంది. ఫ్లోర్ క్లీనర్‌లు సాంప్రదాయకంగా వాటి క్రిమిసంహారక లక్షణాలతో గుర్తింపు కలిగి ఉంటాయి. మాక్స్‌క్లీన్ తన ప్రత్యేక సహజ నూనెల మిశ్రమంతో సాంప్రదాయంగా శుభ్రపరచడమే కాకుండా, చీమలు, ఈగలు వంటి కీటకాలను కూడా సమర్థవంతంగా తిప్పికొడుతుంది.

## అసంక్రమిత వ్యాధులపై మహిళలకు ఆరోగ్య పరీక్షలు



**చింతపల్లి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** అసంక్రమిత వ్యాధుల పై మహిళలకు ఆరోగ్య పరీక్షల నిర్వ హించడం జరుగుతుందని, తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు డాక్టర్ కే సంతోష్ కుమార్ బాబు, డాక్టర్ జి భవాని లు అన్నా రు. ఈ మేరకు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (ఎస్ ఎన్ ఎస్ పి ఏ) పక్షోత్సవాల కార్యక్రమం లో భాగంగా గురువారం చింతపల్లి మండలం తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వ హించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తపోటు, మధు మేహం, గర్భాశయ క్యాన్సర్ వంటి ఆరోగ్య పరీక్షల (స్క్రీనింగ్) ద్వారా తెలుసుకొని వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అలాగే కిషోర్ బాలికలకుఆరోగ్య పరీక్షలు, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ,మానసిక వైద్య సేవలు, అందించడం జరుగు తుందన్నారు. అదేవిధంగా కిషోర్ బాలికల వ్యక్తిగత ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్త లపై అవగాహన పెంచుకోవాలని సూచిం చారు. పీసీఓడీ సమస్యపై కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు., నీరసం, తలనొప్పి, తల తిరగడం అధిక రక్తస్రావం లాంటి లక్షణాలు ఉన్నప్పుడు అశ్రద్ధ చేయ కుండా వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లి వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. పౌష్టికా హారం తీసుకోవడం పట్ల శ్రద్ధ వహిం చాలని అన్నారు.మహిళలు, ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే బలమైన కుటుంబం గా ఉంటుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంతల మహేశ్వరి, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ సందీప్, వైద్య సిబ్బంది తో పాటు ఆశ కార్యకర్తలు అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పోషన్ మహా కార్యక్రమాలు

**: సిడిపిఓ కనకమహాలక్ష్మి**

**కొయ్యూరు, సెప్టెంబరు 18, మేజర్‌న్యూస్:** సిడిపిఓ.పోషన్ మహా 2025 కార్యక్రమంలో భాగంగా కొయ్యూరు మండలం బంగారంపేట అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీలు ,బాలింతలు , ఆరు సంవత్సరాలు లోపు పిల్లలకు పోషకాహారం , ఐసిడిఎస్ ద్వారా అందే సేవలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి సిడిపిఓ దేవమణి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అలాగే పోషణ మహా కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరుగుతాయని సిడిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కనకమాలక్ష్మి, విజయలక్ష్మి ,సత్యవతి ,రామలక్ష్మి, బాలామణి , వెంకటలక్ష్మి,యం ఎస్ కే మణి, వెల్ఫేర్ అసిస్టెంట్ బిపిసి సోమశేఖర్, ఏం ఎల్ హెచ్ పి రాజుబాబు పాల్గొన్నారు.




# నేడు వివిధ గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రావికమతం ఏ ఈ శ్రీనివాసరావు**



**రావికమతం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలో వివిధ గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. రావికమతం సబ్ స్టేషన్ పరిధిలో మేడివాడ పంచాయతీ దిడ్డి బాదనపాడు కానాడ గ్రామాలు, మరుపాక పంచాయతీలో అన్ని గ్రామాలు, తట్టబంద సబ్ స్టేషన్ పరిధిలో గొప్ప ఫీడర్ లో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటుచేసిన లైన్లు తీగలపై చెట్లు కొమ్మలు వాలిపోయి తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏ ఈ తెలిపారు. ఈ చెట్ల కొమ్మలను తొలగించేందుకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఆయన చెప్పారు.

# దుంబ్రిగుడలో చేరుకున్న యుటిఎఫ్ రణభేరి



**దుంబ్రిగుడ, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 15 ఉత్తరాంధ్ర శ్రీకాకుళం జిల్లా నుంచి యుటిఎఫ్ చేపట్టిన రణభేరి జాత శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో చేరింది. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కిషోర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధన పని తప్ప మిగిలిన బోధనేతర పనులు కల్పించమని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీనిచ్చిందన్నారు . అయితే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా విస్మరిస్తుందని విమర్శించారు గత వైసిపి ప్రభుత్వం కల్పించిన బోధ నేతర యాప్ లను కల్పించకుండా ఒకే యాప్ ను పెడతామని చెప్పి, ఆ ఒకే యాప్ లో అన్ని రకాల పనులకు సంబంధించిన బోధనేతర యాప్ లను జత చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేట్ పారం చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్ర పండితోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి యుటిఎఫ్ పోరాటం సాగిస్తుందని స్పష్టం చేశారు.

# కన్నుల పండుగగా సామూహిక శ్రీమంతాలు

**రావికమతం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో గురువారం సామూహిక శ్రీమంతాలు పండుగ వాతావర ణంలో నిర్వహించారు. 8వ పోషణ్ మాసోత్సవా లను తాసిల్దార్ అంబేద్కర్, ఎండిఓ మహేష్, సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగనవాడి కేంద్రాల ద్వారా సరఫరా చేసే పోషకాహారంతో తయారైన తినుబండరాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. సాంప్రదాయ పద్ధతిలో తయారుచేసిన ఆహార పదార్థాల్లో ఉన్న పోషకాహార విలువలను అతిథులకు సిడిపిఓ మంగతాయారు వివరించారు. అనంతరం గర్భవతులకు సాంప్రదాయంగా శ్రీమంతాలు చేసి గాజులు, చీర పళ్ళు, స్వీట్లు కానుకగా అందజేశారు. అంతకుముందు తాసిల్దార్ అంబేద్కర్ మాట్లాడుతూ మాస ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను అంగన్వాడీ సిబ్బంది అమలు చేయాలని కోరారు. ఎండిఓ మహేష్ మాట్లాడుతూ గర్భిణీలకు,, బాలింతలకు, చంటి పిల్లలకు చిరుధాన్యాలు, ఆకు కూరలు కాయగూరలతో తయారుచేసిన పోషకాహారాన్ని అందించి ఆరోగ్యవంతమైన పౌరులను దేశానికి అందించాలని కోరారు. సూపర్ సర్పంచ్ మోది నాయుడు మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బంది సమతుల్య ఆహారం లబ్ధిదారులకు పంపిణీ చేసిప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని కోరారు సిడిపిఓ మంగతాయారు మాట్లాడుతూ మాసోత్సవాల్లో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన పనులను అంగన్వాడీలో అమలు చేసి వాటిని ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని 400 మంది అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.





# విస్తృతంగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**దేవరాపల్లి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం విస్తృతంగా జరుగుతుంది. మండలంలో గురువారం నాగయ్యపేట, చింతలపూడి, బోయిల కింతాడ గ్రామంలో ఆయా గ్రామ సచివాలయాల వద్ద గ్రామ సర్పంచ్ ల ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ జరిగింది.నాగయ్యపేటలో సర్పంచ్ కర్రి పుష్ప, దేవుళ్ళు చేతుల మీదుగా వినియోగదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. తామరబ్బా పంచాయతీలో సర్పంచ్ టోకూరు రాజబాబు, బోయలు కింతాడలో సర్పంచ్ బూరె బాబురావు చేతుల మీదుగా స్మార్ట్ కార్డులు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారి కర్రి రామకృష్ణ, గ్రామ పెద్దలు అన్నం రాముడునాయుడు, కొప్పాక వెంకటరావు, కోమార బాబురావు, కడిమి నాగేశ్వరావు, కొప్పాక శంకరరావు, గ్రామ సచివాలయం సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్షోత్సవాలు

**- రక్తదాన శిబిరంలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు శివ కుమార్**

**- తాటిమానుపాలెంలో స్వచ్ఛభారత్**

**కొయ్యూరు, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ ఆధ్వర్యంలో సేవా పక్షోత్సవాలు పేరిట నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనిలో భాగంగా మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం పాడేరులో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో బిజెపి కొయ్యూరు మండల అధ్యక్షుడు శివకుమార్ పలువురు జిల్లా స్థాయి నేతలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని, సామర్థ్యాలను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి మోదీ అని కొనియాడారు. విశ్వ విజేత అయిన ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 17 నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు సేవా పక్షోత్సవాల పేరిట వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుం దన్నారు. గ్రామ మండల స్థాయిలో పార్టీ నేతలు అంతా ప్రజలతో మమేకమై సేవాభారత్ స్వచ్ఛభారత్ కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాగే మండలంలోని తాటిమానుపాలెం గ్రామంలో బిజెపి మండల ప్రధాన సహ కార్యదర్శి సెగ్గే సన్యాసిరావు ఆధ్వర్యంలో చెత్తాచెదారం తొలగిస్తూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు, పలువురు జిల్లా నేతలు, కొయ్యూరు మండల పదాధికారులు పాల్గొన్నారు.



## 22న డ్రోన్ పైలెట్ ఉద్యోగాలకు ఎంపికలు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 18 మేజర్‌న్యూస్: ఈ నెల 22వ తేదీన శ్రీకాకుళం పట్టణంలోని అభ్యుదయ డిగ్రీ కాలేజ్‌లో డ్రాగ్ డ్రోన్స్ ప్రైవేట్ కంపెనీకి సంబంధించి డ్రోన్ పైలెట్ ఉద్యోగాల కోసం ఎంపిక జరుగుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఉరిటి సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.



10వ తరగతి లేదా అంతకంటే పై చదువు పూర్తి చేసిన 18 నుండి 28 ఏళ్ల మధ్య వయస్సు గల పురుషులు అర్హులని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు మూడు నెలలపాటు శిక్షణ ఇవ్వబడుతుందని, ఈ కాలంలో ఉచిత భోజనం, వసతి సౌకర్యాలతో పాటు నెలకు రూ.5 వేల స్టైపెండ్ అందజేస్తామని చెప్పారు. శిక్షణ అనంతరం నెలకు రూ.22 వేల జీతంతోపాటు ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఎంపికైన వారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పనిచేయవలసి ఉంటుందని ఆయన వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ రెజ్యూమ్, సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో ఉదయం 9 గంటలకు అభ్యుదయ డిగ్రీ కాలేజ్‌లో హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 95509 67353 నంబరును సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి తెలిపారు.

## వన్ స్టాప్ సెంటర్‌ను సందర్శించిన హరిబాబు



శ్రీకాకుళం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మానసిక ఆరోగ్య విభాగాన్ని, వన్ స్టాప్ సెంటర్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రోగులను పరామర్శించి, వారికి అందిస్తున్న వైద్య సేవలు, పౌష్టిక ఆహార సరఫరా, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. సైకియాట్రిస్ట్ వద్ద చికిత్స పొందుతున్న రోగుల పరిస్థితులను ఆరా తీసి, వైద్యులకు అవసరమైన సూచనలు అందించారు. తదుపరి ఆయన వన్ స్టాప్ సెంటర్‌ను సందర్శించి, అక్కడ నమోదు చేసిన కేసుల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి. విజయలక్ష్మి, టి. అలేఖ్య పాల్గొన్నారు.

## సంస్థా గత నిర్మాణంపై సమీక్ష



సారవకోట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్: సారవకోట మండలంలో ఉన్న డ్వాక్రా మహిళా స్వయం శక్తి సంఘాల వివో ఏ ల తో గురువారం సంస్థాగత నిర్మాణంపై డిపిఎం ఐబి శ్రీకాకుళం ఆర్ మోహన్ రావు సమీక్షించారు డ్వాక్రా మహిళా స్వయం శక్తి సంఘం సభ్యులకు బలోపేతం అభివృద్ధి గురించి అవగాహన కల్పించారు అనంతరం సంఘాలకు రుణాలు పట్ల తంబ ఇంప్రెషన్ తో రుణాలు తీసుకోవడం చెల్లించడం నూతన విధానం పట్ల అవగాహన కల్పించి వివరించారు ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాస్ బాబా ఎంఎంఎస్ అధ్యక్షురాలు శాంతి కార్యదర్శి నాగరత్నం సీసీలు శ్రీధర్ నాయుడు ఎల్ సి రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్చార్జి ఎంపీడీవోగా ఆర్ కాళీ ప్రసాద్



సారవకోట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్: సారవకోట మండలం ఇన్చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఆర్ కాళీ ప్రసాద్ కు జడ్పీ సీఈవో నియమించారు ఈయన హిరమండలం ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్నారు ఇక్కడ ఎంపీడీవో మోహన్ కుమార్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కు వెళ్లారు శిక్షణా కార్యక్రమం పూర్తయిన తర్వాత ఈ బాధ్యత లు నిర్వహిస్తారు.

## స్వస్త్ నారీ సుశక్త్ పరివార్ అభియాన్







కొత్తూరు, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్: కొత్తూరు మండలం మాకవరం గ్రామంలో కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పెద్దిన ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో స్వస్త్ నారీ సుశక్త్ పరివార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు వైద్య సేవలు అందించారు. మహిళలు ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్త హీనత వలన గలిగే నష్టాలు గూర్చి వివరించారు. మహిళల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయం గా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వస్త్ నారీ సుశక్త్ పరివార్ అభియాన్ పథకం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వరకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ కె బుజ్జిబాబు, హెచ్ వి లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం



పలాస, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్: పలాస ఆర్టీసీ డిపో వద్ద శుక్రవారం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పలాస ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం ఎస్ ఎస్ నాయుడు తెలిపారు. పలాస ఆర్టీసీ డిపో లో ఆయన గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆర్టీసీకు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్న డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. బస్సులు రాకపోకలు, బస్సులు నిలుపుదల, బస్సుల సమయాల మార్పులు చేర్పులు తదితర అంశాలపై సలహాలు సూచనలు ఇవ్వవచ్చు అన్నారు. ప్రజలు, ప్రయాణికుల ఇచ్చిన ఫిర్యాదులు, సలహాలు పరిగణనలోకి తీసుకుని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ఫోన్ నెంబర్ 9959225610కు సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యూరియా ఇప్పించండి అయ్యా...



మెలియాపుట్టి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్: రైతులకు యూరియా ,ఎరువులు వెంటనే అందించాలని మెలియాపుట్టి మండలం శేకరాపురం గ్రామానికి చెందిన రైతులు తాసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం. ఆందోళన చేశారు. రైతులు మాట్లాడుతూ తమ గ్రామానికి ఎరువులు అందలేదని, అధికారులు తమ సమస్యను పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి మెలియాపుట్టి లో ఎరువులు దుకాణాలను తనిఖీ చేశారు. శేఖరాపురం గ్రామంలో రైతుల పొలాలను పరిశీలించారు. తమకు ఎరువుల అందడం లేదని ఒడిశాలో 850 రూపాయలు చెల్లించి యూరియా కొనుక్కుని వరి వ్యవసాయానికి వినియోస్తున్నామని రైతులు ఆర్డిఓ కి తమ గోడు వినిపించారు. వెంటనే ఎరువులు రైతులకు అందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆర్డిఓ ఆదేశించారు. అయినా నేటికీ రైతులకు ఎరువులు అధికారులు అందించలేదని తమకు వెంటనే ఎరువుల అందించాలని రైతులు కోరారు. ఈ మేరకు తమ సమస్యలు పరిష్కరించి వెంటనే రైతులకు అవసరమైన ఎరువులు పూర్తిస్థాయిలో అందించాలని తాసిల్దార్ బి. పాపారావుకు రైతులు వినతిపత్రం అందజేశారు.

## పోలీస్ స్టేషన్ ఎదుటే వివాహిత ఆత్మహత్యయత్నం

### - భర్త తిరస్కరించాడని మనస్తాపం



పలాస, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్: కాశీబుగ్గ పోలీనే స్టేషన్ ఎదుటే వివాహిత ఆత్మహత్యాయత్నం చేసుకునే సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. భర్త తిరస్కరించాడని మనస్థాపం చెందిందని తెలుస్తోంది. పలాస మండలం గొల్ల మాకన్నపల్లి గ్రామానికి చెందిన వివాహిత రాపాక రూపవతి పురుగులు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన కథనం ప్రకారం రూపవతి కి మందస మండలం లింబుగాం గ్రామానికి చెందిన భాను తేజతో రెండున్నర ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి బాబు పుట్టాక భార్యభర్తల మధ్య గొడవలు ఏర్పడడంతో కాశీబుగ్గ పాలీస్టేషన్లో నెలరోజులు క్రితం ఫిర్యాదు చేశారు. దీనితో కాశీబుగ్గ పోలీసులు భార్యభర్తలకు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, రాజీ చేసి పంపించారు. గురువారం రూపావతి కాశీబుగ్గ పోలీసు స్టేషన్ కు చేరుకొని తన భర్తతో పాటు తన అత్తామామలు ఏకమై తనను వేదించి, దాడి చేశారని మరో మారు ఫిర్యాదు చేశారు. దీనితో కాశీబుగ్గ సి.పి. పి.సూర్యనారాయణ రూపవతి భర్త భాను తేజతో ఫోన్ లో సంప్రదించి భార్యాభర్తలు తగువు పరిష్కరిచుకుంటావా లేదా కేసు నమోదు చేయాలా అని అని ప్రశ్నించగా భానుమూర్తి కేసు కట్టుకుంటే కట్టుకొండి నేను ఆవిడను తాను ఏలుకోవడం జరగదని సమాదానం చెప్పడంతో సిఐ రూపవతికి అదే విషయాన్ని తెలియజేశారు. దీనితో భర్త తనకు దూరం అవుతున్నాడనే మనస్థాపంతో రూపవతి పిల్లవాడికి స్టేషన్ వద్దనే ఉంచి బిస్కట్ కొని తెస్తానని చెప్పి, బజారుకు వెళ్లి పురుగులు మందు కొనుక్కొని అక్కడే తాగి పాలీస్ స్టేషన్ కు వచ్చి స్టేషన్ బయట వాంతులు చేసుకుంటూ స్పృహతప్పి పడిపోయింది. అక్కడే ఉన్న పోలీసులు వెంటనే స్పందించి పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో రూపవతి కి చేర్పించగా, పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబీకులు ప్రైవేలు ఆసుపత్రిలో చేర్చించగా రూపవతి ఆసుపత్రిలో అపస్మారక స్థితిలో ఉన్నట్ల కుటుంబీకులు తెలిపారు.

# ఎన్ని అరెస్టులు చేసిన మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తాం...

**- మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్**

**- మాజీ ఎమ్మెల్యే సహా వైసిపి నాయకులు అరెస్ట్ మాకవరపాలెం పోలీస్ స్టేషన్లో విడుదల**



నర్సీపట్నం, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ : నర్సీపట్నం మెడికల్ కళాశాలను పిపిపి విధానంలో పూర్తిచేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు . అయినా మాజీ ఎమ్మెల్యే గణేష్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్దకు చేరుకోవడానికి ప్రయత్నించారు. వీరిని పోలీసులు అడ్డుకున్నారు. అయినప్పటికీ మాజీ ఎమ్మెల్యే గణేష్ ప్లే కార్డుల ప్రదర్శిస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసిన, ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని నినాదాలు చేశారు. ఈ దశలో పోలీసులు మాజీ ఎమ్మెల్యేతో, సహా నాయకులందరినీ అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ వాహనాల్లో ఎక్కించి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు నేతలను తరలించారు. ఈ సమయంలో పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలను, ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని శాంతియుతంగా నిరసన చేస్తుంటే, పోలీసులతో ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గణేష్ ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టులు చేయడం, శాంతి యుత నిరసనలకు కూడా పోలీసులు అనుమతి లేకుండా ఒత్తిడి తీసుకురావడం, అన్యాయం అన్నారు. అక్రమంగా నిర్బంధించి, అరెస్టులు చేసి, పోలీస్ స్టేషన్ లలో నిర్బందించినంత మాత్రాన ప్రజా సమస్యలపై పోరాటం ఆగదని ఎన్ని అరెస్టులు చేసిన మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తాం అని మాజీ ఎమ్మెల్యే గణేష్ అన్నారు. మధ్యాహ్నం మాజీ ఎమ్మెల్యే గణేష్ సహా, నాయకులందరినీ మాకవరపాలెం పోలీస్ స్టేషన్ లో విడిచిపెట్టారు.

## రెండు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



దేవరాపల్లి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్: మండలంలోని బోయిల కింతాడ, కొత్తపెంట గ్రామలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ లు అధ్యక్షతన రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నిర్వహించారు. బోయిల కింతాడ, కొత్తపెంట గ్రామాల్లో దేవరాపల్లి మండల వ్యవసాయాధికారిణి ఎల్. వై కాంతమ్మ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది గురువారం జరిగింది. గ్రామంలో ఉన్న రైతు సభ్యులు అందరికి వ్యవసాయ పంటలపై తెగుళ్ళ,పంట దిగుబడి కోసం సేంద్రియ ఎరువులు ఎక్కవ వాడుతూ రసాయన ఎరువులు, మందులు వాడకం తగ్గించుకొవాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు తగు సూచనలు చేశారు. వ్యవసాయం పరంగా ఎటువంటి సూచనలు, సలహాలు వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అన్ని రకాల సంక్షేమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్ కుమార్, గ్రామ సచివాలయం వ్యవసాయ అధికారి దోర, గ్రామ పెద్దలు అన్నం రాముునాయుడు, కొప్పాక వెంకటరావు, కోమార బాబురావు, కడిమి నాగేశ్వరావు, గ్రామ సచివాలయం సిబ్బంది, రైతు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ శాఖ అధికారి సమక్షంలో యూరియా పంపిణీ



రావికమతం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్: మండలంలో కొత్తకోట ప్రాథమిక సహకార సంఘం లో గురువారం మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేసేరు. ఈ సంఘానికి కేటాయించిన 25 మెట్రిక్ టన్నులు యూరియా గురువారం చేరుకుంది. సమాచారం తెలిసిన రైతులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. విషయం తెలిసిన వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు అర్హులైన రైతులందరూకు ముందుగా టోకెన్లు ఇచ్చి ఎటువంటి తొక్కిసలాట జరగకుండా యూరియాను పంపిణీ చేశారు. ఈ సంఘ పరిధిలో జెడ్. కొత్తపట్నం దొండపూడి తదితర గ్రామాలలో 304 హెక్టార్లు లో వరి సాగు అవుతుంది గత ఏప్రిల్ నుంచి నేటి వరకు ఈ సంఘానికి 44.56 టన్నుల యూరియాను ప్రభుత్వ సరఫరా చేసింది తాజాగా సరఫరా చేసిన 25 టన్నులతో సాగులో ఉన్న పంటలకు యూరియా సరిపోతుందని ఏవో తెలిపారు. వరి పైరు పొట్ట దశకు చేరుకునే వరకు యూరియా సరఫరా చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

## రావణాపల్లిలో వైద్య శిబిరం

**- డాక్టర్ హేమంత్ కుమార్**



కొయ్యూరు, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్: స్వస్థ నారీ స్వసక్ పరివార్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం రావణా పల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్రమంలో 106 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేసినట్లు డాక్టర్ హేమంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్, డాక్టర్ హేమంత్ చౌదరి సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్ ,హెచ్ వి లక్ష్మి. మరియు హెల్త్ అసిస్టెంట్లు ఏ ఎన్ యం,.యం ఎల్ హెచ్ పీ. అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు

## వాహన మిత్ర లబ్ధిదారులలో 37 మంది ఆటోలు అమ్మేశారు

**ఎండిఓ మహేష్**



రావికమతం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్: మండలంలో గతంలో వాహన మిత్ర పథకంలో లబ్ది పొందిన వారిలో 37 మంది ఆటోలు ఇతరులకు అమ్మేశారని ఎండిఓ మహేష్ గురువారం తెలిపారు. ఉన్నతాధికారులు అదేశాల మేరకు మండలంలో గతంలోని వాహన మిత్ర పథకం లబ్ధిదారులు 373 వివరాలు కనుక చేస్తున్న విషయం తెలిసిందన్నారు దీనిలో భాగంగా ఇంతవరకు 217 మంది లబ్ధిదారులు వివరాలను తనిఖీ చేసామన్నారు. వీరిలో 37 మంది ఆడోలను ఇతరులకు అమ్మి వేయగా ఇరువురు మరణించారని ఆయన తెలిపారు. ఇంకను చిన పాచిల, గొంప, చీమలపాడు, మురుపాక, గుడివాడ పంచాయతీల నుంచి తనిఖీ చేసిన లబ్ధిదారుల వివరాలు తెలియల్సి ఉందన్నారు.

## రైల్వేస్టేషన్లో అభివృద్ధి పనులను పరిశీలించిన



అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్: అమృత్ భారత్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులలో బాగంగా గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అనకాపల్లి రైల్వేస్టేషన్ లొ జరుగుతున్న సుందరీకరణ పనులు మరియు ప్రయాణికుల సౌకర్యర్థం ఎస్కలేటర్, ప్లాట్ ఫామ్, ప్రయాణికులు విశ్రాంతి భవనాల పనులను రైల్వే స్టేషన్ అధికారులతో కలిసి పనుల పురోగతిని పరిశీలించారు.అనంతరం కలెక్టర్ ఈ పనులు ఎప్పటికి పూర్తి అవుతాయో వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరత గతిన పనులు పూర్తి చేసి ప్రయాణికులు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమం లొ ఆర్డీవో అయేషా ,అదనపు డివిజనల్ ఇంజనీర్, పర్యవేక్షణ ఇంజనీర్ చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

## తెనుగుపూడిలో 150 మంది మహిళలకు వైద్య పరీక్షలు



దేవరాపల్లి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్: మండలంలో తెనుగుపూడి గ్రామంలో గురువారం స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వనజ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా రెండు వారాలపాటు స్త్రీల ఆరోగ్యం పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారిణి వనజ మాట్లాడుతూ మహిళలు కిశోర బాలికల ఆరోగ్యాన్ని పరిశీలించి గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ వంటి సమస్యలకు వైద్య సలహాలతో పాటు చికిత్స అందించారు. రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 150 మంది మహిళలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో ఆయుర్వేదిక్ వైద్యురాలిని గ్రీష్మ, సిహెచ్ఓ ఎం. ఆనంద్, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎండిఓ ను కలిసిన టిడిపి నేతలు



రావికమతం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్: మండల పరిషత్ నూతన ఎండిఓగా పదవి బాధ్యతలు స్వీకరించిన మహేష్ ను గురువారం మండల టిడిపి నేతలు ఘనంగా సత్కరించారు. మండల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కోమటి శంకర్రావు, మాజీ అధ్యక్షులు రాజన కొండ నాయుడు, రావికమతం సూపర్ సర్పంచ్ గెంజి మోతి నాయుడు, గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ, రావికమతం సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఎంపిక పోటీలలో సత్తా చాటిన నలుగురు గిరి పుత్రులు





**హిరమండలం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీనియర్ జి- జిట్సు గేమ్ సెలక్షన్స్ ఫర్ నేషనల్ మెన్ మరియు విమెన్ తేదీ 17.09.2025 న కనిగిరి, ప్రకాశం జిల్లాలో షేక్ యాసిన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో జరిగిన సెలక్షన్ కు దాదాపుగా 50 మంది క్రీడాకారులు వివిధ జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది. బిడ్డిక చామంతి చాపరాయి గూడ 66ల విభాగంలో,చింతాడ స్వప్న శాస్త్రులపేట 46విభాగం లో,తోట సింహాచలం శుభలై కాలని శ్రీకాకుళం జిల్లా 65విభాగంలో అరిక సింహాచలం పెద్దూరు , సీతంపేట , మన్యం జిల్లా 55 కేజీల విభాగంలో "ఫైట్" మరియు "నివాజ"లో సత్తా చాటి షహన్పూర్, ఉత్తరప్రదేశ్ లో అక్టోబర్ నెలలో తేదీ 09.10.2025 నుండి 12.10.2025 వరకు జరగబోయే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని కోచ్ తోట సింహాచలం తెలియజేశారు.

## లక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలో భారీగా అన్న సంతర్పణలు




**హిరమండలం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** హిరమండలంలోని పెద్ద కోరాడ వీధి దగ్గర గల లక్ష్మీ గణపతి ఆలయం ప్రతిష్టించి నేటికీ 40 వసంతాలు పూర్తి కావడంతో నవరాత్రి మహోత్సవాలు పూర్తయిన సందర్భంగా గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం భారీగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించడానికి భక్తులు భారీగా తరలి రావడంతో ఒకసారి గా ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

## కాశీబుగ్గ డి.ఎస్.పి బదిలీ




**పలాస, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** కాశీబుగ్గ సబ్ డివిజనల్ పోలీసు ఆఫీసర్ (డి.ఎస్.పి) వి వెంకట అప్పారావు ఆకస్మికంగా గురువారం బదిలీ అయ్యారు. ఈయన గత ఏడాది నవంబర్ లో డి.ఎస్.పి గా పదవీ బాధ్యతలు చేపట్టారు. అతి తక్కువ సమయంలో బదిలీ కావడంతో పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో గల పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ మేరకు పోలీసు జిల్లా కార్యాలయంలో రిపోర్టింగ్ చేయాలని ఉన్నతాధికారులు నుంచి ఆదేశాలు వచ్చినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# సునీల్ మైత్రా వర్ధంతి సందర్భంగా ఘన నివాళి..



**నరసన్నపేట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** మాజీ పార్లమెంట్ సభ్యుడు సునీల్ మైత్రా 29 వ వర్ధంతి నరసన్నపేట ఎల్ఐసి కార్యాలయంలో జరిగింది. ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘ ప్రారంభ జాతీయ నాయకులు సునీల్ మైత్రా చిత్రపటానికి ఎల్ ఐ సి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మల్లా నేతాజీ , సీనియర్ ఉద్యోగి యడ్ల వెంకట రమణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు ఆర్. సురేష్ బాబు మాట్లాడుతూ 1927లో జన్మించిన సునీల్ మైత్రా చిన్న వయసులోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం అనుభవించిన స్వాతంత్ర్య ఉద్యమకారుడని తెలిపారు. పిన్న వయసులోనే ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఉద్యోగంలో చేరిన సునీల్ మైత్రా ప్రైవేట్ యాజమాన్యాల దుర్మార్గాలను, నియంతృత్వ పోకడలను సహించలేక దేశవ్యాప్తంగా ప్రైవేట్ కంపెనీలలోని ఉద్యోగులను సమీకరించి ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఏర్పాటు చేసి జీవిత బీమా రంగ జాతీయకరణ కోసం ఉద్యమించాడని తెలిపారు. సంఘాన్ని కేవలం ఉద్యోగుల జీత భత్యాలకే పరిమితం చేయకుండా దేశ సమైక్యత, ప్రజాస్వామ్య, లౌకిక విలువల పరిరక్షణకు పూనుకునేలా చైతన్య పరిచారు. ఉద్యోగానికి రాజీనామా చేసి 1980లో బెంగాల్ రాష్ట్రం నుంచి సిపిఎం అభ్యర్థిగా లోక్ సభ సభ్యునిగా ఎన్నికయ్యి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ గా సమర్థ వంతంగా కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రజా పద్దులను సమీక్షించి ప్రభుత్వానికి తగిన సూచనలు చేసారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం ఎల్ ఐ సి ని 5 కార్పొరేషన్లుగా ముక్కలు చేయాలని చూసినప్పుడు దాని వలన ఎల్ ఐ సి నిధులు దేశంలో వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధికి కేటాయించటం సాధ్యం కాక వేర్పాటువాద ఉద్యమాలకు ఊతం ఇచ్చినట్లు అవుతుందని వివరించి ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా తన వాదనా పటిమతో ఒప్పించారు. ఎల్ ఐ సి ని ప్రభుత్వ రంగంలో కాపాడుకోవటానికి ప్రజల మద్దతుతో ఉద్యమించటమే సునీల్ మైత్రాకు సరైన నివాళి అని ఆయన అన్నారు.

# ముమ్మురంగా ఏపిటిఎఫ్ 257 సభ్యత్వ నమోదు కార్యక్రమం..



**పోలాకి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఏపీటీఎఫ్ బృందం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. గురువారం మండలంలోని పలు పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసిఏపీటీఎఫ్ 257 సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం కృషి జరుగుతుందని, రాష్ట్ర నాయకత్వం ఆదేశాలతో ఈ సభ్యత నమోదు కార్యక్రమం చేపడుతున్నామని, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ఏపీటీఎఫ్ సభ్యత్వాన్ని తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చింతాడ ధర్మారావు నరసింహులు ,జిల్లా అకడమిక్ సభ్యులు చమళ్ల వెంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్స్ జి శ్రీధర్, దుర్రు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# నౌపడలో విద్యార్థులకు " బిగ్ హెల్ప్" సాయం



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బిగ్ హెల్ప్ ఎడ్యుకేషన్ ప్రతి నెల ఇచ్చే పంపిణీ కార్యక్రమంలో భాగంగా 15 మంది అనాథ, ప్రతిభా, నిరుపేద విద్యార్థులకు గురువారం సాయం అందించింది. వాటర్ బాటిల్, జామెట్రీ బాక్స్ రంగు పెన్సిల్లు స్కెచ్ పెన్స్, సాధారణ పెన్నులు, తెల్ల కాగితాలు సుమారు 350రూపాయలు విలువ చేసే సామాగ్రిని ప్రధానోపాధ్యాయులు ఎం భాను ప్రకాష్ బిగ్ హెల్ప్ నౌపడ ప్రాజెక్టు డైరెక్టర్, జోనల్ డైరెక్టర్ యల్ జయకృష్ణారెడ్డి, చైర్మన్ సి వి రాజా చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అంతేకాక ఈ సంవత్సరం నుండి గోల్డెన్ స్టార్ విన్నర్ అవార్డుల కార్యక్రమం లో భాగంగా ఫార్మాటివ్ 1 లో ప్రతిభ చూపిన విద్యార్థులు పబ్లిక్ పరీక్షలో మొదటి పది స్థానాలకు గాను ప్రతి తరగతికి 10చొప్పున 50 మంది విద్యార్థులకు 6000 రూపాయలు విలువ గల బహుమతులతో పాటు, విన్నింగ్ బ్యాడ్జి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఎంతో ప్రోత్సాహంగా ఉంటుందని విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడుతుందని మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యా కమిటీ బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ వారికి సభాముఖంగా ధన్యవాదాలు తెలియజేశారు విద్యార్థులు కూడా చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందమూ తదితరులు పాల్గొన్నారు. బిగ్ హెల్ప్ ఎడ్యుకేషన్ ఫౌండర్ చైర్మన్ శ్రీ చాంద్ భాషా కి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రానైట్ క్వారీ వద్దు... గ్రామం ముద్దు



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం లోని సుర్జిని గ్రామ పరిసరాల్లో నూకాంబిక గ్రానైట్ స్థాపనకు వ్యతిరేకంగా గ్రామంలో గ్రానైట్ క్వారీ వద్దు... గ్రామం ముద్దు పలు నినాదాలు చేస్తూ గ్రామ ప్రజలు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తూ లక్ష్మివారం గ్రామంలో గ్రామస్తులు నిరసన చేపట్టారు.గ్రామ పరిసరాల్లో గ్రానైట్ క్వారీ కార్యకలాపాలు ప్రారంభమైతే పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని, నీటి వనరులు ఎండిపోతాయని, వ్యవసాయ భూములు పాడైపోతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల జీవన విధానానికి ముప్పు వాటిల్లే అవకాశముందని ప్రభుత్వం తక్షణమే ఈ ప్రాజెక్ట్ కు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వరాదని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు తమ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి గ్రానైట్ అనుమతులు ఇవ్వకుండా తగు చర్యలు చేపట్టాలని, తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేసి, తాసిల్దార్ బి. పాపారావుకు కు వారు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో కొర్ల కృష్ణమూర్తి , ఇప్పిలి రామారావు, జన్ని రామారావు, కొర్ల వేణుగోపాలరావు, కొర్ల కగేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి సమీప గ్రామాల అభివృద్ధికి సహకరించండి

### యాజమాన్యాన్ని కోరిన ప్రజా ప్రతినిధులు



**పరవాడ, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** సింహాద్రి ఎన్టీపీసీ పరిసర ప్రాంతాలలో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు అధికారుల నుండి సూచనలు సలహాలు తీసుకునేందుకు సింహాద్రి ఎన్టీపీసీలో సిఎస్సార్ విభాగం తరపున ప్రత్యేక సమావేశమును ఏర్పాటు చేశారు. గురువారం సింహాద్రి ఎన్టీపీసీ లో జరిగిన ప్రత్యేక సమావేశంలో పరవాడ పరిసర ప్రాంతాల్లో గల సర్పంచులు, అధికారులు పాల్గొని తమ గ్రామాల్లో సింహాద్రి ఎన్టీపీసీ సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై వినతి పత్రాలు అందించి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సీజీఎం సమీర్ శర్మ ను కోరారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి ఎన్టీపీసీ అధికారులు సి ఎస్ ఆర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ శిబిరం విజయవంతం



**సంతబొమ్మాళి , సెప్టెంబరు 18, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నందిని, ఆయుర్వేద వైద్యశాల ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కె. లింగూడు సబ్ సెంటర్ పరిధి ఎం సున్నాపల్లిలో గురువారం 47 మంది మహిళలకు 23 మంది పురుషులకు మొత్తం 70 మంది కి బిపి, షుగర్, క్యాన్సర్, టిబి ఆరోగ్య పరీక్షలు, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు , కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు స్థాయి , వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార ప్రాముఖ్యత గురించి ఆరోగ్య విద్య అందించి వైద్య చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ నందిని మాట్లాడుతూ వైద్య పరీక్షలు చేయడం వలన వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తించడం వల్ల చికిత్స చేయడం సులభతరం అవుతుందని, గర్భిణీ స్త్రీలు ప్రసూతి పరీక్షలు చేయించుకోవడం వల్ల ప్రసవ సమయంలో , ప్రసవానంతరం ఎలాంటి దుష్పరిణామాలు లేకుండా తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని ఆమె తెలిపారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం మహిళల పాలిట ఆరోగ్య సంజీవిని లాంటిదని ఆమె అన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ శిబిరాలు అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వాలీబాల్ జట్టుకి మోడల్ స్కూల్ విద్యార్థి..



**పోలాకి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థి టి దేవీ ప్రసాద్ ఎస్ జి ఎఫ్ డివిజన స్థాయి వాలీబాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. 9వ తరగతి చదువుతున్న దేవి ప్రసాద్ ను ప్రిన్సిపల్ పైడి ప్రవీణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పిడి ఎం నీలం గురువారం అభినందించారు. జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చాటి మోడల్ పాఠశాల కీర్తిని చాటాలని, రాష్ట్రస్థాయి జట్టుకి ఎంపిక అయ్యేందుకు కృషి చేయాలని ప్రిన్సిపల్, పిడి విద్యార్థికి సూచించారు..

# శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** స్థానిక గవరపాలెం శతకం పట్టు వద్ద వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా నవరాత్రుల మహోత్సవాలు అంగరంగ వైభవంగా ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భీమరశెట్టి వరహా నూకరాజు తెలిపారు. కాగా ఈ ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రిక, కరపత్రాలను గురువారం గవరపాలెం భీశెట్టి అప్పారావు కళ్యాణ మండపంలో శ్రీ నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకుడు కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకుడు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమరశెట్టి వరహా నూకరాజు, ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవాల కరపత్రాలను కూడా ఈ సందర్భంగా విడుదల చేశారు. కాగా ఇప్పటికే దసరా ఉత్సవాల సందర్భంగా శతకం పట్టు వద్ద శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రంగు రంగుల విద్యుత్ రూపాలతో సరికొత్తగా ఆలయం కాంతులీనుతోంది. ఇంద్ర వైభవం ఇలకు దిగి వచ్చిందా అన్న చందంగా ఆలయం కనువిందు చేస్తోంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భీమరశెట్టి వరహా నూకరాజు, ఆలయ శాశ్వత చైర్మన్ కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకుడు పివి రమణ తదితరులు మాట్లాడుతూ ఉత్సవ విశేషాలను వివరించారు. గత 9 ఏళ్లుగా అమ్మవారి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది అంతకుమించి అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈనెల 22న శ్రీ నూకాంబిక మాలధారణ భక్తుల పర్యవేక్షణలో అమ్మవారి ఆలయం నుంచి రథయాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 2 దసరా రోజున అమ్మవారి తిరుగు రథోత్సవ జాతరను అత్యంత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

## భారీ వాహనాలతో భయమేస్తుంది...!



**నరసన్నపేట, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** నరసన్నపేట కళాశాల రహదారిలో నిరంతర ట్రాఫిక్ జామ్ తో ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు ప్రయాణికులు, ఈ రహదారిపై ప్రయాణానికి భయపడుతున్నారు. గోతులమయం గా మారిన రహదారి ఓవైపు, ట్రాఫిక్ సమస్య మరోవైపు విద్యార్థులకు పట్టణ ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తుంది. లారీలు భారీ వాహనాల రాకపోకలతో ఈ సమస్య మరీ జఠిలమవుతుంది. ట్రాఫిక్ నియంత్రణలో అధికారులు కఠిన చర్యలు చేపట్టకపోవడంతో ప్రతిరోజు నరకయాతన తప్పడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. ఉదయం సాయంత్రం సమయాలలో ఈ సమస్య మరీ దారుణంగా ఉందని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళాశాల రహదారిలోకి భారీ వాహనాల అనుమతిని నిలిపివేస్తే, ట్రాఫిక్ సమస్యకు కొంతవరకు ఉపశమనం కలుగుతుంది. కళాశాల రహదారి ఆక్రమాలపై కూడా అధికారులు దృష్టి సారిస్తే సమస్య పరిష్కారం అవుతుంది. అధికారులు రాజకీయ నాయకులు ప్రకటనలకే పరిమితం కావడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కళాశాల రహదారి అభివృద్ధిపై అధికారులు నాయకులు దృష్టి సారిస్తే నరసన్నపేట పట్టణానికి ట్రాఫిక్ సమస్యకు కొంత ఉపశమనం లభిస్తుంది. బజారు అభివృద్ధి చేసి కళాశాల రహదారి ఆక్రమణలు తొలగించాలని స్థానికుల విజ్ఞప్తి చేస్తున్నారు.

## కొత్తమ్మ తల్లి ఆలయ కమిటి ఛైర్మన్‌గా చిన గోవింద్



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్:** స్థానిక కొత్తమ్మతల్లి ఆలయకమిటి ఛైర్మన్ కోరాడ చిన గోవింద్‌ను నియమిస్తూ దేవాదాయధర్మాదాయశాఖ అధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయకమిటి సభ్యులుగా ఎస్. గణపతిరావు, బి. ప్రసాద్‌రావు, డి. నాగరాజు, కె. అప్పలరాజు, ఎం. వెంకటరావు, పి. ఇందువదన, పి. కౌశల్య, ఎ.యశోధ, సీహెచ్.శోభారాణి,డి. కళ్యాణిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఆలయ కార్యనిర్వాహాధికారి రాధాక్రిష్ణ తెలిపారు.

## 471 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలోగల కోటబొమ్మాళి, ఎత్తురాళ్లపాడు, రాయిపాడు, సుబ్బారావుపేట, బావాజీపేట, యరకయ్యపేట తదితర గ్రామాలో గల 471 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను గురువారం పశువైద్యాధికారులు డాక్టర్ ఎల్ .కిరణ్‌కుమార్, ఎం. ప్రజ్ఞచైతన్యలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని స్థానిక పశుసంవర్థక సహాయ సంచాలకులు మందా లోకనాథం అన్నారు. అలాగే గాలికుంటు వ్యాధి సోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు , వ్యాధి సంక్రమిస్తే తీసుకోవాల్సి నివారణ చర్యలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సిబ్బంది భానుమతి, భాస్కరరావు, రమణమూర్తి, భూమిక, రోహిత్, లక్ష్మణ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు చెల్లించాలి



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి లో గొండు నారాయణరావు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రణభేరి జాతాలో,ఉపాధ్యాయుల సమస్యల సేకరణలో భాగంగా గురువారం కోటబొమ్మలి మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలను సందర్శించి,ఉపాధ్యాయుల ను ఉద్దేశించి మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిటీ ఛైర్మన్ వెంటనే నియమించాలని,పిఆర్సి ప్రకటించాలని,డిఏ బకాయిలని చెల్లించాలని ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుండి విముక్తిని కలిగించాలని, హెల్త్ కార్డు ఉన్న ఉద్యోగులందరికీ జాప్యం లేకుండా వైద్యం చేయాలని,పెన్షనర్ల బకాయిలను చెల్లించాలని, సంవత్సరాల తరబడి పెండిరగ్లో ఉన్న ఆర్థిక సెలవులకు నగదు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వాసుదేవరావు,మన్మధరావు తవిటమ్మ,నీలకంఠేశ్వరరావు ఆదినారాయణ,రమణమ్మ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

**ఎస్ఐ మధుసూదనరావు**



**పాతపట్నం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆటోలు నడుపుకోవాలని పాతపట్నం ఎస్ఐ కె.మధుసూదనరావు అన్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో గురువారం ఆటో డ్రైవర్లతో సమావేశం అయ్యి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు 18 సంవత్సరాలు పైబడిన వాళ్లే ఆటో నడపాలని నిబంధనలు పాటిస్తూ ఆటోలు నడపాలన్నారు. ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని,మద్యం తాగి ఆటో నడపరాదన్నారు. ఆటో పేపర్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండి నిత్యం అందుబాటులో ఉంచుకోవాలని,ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. రోడ్లు మీద వాహనాలు ఆపేటప్పుడు ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. ఆటోలో అనుమాన వ్యక్తులు ప్రయాణం చేసిన యెడల పోలీసులకు తెలియజేయాలని,ఆటోలో మ్యూజిక్ సిస్టం పెట్టరాదని,మహిళా ప్రయాణికుల పట్ల,వృద్ధుల పట్ల గౌరవం చూపెట్టాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఆటోలు నడిపిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మధుసూదనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు డీ... ఒకరు మృతి



**చింతపల్లి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** చింతపల్లి నర్సీపట్నం ప్రధాన రహదారిలోని లంబసింగి కొండ రహదారి (ఘాటీ) లో గురువారం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందారు. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం నర్సీపట్నం నుంచి స్వగ్రామ మైన లంబసింగి వస్తున్న బిజెపి నాయకుడు, పంచాయ తీ వార్డు సభ్యుడు వాడకాని రాజ్ కుమార్ (50) ను చింతపల్లి నుంచి లంబసింగి మీదుగా నర్సీపట్నం వెళు తున్న మరో ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో రాజ్ కుమార్ తీవ్రంగా గాయ పడ్డాడు. గాయపడిన రాజ్ కుమార్ ను హుటాహుటిన నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతు డు రాజ్ కుమార్ కు వివాహం కాలేదని, లంబసింగి శివాలయంలో అర్చకునిగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

## ఉత్సాహంగా మహిళా డిగ్రీ కళాశాల ప్రవేశాలు



**అరకులోయ, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉత్సాహంగా ప్రవేశాలు జరుగుతున్నాయి. 2025-26వ సంవత్సరానికి సంబంధించి చేపట్టిన కళాశాల అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు పర్యవేక్షణలో కళాశాలలో విద్యార్థినులు చేరుతున్నారు. ప్రిన్సిపాల్ సూచనలను పరిగణలోకి తీసుకొని కళాశాల అధ్యాపకులు, ఆధ్యాపకేతరులు బాధ్యతతో అడ్మిషన్ల కార్యక్రమాన్ని జోరుగా సాగిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు విలేకరులతో మాట్లాడుతూ తమ ప్రకటనను దృష్టిలో పెట్టుకొని దరఖాస్తులు చేసుకున్న విద్యార్థినులు అందరూ కళాశాలలో చేరాలన్నారు. తమశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అడ్మిషన్ల ప్రక్రియను చేపట్టినట్టు ఆయన తెలిపారు. కళాశాలలో విద్యార్థినుల ప్రవేశాల ప్రక్రియను ప్రారంభించే ముందు డెమో నిర్వహించినట్టు ప్రిన్సిపల్ పట్టాసి. చలపతిరావు చెప్పారు.

## గంజాయి కలిగివున్న ఇరువురు అరెస్ట్

- పరారీలో మరో ఇరువురు
- నార్కోటిక్ అక్రమ రవాణాను చేదించిన ఎక్సైజ్ పోలీసులు.
- 30 కేజీల హాపీష్ ఆయిల్, 11:30 కేజీల ఎండు గంజాయి స్వాధీనం.
- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ కూర్మారావు






**చింతపల్లి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** గంజాయి అక్రమ రవాణా తో పాటు గంజాయి ఆయిల్ (హాపీష్ ఆయిల్) కలిగివున్న ఇరువురు వ్యక్తు లను అరెస్టు చేసినట్లు స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్ స్పెక్టర్ జే కూర్మారావు తెలిపారు. ఈ మేరకు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా అరికట్ట డంలో, ముఖ్యంగా యువత ను మత్తుపదార్థాల ముప్పు నుంచి రక్షించడంలో భాగంగా ఆ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ మహేష్ కుమార్, అల్లూరి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి గౌరీశ్వర రావు ఆదేశాల మేరకు స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ జె. కూర్మారావు ఆధ్వర్యంలో ఆ శాఖ సబ్ ఇన్ స్పెక్టర్ లు వై. చైతన్య, ఎన్. రాంబాబు సహా హెడ్ కాని స్టేబుళ్లు కె.రమేష్, డి కుమార్, కానిస్టేబుళ్లు ఆర్. డి. నాయుడు, డి. రవి తేజ, జి. చంద్ర రావు , జి. శివ, కె. అనంత లక్ష్మీ లతో పక్కా సమాచారం మేరకు చింతపల్లి మండలం కొత్తపాలెం పంచాయతీ కొత్త బంధ గ్రామంలో దాడులు నిర్వ హించామన్నారు. ఈ దాడు లలో 30 కేజీల హాషీష్ ఆయిల్, 11.50 కేజీల పొడి గంజాయి స్వాధీనం చేసు కున్నామన్నారు. వీటితో సంబంధం ఉన్న అదే గ్రామాని కి చెందిన కొర్ర సోమర (35) తోపాటు మల్కన్ గిరి జిల్లా చిత్రకొండ సబ్ డిస్ట్రిక్ట్, రాళ్లగడ్డ సమీపంలోని సరకు బంధ గ్రామానికి చెందిన కిల్లో చంద్ర (18) లను అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు, అదేవిధంగా దీనితో సంబంధం ఉన్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మల్కన్ గిరి జిల్లా చిత్రకొండ ప్రాంతానికి చెందిన మరో ఇరువురు కిల్లో ప్రసాద్, కొర్ర లోకేష్ లు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు చేపట్టా మన్నారు. ఈ కేసుకు సంబంధించి మూడు ద్విచక్ర వాహనాలతో పాటు రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు అరెస్ట్ అయిన నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు సర్కిల్ ఇన్ స్పెక్టర్ కూర్మారావు గురువారం తెలిపారు.

## వైద్య కళాశాలల ప్రవేటికరణను అడ్డుకుందాం!

**వైసీపీ నేతలు చాణక్య,అశోక్ పిలుపు**



**అరకులోయ, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని వైద్య కళాశాలల ప్రవేటికరణను అడ్డుకుందామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజన యువ నాయకులు రేగం. చాణక్య, కమ్మిడి. అశోక్ పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యువ నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం మంచి ఆశయం,సుదూర ఆలోచనలతో మంజూరు చేసిన వైద్య కళాశాలలను ప్రైవేటుపరం కానీయకుండా అడ్డుకట్ట వేసేందుకు ప్రతి ఒక్క పౌరుడు కదలి రావాలన్నారు. వైద్య రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్న ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైద్య కళాశాలలు ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఈ వైద్య కళాశాలలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం ప్రవేటికరణ చేసేందుకు పూనుకోవడంలో అర్థం లేదని వారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ ఏకపక్ష నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ,వైద్య కళాశాలల ప్రవేటికరణకు వ్యతిరేకంగా చలో పాడేరు ప్రభుత్వ మెడికల్ కాలేజ్ అనే కార్యక్రమాన్ని తలపెట్టినట్టు వారు తెలిపారు. ఈ నెల 19వ తేదీ శుక్రవారం చేపడుతున్న చలో పాడేరు ప్రభుత్వం మెడికల్ కాలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగం సూచనల మేరకు నిర్వహిస్తున్న చలో పాడేరు ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,విద్యార్థులు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి ఆసక్తి కనబరిచే వారంతా పాడేరుకు ఈనెల 19వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు చేరుకోవాలని రేగం. చాణక్య,కమ్మిడి. అశోక్ కోరారు. విలేకరుల సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 20 న విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణు గోపాల రావు**



**చింతపల్లి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** చింతపల్లి, గూడెం కొత్తవీది మండలాల్లో ఈ నెల 20 వ తేదీన విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వేణుగోపాలరావు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ మేరకు చింతపల్లి ఏజెన్సీ లోని గూడెం కొత్తవీది మండలం తో పాటు, చింతపల్లి మండలం లోని అన్ని గ్రామాలకు ఈనెల 20 (శనివారం) విద్యుత్ సరఫరా ను నిలుపుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 33 కే వి చింతపల్లి ఫీడర్ నందు విద్యు త్తు మరమ్మత్తు పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా ను నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో చింతపల్లి గూడెం కొత్తవీధి మండలాల్లోని అన్ని గ్రామాల ప్రజలు విద్యుత్ శాఖ కు సహకరించాలని ఈ సందర్భం గా ఆయన కోరారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఆమదాలవలస, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలస సబ్ స్టేషన్ పరిధిలో గల వివిధ గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ వర్క్స్ ద్వారా నూతన ఫీడర్లు ఏర్పాటు, చెట్ల కొమ్మలు తొలగించటకు, విద్యుత్ లైన్ల నిర్వహణ కొరకు శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీనివలన గాజుల కొల్లివలస, చిన్న జొన్నవలస, మునగవలస, అక్కులపేట, రామచంద్రపురం,పొన్నాం పేట చిట్టివలస, సైలాడ, ధన్నాన పేట, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఈ అంతరాయాన్ని విద్యుత్ వినియోగదారులు గ్రహించాలని సూచించారు.

# ఋషికొండ భవనాలను ఉత్తరాంధ్ర అభివృద్ధి మండల భవనాలుగా మార్చాలి

**- ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీతో అభివృద్ధి చేయాలి**

**- ఏపి సిఎం కి జై ఉత్తరాంధ్ర పార్టీ అధ్యక్షులు మట్టా రామారావు లేకాస్త్రం**

అక్కయ్యపాలెం, సెప్టెంబర్ 18 ,మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేయడానికి 2019లో ఐఆర్‌ఎస్ ఉద్యోగం నుంచి వీఆర్‌ఎస్ తీసుకున్నాను. శ్రీకాకుళం (జనసేన 2019), విశాఖపట్నం (స్వతంత్ర 2024) పార్లమెంటరీ నియోజకవర్గాల నుంచి పోటీ చేశాను. కాకినాడలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ నుంచి ఇంజినీరింగ్ చదివాను. 2006-09లో కాకినాడ కస్టమ్ హౌస్, కాకినాడ, రాజమండ్రిలో గల సెంట్రల్ ఎక్సైజ్ అండ్ సర్వీస్ టాక్స్ డివిజనల్ ఆఫీసులక అదనపు కమిషనర్ గా పనిచేశాను. తద్వారా ఉత్తరాంధ్ర ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన వున్న వ్యక్తిగా విశాఖపట్నంలోని ఏపీ పర్యాటక శాఖకు చెందిన రిషికొండ భవనాలలో "ఉత్తరాంధ్ర అభివృద్ధి మండలి" ఏర్పాటు చేయాలని ఈ విజ్ఞాపన పత్రం సమర్పిస్తున్నాను.



2 గోదావరి నదికి ఉత్తరం నుండి బహుదా నది వరకు వున్న ఉత్తరాంధ్ర ప్రాంతం చారిత్రాత్మకంగా వివిధ పాలకుల క్రింద ఒక ప్రత్యేక ప్రాంతంగా ఉంది. గోల్కొండకు చెందిన కుతుబ్ షాహీ నవాబులు షేర్ మహమ్మద్ పురం (ప్రస్తుతం శ్రీకాకుళంలోని ఎచ్చెర్ల సమీపంలోని ఎస్.ఎం.పురం) నుండి వారి గవర్నర్ ద్వారా ఈ ప్రాంతాన్ని పాలించారు. పంధొమ్మిదో శాతబ్దం మొదటిలో హైదరాబాద్ నిజాం ఈ ప్రాంతాన్ని బ్రిటిష్ వారికి ఇచ్చాక మద్రాసు ప్రెసిడెన్సీలో భాగమైంది. చరిత్రత్మికంగా ఈ ప్రాంతాన్ని దక్షిణ కళింగగా వర్ణిస్తారు.

3. దురదృష్టవశాత్తు ఉత్తరాంధ్ర ప్రాంతం మద్రాసు ప్రెసిడెన్సీ మరియు ఆంధ్రప్రదేశ్ పాలకుల శ్రద్ధ లభించకపోవడం వలన అభివృద్ధికి నోచుకోలేదు.. ఎందుకంటే ఈ ప్రాంతం రాజధానికి దూరంగా ఉండడం ఒక కారణం.ఇక ఈ ప్రాంత సమస్యల గురించి మాట్లాడే ముఖ్యమంత్రి హోదా గల నాయకత్వం లేదు. ఫలితంగా, ఉత్తరాంధ్ర ప్రాంతం తన వాటా నిధులను పొందలేకపోయింది. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో పెద్ద నీటి ప్రాజెక్టల నిర్మాణం చేయలేదు. ప్రభుత్వం పోర్టల్ అయిన ఏపీడబ్ల్యూఆర్ఐఎంఎస్ లో వున్న జల వనరుల వివరాలు ఇలా వున్నాయి: రాష్ట్రం మొత్తం 1105.85 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంలో, 989.34 టీఎంసిల సామర్థ్యం గల జలాశయాలు కృష్ణా మరియు పెన్న నదులపై నిర్మించబడ్డాయి, ఇవి దక్షిణ ఆంధ్ర మరియు రాయలసీమ ప్రాంతాలకు ఎంతో ఉపయోగం. మిగిలిన 116.52 టీఎంసీల సామర్థ్యంతో ఉన్న జలాశయాలు గోదావరి మరియు ఇతర నదులపై నిర్మించబడ్డాయి. నీరు నాగరికతకు ఆయువుపట్టు. కానీ ఉత్తరాంధ్ర ప్రాంతానికి నీరు ఇవ్వడం జరగలేదు. దీని ఫలితంగా ఆర్థిక స్థనం, మిగిలిన ప్రాంతాలకు వలస వెళ్లడం మరియు రాజకీయ అస్తిత్వం కోల్పోవడం జరిగింది.

4 ధవలేశ్వరం ఆనకట్ట నీటి కేటాయింపులో పాత తూర్పుగోదావరి జిల్లాకు అన్యాయం జరిగింది. పాత పశ్చిమ గోదావరి జిల్లాకు ధవలేశ్వరం నీటిలో 60% వాటా కేటాయించబడింది, అయితే ఆ జిల్లాకు కృష్ణా నది పై వున్న ప్రకాశం బ్యారేజి నుండి ఎలూరు కాలువ ద్వారా నీటిని పొందుతోంది. పాత తూర్పుగోదావర జిల్లాలోని మెట్ట ప్రాంతాలు తీవ్ర త్రాగు నీటి సమస్యలను ఎదుర్కొంటున్నాయ. ఉత్తరాంధ్ర లోని పాత నాలుగు జిల్లాలు-: తూర్పుగోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు 70 టీఎంసీల గోదావరి నీటిని అందించే ఉద్దేశంతో 2007లో ప్రారంభించిన బాబు జగ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేదు. తద్వారా ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి మరియు పురోగతికి అవసరమైన వారి నీటి భాగాన్ని కల్పించలేదు. బోర్ బావులు - ఉచిత విద్యుత్ పథకం కోసం రూపొందించిన నియమాలు కూడా ఉత్తరాంధ్ర రైతులకు వ్యతిరేకంగా వుండటం వల్ల రాయితీలు పొందలేకపోయారు. పైగా విత్తనాలు, ఎరువుల సబ్సిడీ ని కూడా కోల్పోయారు.

5.ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉపాధి కల్పించేందుకు ఎలాంటి రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు స్థాపించబడలేదు. వ్యవసాయం కూదేలవడం మరియు ఉద్యోగ అవకాశాల కొరత వలన ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. వలసల ప్రభావం వలన ఉత్తరాంధ్ర లోని నాలుగు పాత జిల్లాలు గత రెండు దశాబ్దాల్లో 5 ఎమ్మెల్యే సీట్లను కోల్పోయాయి (58 నుండి 53కి తగ్గింది). పాత తూర్పు గోదావరి జిల్లాలో కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, తుని, పెద్దాపురం-సామర్లకోట వంటి పట్టణ కేంద్రాలు ఉన్నప్పటికీ, ఎక్కువ మంది ప్రజలు వలస వెళ్లడం వల్ల ఈ ఒక్క జిల్లా గత రెండు దశాబ్దాల్లో 4 ఎమ్మెల్యే సీట్లను కోల్పోయింది (23 నుండి 19).

6.ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం గురించి నేను తెలియజేసినది కొద్ది మాత్రమే. కాలాతీతం కాకముందే ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. తదనుగుణంగా విశాఖపట్నంలో "ఉత్తరాంధ్ర అభివృద్ధి మండలాన్ని" ఏర్పాటు చేయమని అభ్యర్థిస్తున్నాను. ఈ సంస్థలో 8 మంది సభ్యులు, ఒక చైర్మన్, 90 మంది ఉద్యోగులు మరియు సిబ్బంది వుంటే బాగుంటుంది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రతి ఏటా రూ. 50,000 కోట్ల (రాష్ట్ర బడ్జెట్ లో 1/6 వంతు) కేటాయింపు జరగాలి. సంస్థ అభివృద్ధి ప్రాజెక్టులపై బైండింగ్ సిఫారసులను చేస్తుంది. ప్రాజెక్టలను రాష్ట్ర శాఖలు అమలు చేస్తాయి. గత ప్రభుత్వం నిర్మించిన రిషికొండ భవనాలు ఉత్తరాంధ్ర అభివృద్ధి మండలానికి కార్యాలయంగా ఉపయోగపడాలి. ఇవి పాలన కోసం కట్టిన భవనాలు కాబట్టి.

7.. పై విషయాల్ని దృష్టిలో ఉంచుకొని నా విజ్ఞప్తిని అంగీకరించమని అభ్యర్థిస్తున్నాను.

## ఆరోగ్యకరమైన మహిళలు, బలమైన కుటుంబాల కోసమే స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్



**చింతపల్లి, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** ఆరోగ్యకరమైన మహిళలు, బలమైన కుటుంబాల కోసం ప్రభుత్వం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" ఆరోగ్య శిబిరం (అంటు వ్యాధి కాని వ్యాధుల కోసం) మహిళలకు ఆరోగ్య పరీక్షలు (స్క్రీనింగ్) నిర్వహించడానికి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఆసుపత్రుల సమ న్వయ అధికారిణి, స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలవేణి అన్నారు.ఈ మేరకు స్థానిక ఏరియా ఆసుపత్రి నందు ఈ నెల 23న ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య శిబిరం నిర్వహించడానికి ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో మహిళా వైద్య నిపుణులు, కళ్ళు, చెవి, ముక్కు, గొంతు, చిన్న పిల్లల వైద్య నిపుణులు, జనరల్ సర్జరీ వైద్య నిపుణులు పాల్గొంటారన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో మహిళ లకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఇందులో భాగంగా కిడ్నీ, లివర్, హిమోగ్లోబిన్ వంటి ఇతర రక్త పరీక్షలు కూడా చేయనున్నట్లు తెలిపారు.రక్తపోటు, మధుమేహం, నోటి, రొమ్ము, గర్భా శయ క్యాన్సర్ లతో పాటు మహిళల మెరుగైన ఆరోగ్యం కోసం ఈ వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని ఆమె సూచిం చారు. అదే క్రమంలోపోషణ అభి యాన్,ఈట్ రైట్ (సరైన ఆహారం తీసుకోవాలి), తల్లి బిడ్డ సేవలు, వయోవృద్ధుల, కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు, క్షయ వ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్య సేవలు, ఆయుష్ సేవలతో పాటు అత్యవసర వైద్య పరీక్షలు నిర్వ హించబడునని ఈ సదవకాశాన్ని ముఖ్యంగా మహి ళలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

## ఆక్రమణలపై ఫైర్

**- నగరంలో 524 ఆక్రమణల తొలగింపు.**

**విశాఖపట్నం, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్:** మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో ఆపరేషన్ లంగ్స్ ( %ాజూవతీ్‌ఱశీఅ ాబఅస్త్రం%) విస్తృత కార్యాచరణ చేపట్టడం జరిగినదని, ఇప్పటికే నగరంలో ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా రక్షణ చర్యల దిశగా ఆపరేషన్ లంగ్స్ పనిచేస్తుందని , అలాగే రోడ్లపై ,ఫుట్పాతులపై ఉన్న ఆక్రమణలను అన్ని జోన్లలో గుర్తించి తొలగించి ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా ,ప్రజల రాకపోకులకు, రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్డ్ ఆదేశాల మేరకు ఆపరేషన్ లంగ్స్ విస్తృత కార్యాచరణ చేపట్టడమైనదని చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు పత్రికా ప్రకటన ద్వారా గురువారం తెలిపారు. మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులులో ఎక్కువగా రోడ్లు, ఫుట్ పాత్ ఆక్రమణలు మరియు రోడ్ల అంచులలో వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల రోడ్లు ఇరుకుగా మారడం, తరచుగా, ప్రజల రాకపోకలకు, వాహనాల రవాణాకు ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందని, ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి తక్షణ చర్యలు చేపట్టే ఆవశ్యకత దృష్ట్యా జి.వి.యం.సి లో గల 8 జోన్ల ప్రధాన రహదారులలోని ఉన్న ఆక్రమణలు గుర్తించి వాటిని వెంటనే పోలీసు వారి సహకారము తో తొలగించడం అయినదని సిసిపి తెలిపారు.

**తొలగించిన ఆక్రమణలను ఈ క్రింద పొందుపరచడమైనది.**

జోన్ 1 లో వార్డు 1,2 ,3 లలో తగరపువలస మెయిన్ రోడ్డు 20 ఆక్రమణలు ,తగరపువలస మెయిన్ రోడ్డు నుండి భీమిలి రోడ్డు లో 20 ఆక్రమణలు .జోన్ 2 లో 7వ వార్డులో- నేషనల్ హైవే 16 మిథిలాపురి ఉడా రోడ్ నుండి గాంధీ విగ్రహం వరకు 52 ఆక్రమణలు తొలగింపు , 11 ,12, 13 వ వార్డులలో శ్రీకాంత్ నగర్ జంక్షన్ నుండి అంబేద్కర్ జంక్షన్ ,తోటగరువు జంక్షన్ మీదుగా అంబేద్కర్ జంక్షన్ ,తోటగరువు జంక్షన్ మీదుగా పెదగదిలి జంక్షన్ వరకు 38 ఆక్రమణలు. జోన్ - 3 లో వార్డు 25, 26 27 లలో కాంప్లెక్స్ రోడ్డు నుండి గురుద్వారా జంక్షన్ లో 42 ఆక్రమణలు అలాగే డైమండ్ పార్క్ ,శాంతిపురం జంక్షన్ లో 42 ఆక్రమణలు. జోన్ - 4లో వార్డు 28 లో సిరిపురం జంక్షన్ నుండి జగదాంబ క్లాక్ టవర్ వరకు 60 ఆక్రమణలు జోన్ - 5 లో వార్డు 45 లో -16 నుండి నరసింహా నగర్ జంక్షన్,%ఱూదీ% గ్రౌండ్స్ వరకు 46





ఆక్రమణలు, వార్డు 46 లో గ్రౌండ్స్ నుండి గేట్ వరకు - 3 ఆక్రమణలు, వార్డు 48 లో సి ఎస్ ఎఫ్ గేట్ నుండి ఎన్జి జీవోస్ కాలనీ వరకు 6 ఆక్రమణలు. జోన్ - 6 లో 65, 66, 67 వార్డులలో పాత గాజువాక ప్రధాన రహదారి నుండి కొత్త గాజువాక ప్రధాన రహదారి వరకు , రాజీవ్ నగర్ మార్గ్ రెండువైపుల 53 ఆక్రమణలు, అలాగే 72 ,73, 74, 76 వార్డులలో కేకేఆర్ వాటర్ ప్లాంట్ నుండి 130 అడుగుల రోడ్డు నుండి వంటిల్లు జంక్షన్ వరకు 33 ఆక్రమణలు జోన్ - 7 లో 81,82,83,84 వార్డులలో నెహ్రూ చౌక్ నుండి సుంకరమెట్ట రోడ్డు వరకు 42 ఆక్రమణలు. జోన్ 8 లో వార్డు 90లో జంక్షన్ నుండి విమాన్ నగర్ జంక్షన్ వరకు 22 ఆక్రమణలు అలాగే వ 90,91 ,92 లలో కొత్త రోడ్డు నుండి గోపాలపట్నం పెట్రోల్ బంక్ వరకు 45 ఆక్రమణలు తొలగించడమైనదని మొత్తంగా 524 ఆక్రమణలను తొలగించి ప్రజల రాకపోకలకు రవాణా సౌకర్యానికి వీలు కలిగించేలా ట్రాఫిక్ రద్దీని అరికట్టేందుకు ఆపరేషన్ లంగ్స్ విస్తృతమైన కార్యాచరణ అన్ని జోన్లలో చేపట్టిందని సిసిపి తెలిపారు. ఈ ఆక్రమణల తొలిగింపు కార్యక్రమంలో సంబందిత జోనల్ కమీషనర్లు, సహాయ ప్రణాళికాధికారులు, ప్రణాళికా విభాగము సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం వలన ఈ ఆక్రమణల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం